# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

శుక్రవారం | 23 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 93

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం పంచమి రా.12.30, పూర్వాభాద్ర మ.2.00, వర్జ్యం రా.11.19 నుంచి 12.52 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.46 నుంచి 9.30 వరకు తిరిగి మ.12.25 నుంచి 1.09 వరకు

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టుల ఏరివేత ముమ్మరం
- సారండా అడవుల్లో భద్రతా దళాల వేట
- 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం
- భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు



ఝార్ఖండ్‌లో సారండా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోలు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు సమాచారం. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. చైబాసాలోని కిరీబురు పోలీస్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

6లో



## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 397 పాయింట్లు పెరిగి 82,307 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 132 పాయింట్ల లాభంతో 25,289 వద్ద స్థిరపడిన నిఫ్టీ
- అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో పెరిగిన సూచీలు
- పీఎస్‌యూ బ్యాంక్, మీడియా రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు

## బడ్జెట్ - 2026

# కౌంట్‌డౌన్

- ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ బడ్జెట్
- 8వ పే కమిషన్ అమలు కోసం నిధుల సర్దుబాటు
- రక్షణ రంగానికి 20 శాతం అదనపు కేటాయింపులు
- ఆదాయపు పన్ను స్లాబుల్లో మార్పులపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ



6లో

## ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్

# రూ.5వేల కోట్ల పెట్టుబడి

- దావోస్లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం భేటీ
- ఏటా హైదరాబాద్‌లో డబ్ల్యూఈఎఫ్ ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని విజ్ఞప్తి
- ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న యూపీసీ వోల్ట్



3లో

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్?తో భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్?లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్? సదస్సు నిర్వహించాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనపై స్పందించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది సమ్మర్ దావోస్ జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. హైదరాబాద్లో మానవ వనరులు : సీ4ఐఆర్ నెట్?వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్?తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్? విజన్ లక్ష్యాలను రేవంత్? వివరించారు.


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## భారత్‌పై పటిష్టమైన అజెండా

# అమలుకు సిద్ధం



6లో

- భారత్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేసిన ఈయూ
- ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వెల్లడి

భారత్తో ఒక సమగ్ర ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉందని యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఈయూ బృందం భారత్ పర్యటన సమయంలో ఈ ఒప్పందం కుదిరే అవకాశముందని ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కల్లాస్ తెలిపారు.

## పరస్పర సహకారంతోనే తెలుగు

# రాష్ట్రాల అభివృద్ధి

- రాష్ట్రాల ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం, ఏపీ మంత్రి చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని లోకేష్‌ని కోరిన సీఎం రేవంత్

దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. దావోస్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలు వాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మంత్రి లోకేష్ ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు.



2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

- సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కేటీఆర్ మండిపాటు
- హామీల అమలును తప్పించుకోవడానికే సీఎం యత్నం అని వెల్లడి



3లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులపై బీఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గురువారం సిరిసిల్లలో మీడియాతో మాట్లాడారు. హామీల అమలును తప్పించుకోవడానికే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సిట్ అనేది రేవంత్ రెడ్డి సిట్ అంటే కూర్చుంటది.. స్టాండ్ అంటే నిల్చుంటదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం పేరుతో కొన్ని రోజులు డ్రామా.. ఈ కార్ రేసు కొన్నిరోజులు, గొర్రెల స్కామ్ అంటూ కొన్ని రోజులు, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ అంటూ కొన్ని రోజులు డ్రామా చేసి వదిలేస్తారు..

## అంతా ఇంతే!



దీనికి డబుల్ ఇంజిన్ పెడతారేమో సార్ !

## కర్ణాటకలోనూ 'గవర్నర్'

# సీన్ రిపీట్



- ప్రసంగంలో రెండు లైన్లు చదివి గహ్లోత్ వాకౌట్
- కర్ణాటకలో బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం
- వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై గవర్నర్ అభ్యంతరం

వివరాలు-6లో

# బీసీల రిజర్వేషన్స్ సంగతేంటి?

- కోర్టు కేసు తేలకుండా మున్సిపల్ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలా?
- 42శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు జరుపడం బీసీలను దగా చేయడం మోసం చేయడమే
- సమస్య పరిష్కరించకుండా సీఎం దావోస్ పర్యటనా?
- చట్ట బద్ధంగా బీసీలకు రిజర్వేషన్స్ అమలు చేయాలి

బీసీల రిజర్వేషన్స్ తేలకుండా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య అగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచిన కేసు హైకోర్టును నడుస్తుంది. గత నవంబర్ లో హైకోర్టులో ఫుల్ బెంచ్ మీదకు రావలసిన కేసు ఇంతవరకు కోర్టు బెంచ్ కూడా రాకుండా వాదించకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. బీసీ బంద్ తర్వాత రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలని బీసీలకు అన్యాయం చేయడానికి సాహసం చేయడం లేదు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేసు హైకోర్టులో నడుస్తుంది. దీనిపై "స్టే" ఉంది. పంచాయతీ ఎన్నికలు జరిపి సమయంలో ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి వచ్చే 3000 కోట్లు గ్రాంట్ రాదని అందుకు ఎన్నికలు జరపాలని జరిపారు. కోర్టులో కేసు నడుస్తుంది.



7లో

# వెనక్కి తగ్గిన ట్రంప్



6లో

- ఐరోపా దేశాలపై సుంకాలు ఉండవని ప్రకటన
- గ్రీన్ లాండ్‌కు మద్దతిచ్చే ఈయూ దేశాలపై సుంకాల విషయంలో వెనక్కి తగ్గిన ట్రంప్
- ఫిబ్రవరి 1 నుంచి టారిఫ్‌లు అమలుచేస్తామన్న హెచ్చరికను ఉపసంహరించుకున్న ట్రంప్




# పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

● రాష్ట్రాల ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం, ఏపీ మంత్రి చర్చలు ● విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ ● తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని లోకేష్‌ని కోరిన సీఎం రేవంత్



దావోస్ : - దావోస్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు.

దావోస్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మంత్రి లోకేష్ ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు.

ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, వస్తున్న ఫలితాలపై చర్చ సాగింది.

తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సీఎం తెలియజేశారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఐటీఐలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, స్కిల్ క్యాంపస్ లుగా తీర్చిదిద్దిన ఐటీఐలను సందర్శించాలని సీఎం కోరారు. కోట్లాది మంది దర్శించుకునే ములుగు జిల్లాలో వనదేవతల సన్నిధి మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం ఆధునీకరణ పనులు వందల కోట్లతో చేపట్టామని వివరించారు.

దశాబ్దాలుగా ఏ ఒక్క ప్రభుత్వం చూపని చొరవ ఇదని, రహదారులు, మౌలిక సదుపాయాలన్నీ కల్పించామని, వనదేవతలను దర్శించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానించారు.

పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చెప్పారు. పెట్టుబడుల సాధనలో పోటీపడి దేశానికే తెలుగురాష్ట్రాలు ఆదర్శంగా నిలవనున్నాయని సీఎం, మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఆలోచన లేదు

● తేల్చి చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి ● సీఎం ఒక మాట.. డిప్యూటీ సీఎం మరో మాట.. ● అంతుచిక్కని కాంగ్రెస్ రాజకీయాలు



హైదరాబాద్‌: తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ కాకరేపుతోంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొంత మంది మంత్రులు పునర్వ్యస్థీకరణ తప్పదంటూ ప్రకటిస్తుండగా తాజాగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. సీఎం ఒక మాట.. డిప్యూటీ సీఎం మరో మాటగా తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. దీంతో అధికార కాంగ్రెస్ రాజకీయాలు అంతుచిక్కడం లేదు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ఓ టీవీ ఛానెల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ చిన్న జిల్లాల రద్దు ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. అది కేవలం దుష్ప్రచారం మాత్రమేనని ఉద్ఘాటించారు.సింగరేణి టెండర్ల కేటాయింపు ప్రక్రియ ఇంకా అవ్వలేదన్న భట్టి.. తనపై కావాలని తప్పుడు వార్తలు, కట్టు కథలు రాయిస్తున్నారని మండిపడ్డారు. టెండర్లు రద్దు చేశామని, పారదర్శకంగా చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. తనపై కట్టు కథలు ఎవరు రాస్తున్నారు.. ఎవరు రాయిస్తున్నారనే అంశాలను త్వరలోనే బయటపెడతానని ప్రకటించారు.

# నర్సరీ మేళాలను ప్రోత్సహించాలి

● రైతులు లాభం వచ్చే పంటలను పండించాలి ● ప్రపంచంలో పండే ప్రతీ పంట పండించేందుకు రాష్ట్ర వాతావరణం అనుకూలం ● నర్సరీలను రైతులు ఉపయోగించుకోవాలి ● 19వ గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రపంచ వ్యాప్తంగా పండే ప్రతీ పంట పండించేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎన్టీఆర్ మార్గ్‌లోని ఐమాక్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్ నర్సరీ మేళాలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులు లాభం వచ్చే పంటలను పండించాలని మంత్రి సూచించారు. పచ్చదనాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్నీ జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలు నిర్వహించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. నర్సరీలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చి హైదరాబాద్లోనే కాకుండా పట్టణ వాసులందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ పంట పండినా ఆ పంటను మన తెలంగాణ రాష్ట్రంలో పండించేందుకు అనువైన వాతావరణం ఉందన్నారు. అకడమియా, ఆర్గనెట్ తదితర అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులకు లాభం వచ్చే పంటలను రైతులు పండించుకునే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇలాంటి నర్సరీలు రైతాంగానికి, పట్టణ వాసులకు ఉపయోగపడాలన్నారు. ప్రతీ ఏటా పెద్ద ఎత్తున గ్రాండ్ నర్సరీ మేళాను నిర్వహించేందుకు ప్రోత్సహించడం, అదేవిధంగా పండ్లు, పూలమొక్కలు, కూరగాయల మొక్కల నర్సరీలను ప్రోత్సాహించేందుకు హార్టీకల్చర్ డిపార్ట్మెంట్ కృషి చేస్తుందన్నారు.

హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ ఈ నర్సరీమేళాలో భారతదేశంలోని అన్ని పూలమొక్కలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈనెల 22 నుంచి 26 వరకు ఐదు రోజుల పాటు అందుబాటులో ఉందని తెలిపారు. అన్ని రకాలు ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఫ్లవరింగ్, ఫ్రూట్స్, ఎక్వాటిక్ ప్లాంట్స్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రైతులకు, పట్టణ ప్రాంతంలో గార్డెనింగ్కు అవసరమైన పాట్స్ పాటింగ్ మెటీరియల్ ఇలా అన్ని వసతులకు వన్ స్టాప్ సొల్యూషన్గా మేళాలో అందుబాటులో ఉన్నాయన్నారు. బోన్సాయ్ గార్డెన్కు సంబంధించి అర్నమెంటల్ మెటీరియల్ , డెకరేషన్ మెటీరియల్ ప్రదర్శిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా హర్యానా వెస్ట్ బెంగాల్ వంటి నార్తిండియన్ స్టేట్స్ , సౌత్ ఇండియన్ స్టేట్స్ నుంచి అన్ని ప్రదేశాల నుంచి వచ్చి ఈ మేళాలో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ ప్రజలతో పాటు తెలంగాణ వాసులు ఈ ప్రదర్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేళా ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటలకు ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

## సమన్వయంతో సమర్థవంతంగా
## ఎన్నికలను ఎదుర్కొందాం

● కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం ● దిశా నిర్దేశం చేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గాంధీ భవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు పులిపాటి రాజేష్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు కీలక దిశా నిర్దేశం చేశారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ కమిటీకి అత్యంత కీలక బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన సమన్వయం కోసం కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ప్రతి జిల్లాలో 2 నుంచి 3 మంది పార్టీ ప్రతినిధులను నియమించి, ఎప్పటికప్పుడు ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎస్. జగదీశ్వర్, తనీర్ నరేందర్, కాచే శశి భూషణ్, రాఘవేందర్ గోపిశెట్టి, కసభ శ్రీనివాస్, జూలూరు దానలక్ష్మి, రేవతి గౌడ్, డా. లింగం గౌడ్, అచ్యుత్ యాదవ్ పాల్గొన్నారు.

# ధాన్యం దిగుబడిలోనే కాదు... కొనుగోలులోనూ రికార్డు

● 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్ ● తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం ● ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది ● బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు ● వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్, నల్లగొండ జిల్లాలు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు.

పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు.

అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85% లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు.

సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి కళ్లెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం సహకారంతో పాటు ప్రవైట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో రైస్ మిల్లులు ఆధారపడుతున్నాయని,ఇటీవల ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వలస వచ్చిన కార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితి తిరిగి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను స్థిరమైన కార్మిక వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకతను ఆయన సూచించారు.

అదే విదంగా మిల్లింగ్ రంగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పాటించిన మిల్లర్లకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తప్పిదాలకు పాల్పడితే మాత్రం చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా నిబంధనల అమలులో సిబ్బంది కఠినంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. అదే సమయంలో డిఫాల్ట్ అయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు ప్రసక్తే లేదని ,పౌర సరఫరాల శాఖ రూపొందించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిందేనన్నారు.

పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తి కనుగుణంగా ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రంలో మిల్లుల పరిశ్రమని ప్రోత్సహించె విదంగా విధివిదానలను త్వరలో ప్రకటించ నున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా మరిన్ని నిత్యావసర సరుకుల సరఫరాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డ్రైయర్లు ,పాడి క్లినర్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని,అన్ని వేళల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025

ఫిబ్రవరి 3 లోగా దరఖాస్తు చేసుకోవాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్?సి) ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్--2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు. ఈ గద్దర్ అవార్డులకు అర్హులైన నిర్మాతలు, ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చని, తగిన డాక్యుమెంట్లతో కూడిన ఎంట్రీల సమర్పణకు ఫిబ్రవరి 3, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ అవార్డుల వివరాలకు వెబ్సైట్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను కోరారు.

# మేడారంకు హెలికాప్టర్ సేవలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కాళ్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.బుకింగ్ వివరాలు: ఫోన్: 9676320139, 8530004309, 7660939509

# మేడారం జాతరకు రూ. 165 కోట్లు

● రహదారుల నిర్మాణం, పటిష్టత ● 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు.

**1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం**

మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా

ఫిబ్రవరి 5న వెల్లడించనున్నట్లు తెలిపిన హైకోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రూప్-1 నియామకాలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. ఫిబ్రవరి 5న వెల్లడించనున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. తీర్పు కాపీ సిద్ధం కాలేదని న్యాయవాదులకు డివిజన్? బెంచ్? తెలిపింది. గ్రూప్-1 నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ స్టే ఇచ్చింది. దీనిపై టీజీపీఎస్సీతో పాటు ఎంపికైన పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్?ను ఆశ్రయించగా ధర్మాసనం స్టే ఎత్తివేసింది. నియామకాలు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని తెలిపింది. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని, పారదర్శకత లోపించిందనే కారణాలతో మార్కుల తుది జాబితా, జనరల్? ర్యాంకులను రద్దు చేయడంతోపాటు జవాబుపత్రాలను పునర్? మూల్యాంకనం చేయాలని, లేనిపక్షంలో తాజాగా పరీక్షలు నిర్వహించాలంటూ గతంలో సింగిల్? జడ్జి తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఆ తీర్పును సవాలు చేస్తూ టీజీపీఎస్సీతోపాటు.. ఇందులో ఉద్యోగాలు పొందిన పలువురు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఆ అప్పీళ్లపై హైకోర్టు గతంలోనే విచారణ పూర్తిచేసింది. దీనిపై నేడు తీర్పు వెలువరించాల్సి ఉండగా.. ఫిబ్రవరి 5కి వాయిదా పడింది.

## కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో

# చేనేత ఎక్స్‌పో ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో భారతీయ చేనేత కళా వైభవాన్ని చాటిచెబుతూ అమీర్?పేట కమ్మ సంఘం వేదికగా 'ప్రత్యేక హ్యాండ్లూమ్ ఎక్స్‌పో' గురువారం నాడు ప్రారంభమైంది. ఫిబ్రవరి 4వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఎక్స్‌పో ప్రవేశం ఉచితం.
మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ రీజనల్ హెడ్ డాక్టర్ ఎస్ అరుణ్ కుమార్ తో కలిసి ఇకత్? హ్యాండ్లూమ్స్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్ ముఖ్య అతిథి గా హాజరై ఈ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఇరవై మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత కళాకారులు తమ అద్భుత సృజనను ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ సంప్రదాయ కళా నైపుణ్యాన్ని పండుగలా జరుపుతూ హ్యాండ్లూమ్ సముదాయాలను సాధికారత చేయడంలో వీరి పాత్ర ఎనలేనిదన్నారు. ఈ వేడుక చేనేతలకే కాకుండా సందర్శకులకు కూడా ప్రేరణ ఇస్తుందన్నారు. ఈ హ్యాండ్లూమ్ ఉత్సవం ఇరవై మూడు రాష్ట్రాల చేనేత కళాకారులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చిందన్నారు. దేశ వారసత్వాన్ని ప్రతిబింబించే అద్భుతమైన చీరలు, వస్త్రాలను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ రీజనల్ హెడ్ డాక్టర్ ఎస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ చేనేతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఎక్స్‌పోను సందర్శించాలని కోరారు.

# మా బిల్లుల చెల్లించండి

## పంచాయతీరాజ్ కమిషనర్‌కు సర్పంచుల సంఘం జేఏసీ వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మా పెండింగ్ బిల్లులను చెల్లించండని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ శృతి ఓఝా ను తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ నేతృత్వంలో కలిసి గత కొన్నేళ్లుగా పెండింగ్?లో ఉన్న మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా చూడాలని, ఈ దిశగా ప్రభుత్వ పరంగా పంచాయతీ సెక్రటరీలకు జీవో ఆదేశాలు ఇవ్వాలని గురువారం వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచులు 2019 నుంచి2024 వరకు గ్రామాలలో మాజీ సర్పంచులు వడ్డీలకు రూపాలు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాకనే అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. కొంతమంది మాజీ సర్పంచుల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, కావున మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ పరంగా జీవో విడుదల చేయాలని కోరారు.

## సింగరేణి టెండర్లపై బీఆర్ఎస్ భాషే మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

### సామా రామ్మోహన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి టెండర్ల విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిలా కాకుండా బీఆర?స్ అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గాంధీ భవన్?లో నిర్వహించిన ప్రెస్?మీట్?లో ఆయన మాట్లాడారు. సైట్ విజిట్ అనే నిబంధన తెలంగాణలో మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా అమల్లో ఉందని ఆయన స్పష్టం చేశారు. 2018లో కేంద్ర పరిధిలోనే ఉన్న కోల్ ఇండియా సంస్థ ఈ నిబంధనను రూపొందించిందని గుర్తు చేశారు. ఆ నిబంధన ప్రకారం అన్ని రాష్ట్రాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందన్న కనీస అవగాహన కూడా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదని మండిపడ్డారు.
పచ్చి అబద్ధాలు చెబుతూ బీఆరస్‌ను కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్న వాదన పూర్తిగా అబద్ధమని, గుజరాత్?లో కూడా సైట్ విజిట్ తప్పనిసరి నిబంధనగా ఉందని ఆధారాలతో సహా వెల్లడించారు.
సింగరేణి టెండర్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై నిందలు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత శాఖకు కేంద్ర మంత్రిగా ఉండి నిజాలు దాచడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బీఆర?స్ అబద్ధాలకు కిషన్ రెడ్డి వకాల్తా పుచ్చుకోవడం దారుణమని అన్నారు.
బీఆర?స్--బీజేపీ చీకటి ఒప్పందం మరోసారి బహిర్గతమైందని పేర్కొన్నారు. బీఆర?స్ అవినీతిపై బీజేపీ ఇప్పటివరకు ఒక్క ఎఫ్?ఆర్ కూడా నమోదు చేయలేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించి మూడు నెలలన్నర దాటినా విచారణ శూన్యంగానే ఉందని విమర్శించారు.గొర్రెల కుంభకోణం, ఫార్ములా--ఈ కేసుల్లో ఈడీ ప్రవేశించినా నేటికీ విచారణ మొదలుకాలేదని గుర్తు చేశారు. బీఆర?స్ అవినీతిని కాపాడుతూ ఆ పార్టీని బీజేపీలో కలపాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.బీఆర?స్, బీజేపీలు ఒక్కటేనని, భవిష్యత్తులో బీజేపీలో బీఆర?స్ విలీనం కావడం ఖాయమని సామా రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ .. రూ.5వేల కోట్లతో పెట్టుబడి

● దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీతో సీఎం భేటీ ● ఏటా హైదరాబాద్‌లో డబ్ల్యూఈఎఫ్ ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని విజ్ఞప్తి ● ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న యూపీసీ వోల్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్విట్జర్లాండ్?లోని దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్?తో భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్?లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో అప్? సదస్సు నిర్వహించాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనపై స్పందించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వస్తున్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది సమ్మర్ దావోస్ జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. హైదరాబాద్లో మానవ వనరులు : సీ4ఐఆర్ నెట్?వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్?తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్? విజన్? లక్ష్యాలను రేవంత్? వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్?మ్యాప్?ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావనకు తీసుకొచ్చారు. తెలంగాణ విజన్?లోని విభిన్న కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ**

వీటికే మా ప్రాధాన్యత : అడ్వాన్స్?డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్?లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై చర్చించారు.
ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకుంటున్న యూపీసీ వోల్ట్ సంస్థ
ఏఐ డేటా సెంటర్ : మరోవైపు దావోస్లో తెలంగాణకు మరో భారీ పెట్టుబడి లభించింది. కొత్తగా నిర్మించే ఫ్యూచర్ సిటీలో ఏఐ డేటా సెంటర్ నెలకొల్పనున్నట్లు యూపీసీ వోల్ట్ సంస్థ వెల్లడించింది. రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో క్రమంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్?కు అవసరమైన విద్యుత్? సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే రూ. 3 వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికిపైగా ఉద్యోగ అవకాశాలుంటాయని ప్రభుత్వం వెల్లడించింది.

# ఆటోమేటెడ్ డ్రిప్ సిస్టంలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి

● అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆదేశం
● తక్కువ పనితీరు కనబరుస్తున్న ఆయిల్ పామ్ కంపెనీల జోన్లను రద్దు చేయండి ● ఆయిల్ పామ్ సాగుకు అవసరమైన పనిముట్లను వ్యవసాయ యాంత్రీకరణలో భాగం చేయాలి ● మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే అమ్మాలి
● టిజి ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, విత్తనోత్పత్తి సంస్థల అధికారులతో మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆటోమేటెడ్ డ్రిప్ సిస్టంలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం సచివాలయంలో టిజి ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, విత్తనోత్పత్తి సంస్థల అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంస్థల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ఆశించిన స్థాయిలో లేదని, వెంటనే అక్కడ ఉన్నటువంటి ఆయిల్ పామ్ కంపెనీల జోన్లను ను రద్దు చేసి, ఆసక్తి కలిగిన ఇతర కంపెనీలకు ఇవ్వాలని మంత్రి సూచించారు. తమకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోకపోవడంతో కరీంనగర్, ఆసిఫాబాద్, వరంగల్ మరియు హన్మకొండ జిల్లాలలోని ప్రైవేట్ ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన జోన్లను ఇప్పటికే రద్దు వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు అప్పగించినట్లు గుర్తుచేశారు. ఒకవేళ నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవడంలో ఆయిల్ ఫెడ్ సంస్థ కూడా విఫలమైతే ఆ సంస్థకు సంబంధించిన జోన్లను కూడా రద్దు చేస్తామన్నారు. ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని పెంచడమే ప్రభుత్వం ఉద్దేశ్యం అని, అందుకోసం ఎలాంటి కఠిన నిర్ణయాలైన తీసుకుంటామని అన్నారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ త్వరితగతిన విస్తరణ కోసం అవసరమైన చోట అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగులను చేర్చుకోవాలని ఆయిల్ ఫెడ్ ఎండికి సూచించారు. అయిల్ పామ్ సాగుకు అవసరమైన పనిముట్లను వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగం చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గారికి సూచించారు. దీంతో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు సాగు ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. రైతులు సాగు కోసం చేసే ఖర్చును తగ్గించడానికి అవసరమైన అన్ని అవకాశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ అనంతరం వచ్చే వ్యర్థాల నుండి ఉప ఉత్పత్తులను తయారుచేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కల్లూరుగూడం మరియు బీచుపల్లిలోని ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగులో దిగుబడి పెంచడం కోసం ఆయిల్ పామ్ రైతులకు ట్రైకోడర్మా, గానోడెర్మా నిరోధక బయో ఫర్టిలైజర్లు అయిన వీఏఎం , మెగ్నీషియం, సల్ఫర్ మొదలైన వాటిని 50 శాతం సబ్సిడీతో రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర సేవల కోసం కస్టమ్ హైరింగ్ సెంటర్లను పామ్ ఆయిల్ రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయిల్ ఫెడ్ ఎండికి సూచించారు. ఆయిల్ పామ్ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పామ్ ఆయిల్ పై ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకం 16.5 శాతం నుండి గతంలో మాదిరిగా 44 శాతానికి పెంచాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు పియూష్ గోయల్ గారితో పాటు ప్రధాన మంత్రి మోడీ గారికి కూడా లేఖ రాసినట్టు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్న, మొక్కజొన్న ధాన్యానికి వెంటనే టెండర్లు పిలిచి అమ్మాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ప్రొక్యూర్ మెంట్, సీడ్ వెరైటీలు, స్టోరేజీల నిర్వహణలకు సంబంధించి ఇంకా పాత పద్ధతులనే అవలంభిస్తున్నామని, పెరుగుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని కొత్త విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ లాంటి సంస్థల ద్వారా కేవలం మన రాష్ట్రంలోనే ఇంత పెద్దమొత్తంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, రైతులకు నష్టం రావొద్దనే ఉద్దేశ్యంతేనే చేస్తున్నప్పటికి, ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లకుండా ఉండేలా ప్రణాళికలు తయారుచేసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో ఎక్కువ కాలం స్టోరేజీ చేయకుండా, పంట పాడవకముందే మంచి రేటు రాగానే అమ్ముకోవాలని అన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యత కలిగిన మరియు అధిక దిగుబడి వచ్చే విత్తనాలను తయారుచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని విత్తనాభివృద్ధి సంస్థ ఎండీకి సూచించారు. ప్రైవేట్ కంపెనీలకు ధీటుగా విత్తనాభివృద్ధి సంస్థ కూడా విత్తనాలను ఉత్పత్తి చేయాలన్నారు. రైతులు విత్తనాభివృద్ధి సంస్థ తయారుచేసే విత్తనాలనే కొనుగోలు చేసేలా వారిలో నమ్మకం కల్పించాలని, అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకొవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, సీడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ మరియు విత్తనాభివృద్ధి సంస్థల ఎండి యాస్మిన్ బాషా మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు

● సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కేటీఆర్ మండిపాటు ● హామీల అమలును తప్పించుకోవడానికే సీఎం యత్నం అని వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులపై బీఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గురువారం సిరిసిల్లలో మీడియాతో మాట్లాడారు. హామీల అమలును తప్పించుకోవడానికే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సిట్ అనేది రేవంత్ రెడ్డి సిట్ అంటే కూర్చుంటది.. స్టాండ్ అంటే నిల్చుంటదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం పేరుతో కొన్ని రోజులు డ్రామా.. ఈ కార్ రేసు కొన్నిరోజులు, గొర్రెల స్కామ్ అంటూ కొన్ని రోజులు, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ అంటూ కొన్ని రోజులు డ్రామా చేసి వదిలేస్తారు.. ఇందులో ఏం లేదు అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. సింగరేణి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే హరీష్ రావుకు, నాకు నోటీసులు ఇచ్చారని అన్నారు. ట్యాపింగ్ అనేది దేశ భద్రత కోసం, ప్రజల భద్రత కోసం, ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే కుట్రలు ఎవరైనా చేస్తే దాని నుంచి ప్రభుత్వాలను కాపాడటం కోసం 1952(నెహ్రూ కాలం) నుంచి నేటి వరకు నిఘా వ్యవస్థలు చేస్తాయని అన్నారు.
ఫోన్ ట్యాప్ చేయడం నేరం ఎలా అవుతుంది?
అది నేరమేం కాదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్?తో మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రభుత్వాలకు సంబంధం ఉండదు.. పోలీసు వ్యవస్థ కనుసన్నల్లోనే జరుగుతుందని అన్నారు. ప్రభుత్వానికి కావాల్సిన సమాచారాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులు ట్యాపింగ్ చేస్తారని అన్నారు. ఇది పూర్తిగా ట్రాష్ కేసు.. ఇందులో ఏం ఉండదని కొట్టిపారేశారు. అసలు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ముందు విచారించాల్సింది ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డినే అని అన్నారు. ఆయనను వదిలేసి మమ్మల్ని పిలిస్తే ఏం వస్తదని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రతిపక్షాల ఫోన్?లను రేవంత్ రెడ్డి కూడా ట్యాపింగ్ చేయిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేపు బీఆర?స్ అధికారంలోకి వచ్చాక తాము విచారణ జరిపిస్తే వీళ్లంతా కూడా జైలుకు పోతారని అన్నారు.

**నేడు విచారణకు వెళ్తా**

మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ తమ ఫోన్?లు ట్యాపింగ్?కు గురవుతున్నాయని అన్నారు. మరి వారి వ్యాఖ్యలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నాకు నోటీసులు అందాయి. నేడు విచారణకు వెళ్తా అని కేటీఆర్ స్పష్టం చేశారు. కార్తీకదీపం సీరియస్?లా ఈ కేసును కొనసాగిస్తూ కాలయాపన చేయడం తప్ప.. ఈ కేసులో ఏం లేదని కేటీఆర్ విమర్శించారు.

# దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతికి ప్రోత్సాహం

● క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంలో ప్రధాని మోడీ ఉన్నారు ● పీఎం ఖేల్ సంసద్ కార్యక్రమం ● ఇందులో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గానికి క్రీడా పోటీలు ● దేశవ్యాప్తంగా 35 వేల మంది క్రీడాకారులు నమోదు చేయించుకున్నారు ● కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రేరణతో, దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025--26 ప్రారంభోత్సవ కార్యక్రమం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా భారత బ్యాడ్మింటన్ జట్టు కోచ్ పుల్లెల గోపీచంద్, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, భారతీయ మహిళా క్రికెటర్లు దయానా దేవిడ్ గారు, దృష్టి కేసరి తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025--26 సందర్భంగా, సుమారు 15 రోజుల పాటు జరగనున్న ఈ క్రీడా మహోత్సవాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడం జరిగింది. ఈ క్రీడా పోటీలు 15 రోజుల పాటు సుమారు 30 గ్రౌండ్స్?లో నిర్వహించబడుతున్నాయి. ఈ మహోత్సవంలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, అథ్లెటిక్స్?తో పాటు ఇతర అనేక క్రీడలు కూడా ఉన్నాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో, అన్ని డివిజన్ల వారీగా క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ముఖ్యంగా సికింద్రాబాద్?లోని అన్ని జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాం. అదేవిధంగా ఇంటర్ కాలేజీల్లో కూడా ఈ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. బస్తీల్లోని మహిళల కోసం ప్రత్యేకంగా మ్యూజికల్ చైర్స్ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల కోసం కూడా ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
దేశంలో క్రీడలను ప్రోత్సహించాలనే దృక్పథంతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో పీఎం సంసద్ ఖేల్ మహోత్సవం ద్వారా క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి.
వారణాసి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా సుమారు లక్ష మంది పాల్గొనే విధంగా ఈ తరహా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.
రానున్న రోజుల్లో భారతదేశం క్రీడారంగంలో ప్రపంచస్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. మన దేశం జనాభా పరంగా, యువత జనాభా పరంగా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, కొన్ని క్రీడల్లో వెనుకబడి ఉన్నాం. అందుకే ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ గారు బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రీడారంగానికి విశేష ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు.ప్రధాని క్రీడాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ, ఓడిపోయిన సందర్భాల్లో కూడా నిరుత్సాహపడవద్దని, ధైర్యంగా ముందుకు సాగాలని సూచిస్తూ, భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించాలని ప్రేరేపిస్తున్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, కామన్?వెల్త్ గేమ్స్ వంటి అంతర్జాతీయ క్రీడల్లో భారతీయ క్రీడాకారులు గణనీయంగా రాణిస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, ఫిట్?నెస్ సదుపాయాల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, రానున్న రోజుల్లో కామన్?వెల్త్ గేమ్స్ భారతదేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే, ఒలింపిక్స్?ను కూడా భారతదేశంలో నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు. క్రీడారంగంలో భారత్ ముందుండాలనే లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజలను క్రీడల్లో భాగస్వాములను చేయడానికి ప్రభుత్వం నిరంతరం ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని ఎంపీలందరికీ క్రీడాకారులు, క్రీడాభిమానులను ఏకం చేసి ప్రోత్సహించాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పీఎం సంసద్ ఖేల్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో సుమారు 35 వేల మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన క్రీడాకారులకు, అలాగే వివిధ రంగాల నుంచి సహాయ సహకారాలు అందించి ఈ క్రీడా మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి విచ్చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరూ క్రీడలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు. క్రీడాకారుల తరపున, నా తరపున, అలాగే అటల్ బిహారీ వాజ్?పేయి ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సీపీఐ శతాబ్ది ముగింపు వేడుక

● మరో వందేళ్లకు స్ఫూర్తి
● సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ
● పారిశ్రామిక విధానంపై సీఎం శ్వేత పత్రం విడుదల చేయాలి
● రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య డిమాండ్



మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తిలా సీపిఐ శతవార్షికోత్సవ ముంగిపు సభ ఈ నెల 18న భారీ ఎత్తున ఖమ్మం నగరంలో జరిగిందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గసభ్యులు రావుల వెంకయ్య, ఏపీ కంట్రోల్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పాల్గొన్నారు. కె. రామకృష్ణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో కార్మికులు, రైతులు, కష్టజీవులు, మహిళలు, విద్యార్థులు శతవార్షికోత్సవ ముగింపు సభలో పాల్గొన్నారన్నారు. ఒక రాజకీయ పార్టీ వంద సంవత్సరాల పాటు నిలబడటమే గొప్ప విషయమైతే వంద సంవత్సరాల ముగింపు సభ మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తినిచ్చే పద్ధతుల్లో జరిగిందన్నారు. ర్యాలీని జయప్రదం చేసిన కమ్యూనిస్టు శ్రేణులు, రెండు రాష్ట్రాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తరపున విప్లవాభినందనలు తెలియజేశారు. అలానే పార్టీ జాతీయ సమితి సమావేశాలు కూడా ఈ నెల 20,21 తేదీల్లో ఖమ్మంలో జరిగాయని, ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు సీపీఎం జనరల్ సెక్రటరీ ఎం.ఏ. బేబి, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపంకర భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారన్నారు. భారతదేశంలో నేడు నెలకొన్న ప్రమాదకరమైన పరిస్థితులు ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ముందు ఉన్న కర్తవ్యం అనే అంశంపై సెమినార్ జరిగిందన్నారు. ప్రధానంగా ప్రపంచ, దేశ వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చాలా సీరియస్, లోతుగా చర్చించామన్నారు. ఈ రోజు ప్రపంచంలో ఒక రకమైన భయోత్పాతాన్ని సృష్టించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అందరినీ బెదిరిస్తున్నారన్నారు. గతంలోనూ సామ్రాజ్యవాదులు, వారి దుశ్చర్యలు చూశాము కానీ ఇవేళ మరింత బరితెగించి పరాకాష్టకు చేర్చే పద్ధతుల్లో ఒక దేశ అధ్యక్షుడిని, అతని భార్యను కూడా కిడ్నాప్ చేసి వాళ్లను తీసుకువచ్చి అమెరికన్ జైలులో నిర్బంధించి అక్కడి చట్టాల ప్రకారం వారిని ప్రాసిక్యూషన్ చేస్తానని చెబుతున్నాడంటే పరిస్థితులు ఏ విధంగా మారోయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కడా చూడలేదన్నారు. ఇలాంటి ఘోరమైన పరిస్థితులు ప్రపంచంలో ఉన్నాయన్నారు. ఇలా అనేక దేశాలను ట్రంప్ బెదిరిస్తున్నారని అన్నారు. ప్రతి దేశాన్ని బెదిరించే పద్ధతుల్లో చివరకు నాటో కూటమిలో ఉన్న దేశాలను కూడా బెదిరించే స్థాయికి ఇవేళ ట్రంప్ దిగజారి ప్రవర్తిస్తున్నారని రామకృష్ణ మండిపడ్డారు. ఆయన ప్రపంచంలో పెత్తందారీ పోకడలు తీసుకువస్తున్నారన్నారు. ప్రపంచం మొత్తం అమెరికాకు అణిగిమనిగి ఉండాలన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని, అమెరికా ఏది ఆదేశిస్తే అన్ని దేశాలు పాటించాలన్న పరిస్థితికి ప్రపంచాన్ని తీసుకువస్తున్నారని విమర్శించారు. ఇండియా సంగతి సరేసరి అన్నారు. ఒకప్పుడు అలీన దేశాలకు నాయకత్వం వహించి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిలబడిన భారతదేశం ఇవేళ సాగిలపడిందని, ఏమి మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. ట్రంప్ చర్యలను మోడీ ఖండించలేని పరిస్థితిలో ఉన్నారని ఆక్షేపించారు. ఇండియా పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపింది తానేనని ట్రంప్ పదేపదే చెబుతున్నా మోడీ ఖండించలేకపోతున్నారన్నారు. ప్రధాని మోదీ పార్లమెంట్ లో గంటన్నర ఉపన్యాసం ఇచ్చారు తప్ప ఆ అంశంపై ఒక్క మాట ఎత్తడానికి కూడా జంకాడన్నారు. మనం ఏమి కొనుగోలు చేయాలి. ఎవరితో వ్యాపారం చేయాలి. అనేది మన ఇష్టమని, రష్యాతో ఆయిల్ కొనుగోలు చేయకూడదని చెప్పి ట్రంప్ హుకుం జారీ చేస్తున్నారని, ఆయనకు ఏమి హక్కు ఉందని ప్రశ్నించారు. వీసా నిబంధనలు మార్చి అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. ఇవేళ మాట్లాడలేని దుస్థితిలో మన భారత దేశ ప్రభుత్వం, ప్రధానిమోదీ కనపడుతున్నారన్నారు. ట్రంప్ చర్యలపై కనీసం మాట్లాడటం లేదు, ఖండించడం లేదన్నారు. ఈ అంశాల అన్నింటిపై, అలానే భారతదేశంలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక సామాజిక పరిస్థితులపై జాతీయ కౌన్సిల్లో చర్చించి తొమ్మిది తీర్మానాలు ఆమోదించడం జరిగిందన్నారు. ఇవేళ రూపాయి విలువ పతనంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిజంగా సిగ్గుపడాలన్నారు. భారతదేశ చరిత్రలో ఏనాడు రూపాయి విలువ ఇంతగా దిగజారలేదన్నారు. ఈ రెండేళ్ల కాలంలో ఎన్ని లక్షల ఎకరాలు సమీకరించారు ? ఎన్ని వేల ఎకరాలు కార్పోరేట్ కంపెనీలకు అప్పగించారు ? ఆ కార్పోరేట్ కంపెనీలు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది ? ఎంత ఉ త్పత్తిని పెంచింది ? దాని ద్వారా ప్రజలకు పెరిగిన జీవన ప్రమాణాల ఆదాయం ఏమిటీ ? అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-27, మలక్‌పేట్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.34/EE-27/Malakpet/CRZ/GHMC/2025-26, తేదీ: 21-01-2026
పని పేరు: వార్షిక పూడికతీత పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 39.10 లక్షలు.
బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 23-01-2026 మ॥ 3.00 గం॥లకు.
బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 27-01-2026 మ॥ 3.00 గం॥ల వరకు.
అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ షేక్ సనౌద్దిన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 27, మలక్‌పేట్, CRZ, GHMC హైదరాబాద్, ఫోన్ నెం. 7993727669. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-27, మలక్‌పేట్, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.14191-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-01-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## నేను,నా కుటుంబం,నా ఆస్తులు!

డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిలో మొదటి ఏడాదిని జనవరి 20, 2026 నాటికి పూర్తి చేసుకున్నారు. ఈ కాలంలో ఆయన పాలన కంటే తన స్వంత ఆర్థిక ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ , గోల్ఫ్ కోర్సులకే పరిమితమైన ఆయన వ్యాపార సామ్రాజ్యం, ఇప్పుడు అత్యాధునిక సాంకేతికత, క్రిప్టోకరెన్సీ, గ్లోబల్ బ్రాండింగ్ వంటి రంగాలకు విస్తరించింది. తన పదవిని అడ్డం పెట్టుకుని దేశ సంక్షేమాన్ని పక్కనబెట్టి, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడమే ధ్యేయంగా ఆయన వ్యవహరించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫోర్బ్స్ అంచనా ప్రకారం, ట్రంప్ నికర విలువ ఈ ఒక్క ఏడాదిలోనే భారీగా పెరిగి దాదాపు 7.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

అమెరికా అధ్యక్షులు సాధారణంగా తమ వ్యాపారాలను ట్రస్ట్‌లకు అప్పగించి ప్రయోజనాల సంఘర్షణ లేకుండా చూసుకుంటారు, కానీ ట్రంప్ ఆ పద్ధతిని పూర్తిగా తోసిరాజన్నారు. ఆయన తన సోషల్ మీడియా సంస్థ అయిన ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్‌ను న్యూక్లియర్ ఫ్యూజన్ టెక్నాలజీ సంస్థతో విలీనం చేయడం ద్వారా తన సంపదను రెట్టింపు చేసుకున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఉండే ఇంధన రంగంలో ఇలాంటి ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ఆయన తన అధికారాన్ని వ్యక్తి గత లాభం కోసం వాడుకున్నారని స్పష్టమవుతోంది.గతంలో క్రిప్టోకరెన్సీని ఒక మోసం అని విమర్శించిన ట్రంప్, ఇప్పుడు ఏకంగా తన పేరుతో సొంత డిజిటల్ కరెన్సీలను, స్టేబుల్ కాయిన్ వ్యాపారాన్ని ప్రారంభించి కోట్లాది రూపాయల ఫీజులను గడించారు.

ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ విలువ 2 బిలియన్ డాలర్లుగా ఉన్నప్పటికీ, అది 2024లో 401 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. అయినప్పటికీ 6 బిలియన్ డాలర్ల విలువైన విలీన ఒప్పందాల ద్వారా ఆయన తన ఆర్థిక బలాన్ని చాటుకున్నారు. క్రిప్టోకరెన్సీని ఒకప్పుడు మోసం అని తిట్టిన ట్రంప్, ఇప్పుడు తన పేరిట ఉన్న టోకెన్ల ద్వారా 709 మిలియన్ డాలర్లు, వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ద్వారా 338 మిలియన్ డాలర్లు,యూఎస్డీ1 ద్వారా 235 మిలియన్ డాలర్లు ఆర్జించారు. కేవలం మెమెకాయిన్ల లావాదేవీల ద్వారానే ఆయన 427 మిలియన్ డాలర్ల ఫీజులను వసూలు చేశారు. విదేశీ సంబంధాల్లో కూడా తన ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ, యూఏఈ సంస్థల నుండి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అందేలా చూసుకున్నారు. విదేశాంగ విధానంలో కూడా ట్రంప్ దేశ ప్రయోజనాల కంటే తన వ్యాపార సంబంధాలకే ప్రాధాన్యత ఇచ్చారు. సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ వంటి దేశాలతో భారీ బ్రాండింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా ఆయన కుటుంబం కోట్లాది డాలర్ల ఆదాయాన్ని పొందింది. ఆశ్చర్యకరంగా, ఈ వ్యాపార ఒప్పందాలు జరిగిన కొద్ది కాలానికే ఆయా దేశాలకు అమెరికా నుండి అధునాతన చిప్స్ , రక్షణ పరికరాల విక్రయానికి వైట్ హౌస్ ఆమోదం తెలపడం అనేక అనుమా నాలకు తావిస్తోంది.అమెరికా ప్రయోజనాలను గాలికి వదిలేసి, ఇతర దేశాలపై భారీ టారిఫ్‌లు విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన ట్రంప్, తన వ్యక్తి గత బ్రాండ్‌ను మాత్రం ప్రపంచవ్యాప్తంగా విస్తరించుకున్నారు. ఈ ఏడాది కాలంలో ట్రంప్ కుటుంబ సభ్యులు కూడా అపరిమితంగా లాభపడ్డారు. ట్రంప్ జూనియర్ నికర విలువ ఆరు రెట్లు పెరగగా, ఆయన భాగస్వామిగా ఉన్న సంస్థలకు ప్రభుత్వ కాంట్రాక్టులు దక్కడం గమనార్హం. ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ తన డాక్యు మెంటరీ కోసం అమెజాన్ స్టూడియోస్ నుండి 28 మిలియన్ డాలర్లు అందుకున్నారు. అలాగే లీ గ్రీన్ వుడ్ వెబ్‌సైట్ ద్వారా బైబిళ్ల విక్రయంతో 3 మిలియన్ డాలర్లు, వాచీల అమ్మకాల ద్వారా 2.8 మిలియన్ డాలర్లు, స్నీకర్లు మరియు ఇతర వస్తువుల ద్వారా లక్షలాది డాలర్లను ట్రంప్ ఆర్జించారు. జిమ్మీ కార్టర్ వంటి మాజీ అధ్యక్షులు తమ వ్యాపారాలను వదులుకుని పారదర్శకతను పాటిస్తే, ట్రంప్ మాత్రం అధ్యక్ష పదవినే తన వ్యాపారానికి అతిపెద్ద పెట్టుబడిగా మార్చుకున్నారు. అమెరికా ప్రయోజనాలను ప్రపంచ వేదికపై బలిపెడుతూ, కేవలం తన స్వంత లాభం కోసం దేశ విధానాలను మార్చేసిన వ్యక్తిగా ట్రంప్ పాలనలో మొదటి ఏడాది చరిత్రలో నిలిచిపోతుంది.పాలనా పరంగా చూస్తే, ట్రంప్ తనను తాను ఒక నియంతలా భావిస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులపై సగటు టారిఫ్ రేటును 2.5 శాతం నుండి ఏకంగా 27 శాతానికి పెంచారు. దీనివల్ల అమెరికాలోని సామాన్య ప్రజలపై ఏడాదికి దాదాపు 1,300 డాలర్ల నుండి 2,400 డాలర్ల వరకు అదనపు భారం పడింది.

ప్రపంచ వాణిజ్య నియమాలను బేఖాతరు చేస్తూ, కెనడా, మెక్సికో మరియు యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధానికి దిగారు. దేశవ్యాప్తంగా ఉండే అత్యవసర అధికారాలను వాడుకుంటూ అంతర్జాతీయ ఆర్థిక అత్యవసర అధికారాల చట్టం కింద టారిఫ్‌లు విధించడం ఆయన నిరంకుశ ధోరణికి అద్దం పడుతోంది. దేశీయంగా కూడా విపక్షాలు పాలించే నగరాల్లో నేషనల్ గార్డ్ దళాలను మోహరించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కారు.డొనాల్డ్ ట్రంప్ తన రెండో పాలనలో అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కేవలం తన సంపదను పెంచుకోవడమే కాకుండా, సాధారణ అమెరికన్లపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి. ఆయన విధించిన టారిఫ్‌లు (దిగుమతి సుంకాలు) విదేశీ కంపెనీలు చెల్లిస్తాయని ఆయన వాదించినప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

కీల్ ఇన్స్టిట్యూట్ నివేదిక ప్రకారం, ఈ టారిఫ్ భారాన్ని 96 శాతం వరకు అమెరికన్ వినియోగ దారులే భరిస్తున్నారు. 2025 ఏప్రిల్‌లో ఆయన సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వు ప్రకారం దాదాపు అన్ని విదేశీ వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించారు. కొన్ని నిర్దిష్ట దేశాలపై ఈ సుంకాలు 50 శాతం వరకు పెరిగాయి. దీని ఫలితంగా అమెరికా ఖజానాకు 2025లో సుమారు 200 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం వచ్చినప్పటికీ, అది సామాన్యుల జేబుల నుండి వసూలైన పన్నుగానే నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ట్రంప్ తన రాజ్యాంగ అధికారాన్ని వాడుకుంటూ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయనను ఒక నియంతలా చిత్రీకరిస్తున్నాయి. గత ఏడాది కాలంలో ఆయన ఏకంగా 225 కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు, ఇది ఫ్రాంక్లిన్ రూజ్వెల్ట్ తర్వాత ఏ అధ్యక్షుడూ చేయని రికార్డు. ఫెడరల్ ఏజెన్సీలను నిర్వీర్యం చేయడం, పౌర సేవలను ప్రక్షాళన చేయడం మరియు స్వతంత్ర పర్యవేక్షక అధికారులను తొలగించడం ద్వారా ఆయన తన అధికారాన్ని కేంద్రీకరించుకున్నారు. దేశీయంగా నిరసనలను అణచివేయడానికి నీలి రంగు నగరాల్లో (డెమొక్రాట్ ప్రాబల్యం ఉన్న చోట) నేషనల్ గార్డ్ దళాలను మోహరించడం ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలిపెట్టుగా మారింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల అభిప్రాయం ప్రకారం, అమెరికా ఇప్పుడు ఒక పూర్తి స్థాయి ప్రజాస్వామ్యం నుండి నియంతృత్వ పోకడలున్న వ్యవస్థ వైపు వేగంగా మారుతోంది. వలసదారుల విషయంలో కూడా ట్రంప్ కఠినమైన వైఖరిని అవలంబించారు.

2025లో సుమారు 2.6 మిలియన్ల మంది అక్రమ వలసదారులు దేశం విడిచి వెళ్ళేలా చర్యలు తీసుకున్నారు, ఇందులో 6 లక్షల మందిని బలవంతంగా బహిష్కరించగా, మిగిలిన వారు భయంతో స్వచ్ఛందంగా వెళ్ళిపోయారు. ముస్లిం మెజారిటీ మరియు ఇతర 39 దేశాల నుండి ప్రయాణాలపై ఆంక్షలు విధించడం, డకా వంటి మానవతా కార్యక్రమాలను రద్దు చేయడం ద్వారా ఆయన తన అనుసరణీయ వర్గాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే, డబ్ల్యూహెచ్ఓ, పారిస్ పర్యావరణ ఒప్పందం వంటి వాటి నుండి అమెరికాను తప్పించడం ద్వారా ప్రపంచ నాయకత్వాన్ని బలహీనపరిచారు. దేశం లోపల మరియు వెలుపల కేవలం తన స్వంత అజెండాను అమలు చేస్తూ, రాజ్యాంగ బద్ధమైన చెక్ అండ్ బ్యాలెన్స్ వ్యవస్థలను పక్కనబెట్టి ఒక అపరిమిత అధికారంగల పాలకుడిగా ట్రంప్ వ్యవహరిస్తున్నారు.

డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో మొదటి ఏడాదిని పూర్తి చేసుకునే సమయానికి, ఆయన అధికారిక హోదా మరియు వ్యక్తిగత వ్యాపార సామ్రాజ్యం మధ్య ఉన్న అడ్డుగోడలు పూర్తిగా తొలగిపోయాయి. ఒకవైపు 10 శాతం నుండి 50 శాతం వరకు దిగుమతి సుంకాలను విధిస్తూ ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపివేయడం, మరోవైపు 225కు పైగా కార్యనిర్వాహక ఉత్తర్వులతో రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పిట్లోకి తీసుకోవడం ఆయన నిరంకుశ ధోరణిని స్పష్టం చేస్తోంది. దేశం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఆయన నికర విలువ 7.3 బిలియన్ డాలర్లకు పెరగడం, ఆయన కుటుంబం క్రిప్టోకరెన్సీ మరియు విదేశీ ఒప్పందాల ద్వారా కోట్లాది డాలర్లు ఆర్జించడం గమనార్హం. ప్రజాస్వామ్య విలువల కంటే వ్యక్తిగత లాభాలకే పెద్దపీట వేస్తూ, అమెరికా అధ్యక్ష పదవినే తన వ్యాపారం ఎదుగుదలకు ఒక సాధనంగా మార్చుకున్న పాలకుడిగా ట్రంప్ చరిత్రలో నిలిచిపోతారు.

# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఎందుకు ఇంత ప్రత్యేకం?



- భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక సంబంధాలు
- ఇంధన రంగంలో కూడా మరింత విస్తరించనున్న సహకారం
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూరోపియన్ నేతలు
- పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో భేటీకి అవకాశం
- భారీ ఆర్థిక బల దేశాలు చేతులు కలిపితే మారనున్న ప్రపంచ మార్కెట్ గమనం

తేజస్విని
హైదరాబాద్

భారతదేశం మరి యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక సంబంధాలలో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇప్పుడు తుది దశకు చేరుకుందని, దీనిని ఆమె అన్ని ఒప్పందాలకు తల్లి వంటిది అని వర్ణించారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూరోపియన్ నేతలు**
భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవవేడుకలసందర్భంగా జనవరి 26న యూరో పియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య పెరుగుతున్న మైత్రికి నిదర్శనంగా నిలుస్తుంది. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, ఈ పర్యటనలో అత్యున్నత స్థాయి చర్చలు కూడా జరగనున్నాయి. జనవరి 25 నుండి ప్రారంభమయ్యే ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈయూ నేతలు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. దీనివల్ల రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థల మధ్య దౌత్య సంబంధాలు మరింత బలపడతాయి. ముఖ్యంగా మారుతున్న ప్రపంచ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.పర్యటనలో అత్యంత కీలకమైన అంశం జనవరి 27న జరగనున్న 16వ ఇండియా–ఈయూ శిఖరాగ్ర సమావేశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి ఈయూ నేతలు ఈ సమావేశానికి సహ–అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ : ఎందుకు ఇంత ప్రత్యేకం?** ఈ ఒప్పందాన్ని ఉర్సులా వాన్ డెర్ లేయన్ మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అని పిలవడానికి బలమైన కారణాలు ఉన్నా యి. ఇది కేవలం రెండు ప్రాంతాల మధ్య జరిగే సాధారణ వ్యాపార ఒప్పందం కాదు. సుమారు 200 కోట్ల మంది ప్రజలకు ఒకే వాణిజ్య వేదికను కల్పించడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా ఇది అవతరించబోతోంది.రెండవది, ఈ ఒప్పందం పరిధిలోకి వచ్చే దేశాల ఆర్థిక శక్తి ప్రపంచ మొత్తం ఉత్పత్తిలో దాదాపు నాలుగో వంతుకు సమానం. ఇంతటి భారీ ఆర్థిక బలం కలిగిన దేశాలు చేతులు కలిపితే, ప్రపంచ మార్కెట్ గమనం మారుతుంది. ఇది అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను ప్రభావితం చేయడమే కాకుండా, స్థిరమైన ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుంది.మూడవదిగా, 2004 నుండి కొనసాగుతున్న ఇండియా–ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యం ఈ ఒప్పందంతో సరికొత్త శిఖరాలకు చేరుకుంటుంది. గతంలో అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఇరు పక్షాలు కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. ఇది కేవలం వస్తువుల మార్పిడికి మాత్రమే పరిమితం కాకుండా, విజ్ఞాన మరియు సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి కూడా వేదిక కానుంది.

**వాణిజ్యం–పెట్టుబడుల రంగంలో విప్లవం:** భారతీయ ఎగుమతులపై యూరప్ దేశాల్లో ప్రస్తుతం ఉన్న అనేక పన్నులు ఈ ఒప్పందం వల్ల తగ్గిపోతాయి. దీని వల్ల భారతీయ ఉత్పత్తులకు యూరప్ మార్కెట్లో విపరీతమైన పోటీ తత్వం పెరుగుతుంది. ముఖ్యంగా మన దేశం నుండి వెళ్లే వస్త్రాలు, తోలు వస్తువులు మరియు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు భారీగా పెరిగి, విదేశీ మారక ద్రవ్యం దేశానికి సమకూరుతుంది.మరోవైపు, ఈ ఒప్పందం ద్వారా యూరప్ నుండి అత్యాధునిక సాంకేతికత మరియు భారీ పెట్టుబడులు భారత్‌కు తరలి వస్తాయి. యూరోపియన్ కంపెనీలు తమ తయారీ కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఇది మన దేశంలోని మేక్ ఇన్ ఇండియా పథకానికి పెద్ద ఊతం ఇస్తుంది మరియు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తుంది. పెట్టుబడులతో పాటు, సేవల రంగంలో కూడా భారత్‌కు లబ్ధి చేకూరుతుంది. మన ఐటీ నిపుణులు మరియు ఇతర రంగాల నైపుణ్యం కలిగిన కార్మికులకు యూరోపియన్ దేశాల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభించేలా వీసా నిబంధనలు సడలించబడతాయి. దీనివల్ల రెండు ప్రాంతాల మధ్య మానవ వనరుల మార్పిడి సులభతరం అవుతుంది.

**రక్షణ – ఇంధన రంగాల్లో భాగస్వామ్యం:** గత ఏడాది కాలంలో రక్షణ రంగంలో యూరోపియన్ యూనియన్ అద్భుతమైన వృద్ధిని సాధించింది. అక్కడ అనేక రక్షణ సాంకేతిక అంకుర సంస్థలు బిలియన్ డాలర్ల విలువైన కంపెనీల హోదాను పొందాయి. ఈ ఒప్పందం ద్వారా అటువంటి అత్యాధునిక రక్షణ పరిజ్ఞానం భారత్‌కు అందుబాటులోకి వస్తుంది. రక్షణ పరికరాల ఉమ్మడి తయారీ మరియు పరిశోధన రంగాల్లో భారత్ మరియు యూరోపియన్ దేశాలు కలిసి పనిచేయనున్నాయి. దీనివల్ల రక్షణ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి మరియు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది జాతీయ భద్రత పరంగా కూడా అత్యంత కీలకమైన అంశం.ఇంధన రంగంలో కూడా సహకారం మరింత విస్తరించనుంది. సొంతంగా, నమ్మకమైన మరియు సరసమైన ఇంధనాన్ని అందించే లక్ష్యం వైపు యూరప్ అడుగులు వేస్తోంది. భారత్ కూడా పునరుత్పాదక ఇంధనంపై దృష్టి పెట్టిన నేపథ్యంలో, గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తి రంగాల్లో ఇరు పక్షాలకు గొప్ప సహకారం లభిస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణకు మరియు సుస్థిర అభివృద్ధి కి దోహదపడుతుంది.

**డిజిటల్ విప్లవం – డేటా భద్రతలో సహకారం** ఈ ఒప్పందంలో డిజిటల్ వాణిజ్యం ఒక ముఖ్యమైన భాగం కానుంది. యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోనే అత్యంత కఠినమైన డేటా రక్షణ చట్టాలను కలిగి ఉంది. ఈ ఒప్పందం ద్వారా, భారతీయ ఐటీ కంపెనీలు యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా తమ సేవలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం లభిస్తుంది, దీనివల్ల యూరప్ మార్కెట్‌లో భారతీయ సాఫ్ట్‌వేర్ సేవలపై నమ్మకం పెరుగుతుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగంగా కృత్రిమ మేధస్సు , క్లౌడ్ కంప్యూటింగ్ మరియు సైబర్ భద్రత రంగాల్లో ఉమ్మడి పరిశోధనలు జరగనున్నాయి. ఇది భారతీయ స్టార్టప్‌లకు యూరోపియన్ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. దీనివల్ల దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయి.అంతేకాకుండా, సరిహద్దుల మధ్య డేటా బదిలీకి సంబంధించి ఒక స్పష్టమైన నిబంధనల మాలికను రూపొందించనున్నారు. ఇది ఇ–కామర్స్ రంగంలో ఉన్న అడ్డంకులను తొలగించి, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులన ఆన్‌లైన్ నేరుగా యూరోపియన్ వినియోగదారులకు విక్రయించడానికి మార్గం సుగమం చేస్తుంది. ఇది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని చిన్న వ్యాపారులకు గొప్ప వరం.

**నిపుణుల రాకపోకలు – ఉపాధి అవకాశాలు:** భారతదేశం ఆశిస్తున్న అత్యంత కీలకమైన అంశం మొబిలిటీ ప్యాక్ట్.దీని ప్రకారం, భారతీయ నిపుణులు – ముఖ్యం గా ఇంజనీర్లు, వైద్యులు, నర్సులు మరియు అకౌంటెంట్లు యూరప్‌లో పని చేయడానికి అవసరమైన వీసా ప్రక్రియలు సులభతరం అవుతాయి. ఈయూలోని 27 దేశాల్లో భారతీయ ప్రతిభకు తలుపులు తెరుచుకోవడం వల్ల మేధోవలసకాకుండా, మేధో మార్పిడి జరుగుతుంది.భారతదేశంలో ఉన్న అధిక జనాభా మరియు యూరప్‌లో పెరుగుతున్న వృద్ధాప్య జనాభా కారణంగా అక్కడ నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉంది. ఈ ఒప్పందం ద్వారా భారత దేశం ఆ కొరతను తీర్చడమే కాకుండా, మన యువతకు అంతర్జాతీయ స్థాయి వేతనాలు మరియు పని అనుభవం దక్కేలా చేస్తుంది. ఇది దేశానికి వచ్చే విదేశీ నిధుల పెరుగుదలకు కూడా కారణమవుతుంది.దీనితో పాటు, విద్యారంగంలో కూడా సహకారం పెరుగుతుంది. భారతీయ విద్యార్థులు యూరోపియన్ విశ్వవిద్యాలయాలలో తక్కువ ఖర్చుతో ఉన్నత చదువులు చదవడానికి, మరియు అక్కడి పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేయడానికి ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు మరియు విద్యా మార్పిడి కార్యక్రమాలు అమలు చేయబడతాయి. ఇది మన దేశ విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది.

**పర్యావరణ పరిరక్షణ గ్రీన్ డీల్:** యూరోపియన్ యూనియన్ యొక్క గ్రీన్ డీల్ భారత్‌కు ఒక సవాలుగాను, అదే సమయంలో ఒక అవకాశంగాను ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా, పర్యావరణ హితమైన ఉత్పత్తుల తయారీకి భారత్ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనికోసం యూరప్ నుండి అత్యాధునిక గ్రీన్ టెక్నాలజీ భారత్‌కు బదిలీ చేయబడుతుంది, ఇది కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.కార్బన్ బార్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం వంటి పన్నుల విషయంలో భారతీయ ఎగుమతిదారులు నష్టపోకుండా ఉండేందుకు, ఈ ఒప్పందంలో ప్రత్యేక రాయితీలు లేదా వెసులుబాట్లు కల్పించే అవకాశం ఉంది. దీనివల్ల మన స్టీల్, అల్యూమినియం మరియు సిమెంట్ పరిశ్రమలు అంతర్జాతీయ పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూనే లాభదాయకంగా ఉండగలవు.చివరగా, ఇరు పక్షాలు కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం పని చేస్తాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి మరియు సముద్ర వనరుల సంరక్షణ కోసం ఉమ్మడి ప్రాజెక్టులను చేపడతాయి. ఇది కేవలం వాణిజ్య పరమైన లాభాలకే కాకుండా, రాబోయే తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించడానికి దోహదపడుతుంది.

**ఔషధ రంగం –ఆరోగ్య సంరక్షణలో నూతన ఒరవడి:** భారతదేశం ప్రపంచానికే ఔషధశాల (ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్) గా పేరుగాంచింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ జనరిక్ మందులకు యూరోపియన్ మార్కెట్లలో ఉన్న కఠినమైన నిబంధనలు సడలించబడతాయి. దీనివల్ల తక్కువ ధరకే నాణ్యమైన భారతీయ మందులు ఐరోపా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి, ఇది మన దేశ ఫార్మా కంపెనీల ఆదాయాన్ని రెట్టింపు చేస్తుంది.ఔషధాల తయారీతో పాటు, వైద్య పరికరాల రంగంలో కూడా భారత్ మరియు ఐరోపా దేశాల మధ్య సహకారం పెరుగుతుంది. అత్యాధునిక రోబోటిక్ సర్జరీ పరికరాలు మరియు రోగ నిర్ధారణ యంత్రాలను భారత్‌లోనే తయారు చేసేందుకు ఐరోపా కంపెనీలు ముందుకు వస్తున్నాయి. దీనివల్ల భారతీయ రోగులకు అత్యాధునిక వైద్యం తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.ఆరోగ్య రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఉమ్మడి నిధుల ఏర్పాటు కూడా ఈ ఒప్పందంలో భాగం కానుంది. కొత్త వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ల తయారీలో మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పరిశోధనలో ఇరు దేశాల శాస్త్రవేత్తలు కలిసి పనిచేస్తారు. ఇది ప్రపంచ ఆరోగ్య భద్రతలో భారత్ మరియు ఐరోపా దేశాల పాత్రను మరింత కీలకం చేస్తుంది.

**వ్యవసాయం –ఆహార భద్రత:** వ్యవసాయ రంగంలో భారత్ మరియు ఐరోపా మధ్య ఉన్న అడ్డంకులను తొలగించడం ఈ ఒప్పందంలో ఒక సవాలుతో కూడిన అంశం. భారతీయ రైతులు పండించే మామిడి పండ్లు, బాస్మతీ బియ్యం మరియు మసాలా దినుసులకు యూరోపియన్ దేశాల్లో భౌగోళిక గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల మన రైతులకు అంతర్జాతీయ మార్కెట్లో గిట్టుబాటు ధర లభిస్తుంది.అదే సమయంలో, యూరోపియన్ దేశాల నుండి అత్యాధునిక వ్యవసాయ యంత్రాలు మరియు ఆహార శుద్ధి సాంకేతికత భారత్‌కు అందుబాటులోకి వస్తుంది. పంట కోతల తర్వాత జరిగే నష్టాలను తగ్గించడానికి మరియు ఆహార పదార్థాల నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా దేశ ఆహార భద్రతను నిర్ధారిస్తుంది.సేంద్రీయ వ్యవసాయం మరియు సుస్థిర పద్ధతుల్లో సాగు చేసే రైతులకు యూరోపియన్ మార్కెట్లలో ప్రత్యేక ప్రాధాన్యత లభించనుంది. దీనికోసం ప్రత్యేక ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేస్తారు. దీనివల్ల భారతీయ సేంద్రీయ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంటాయి.

**చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్:** ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ తమ సరఫరా గొలుసుల కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, యూరోపియన్ యూనియన్ భారత్‌ను ఒక నమ్మకమైన మరియు సురక్షితమైన భాగస్వామిగా గుర్తిస్తోంది. ఈ ఒప్పందం కుదిరితే, ఐరోపా కంపెనీలు తమ తయారీ కేంద్రాలను చైనా నుండి భారత్‌కు మార్చడం వేగవంతం అవుతుంది.ముఖ్యంగా సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు టెలికాం పరికరాల తయారీలో భారత్ కీలక కేంద్రంగా మారనుంది. యూరోపియన్ సాంకేతిక పరిజ్ఞానం మరియు భారతీయ శ్రామిక శక్తి కలిస్తే, ప్రపంచ మార్కెట్లకు అవసరమైన వస్తువులను అత్యున్నత ప్రమాణాలతో భారత్‌లోనే తయారు చేయవచ్చు. ఇది మన దేశ ఎగుమతుల లోటును తగ్గించడమే కాకుండా, పారిశ్రామిక వృద్ధికి బాటలు వేస్తుంది.దీనితో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో కూడా ఐరోపా దేశాలు భారత్‌కు సహకరిస్తాయి. గ్రీన్ కారిడార్లు, స్మార్ట్ సిటీలు మరియు అత్యాధునిక రైల్వే నెట్‌వర్క్‌ల నిర్మాణంలో యూరోపియన్ పెట్టుబడులు మరియు ఇంజనీరింగ్ నైపుణ్యం తోడవుతాయి. ఇది దేశం అంతటా వేగవంతమైన రవాణా మరియు వాణిజ్యానికి వీలు కల్పిస్తుంది.

మొత్తం మీద చెప్పాలంటే, జనవరి 27న జరగబోయే ఈ చారిత్రాత్మక ఇండియా–ఈయూ శిఖరాగ్ర సమావేశం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక శక్తివంతమైన మలుపు కానుంది. అన్ని ఒప్పందాలకు తల్లి వంటిదిగా అభివర్ణించబడుతున్న ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా కేవలం సుంకాలు తగ్గడమే కాకుండా, రక్షణ, ఇంధనం, ఔషధ మరియు డిజిటల్ రంగాలలో సరికొత్త పెట్టుబడులకు తలుపులు తెరుచుకోనున్నాయి. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను ప్రపంచ సరఫరా వ్యవస్థలో అగ్రగామిగా నిలబెట్టడం నుంచి, మన దేశ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం వరకు ఈ ఒప్పందం బహుముఖ ప్రయోజనాలను చేకూరుస్తుంది. రెండు దశాబ్దాల నిరీక్షణ తర్వాత సాకారం కాబోతున్న ఈ భాగస్వామ్యం, భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే కాకుండా, రాబోయే దశాబ్దాలలో ప్రపంచ ఆర్థిక క్రమాన్ని శాసించే స్థాయికి చేరుకోవడానికి బలమైన పునాది వేస్తుంది.

# పతంగి గల్లంతు.. కమలంపై హస్తం పంజా!

ఫిరోజ్ ఖాన్,
9640466464

ఆదిలాబాద్ నుంచి భైంసా దాకా ఇప్పుడు రాజకీయ సెగలు పెరుగుతున్నాయి. గత పదేళ్లుగా మునిసిపల్ పీఠాలపై ఆధిపత్యం చలాయించిన రాజకీయ జెండాలు ఇప్పుడు రెపరెపలాడటం మానేసి, ఆత్మరక్షణలో పడిన పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు కాషాయ దళం తన రాజకీయ దూకుడును పెంచుతుంటే, మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ రంగప్రవేశంతో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రత్యేక పాలనలో కొనసాగుతున్న మునిసిపాలిటీల్లో ఇప్పుడు ఎన్నికల యుద్ధ వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఓట్ల వేట మాత్రమే కాదు ఇది అస్తిత్వ పోరాటం. బీఆర్ఎస్ కోటలకు బీటలు వారుతుండగా, ఎంఐఎం పతంగి గాలిలో కలిసిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

**డాక్టర్ నరేష్ జాదవ్ మార్క్ పాలిటిక్స్:** ఆదిలాబాద్ పట్టణ రాజకీయాలు ఇప్పుడు ఒక అగ్నిపర్వతంలా మారాయి. 2014లో బీఆర్ఎస్ సుమారు 41 శాతం ఓట్లతో ఇక్కడ తిరుగులేని శక్తిగా ఉండేది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీ 36 శాతం పైగా ఓట్లతో తన ఉనికిని బలంగా చాటుకుంది. పాయల్ శంకర్ గెలుపుతో బీజేపీ ధీమాగా ఉన్నప్పటికీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నరేష్ జాదవ్ బాధ్యతలు స్వీకరించాక కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. రాజకీయ వర్గాల అంచనాల ప్రకారం, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ఓటు శాతం 25 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పట్టణంలోని సివిల్ సొసైటీ "ప్రత్యేక పాలన" నుంచి విముక్తి కోరుతోంది. నరేష్ జాదవ్ తన చాణక్య వ్యూహాలతో బీఆర్ఎస్ కేడర్‌లో చీలిక తీసుకువచ్చి, ఆదిలాబాద్ గడ్డపై హస్తం జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**మహేశ్వర్ రెడ్డి కోటలో మారుతున్న సమీకరణాలు:** నిర్మల్ మునిసిపాలిటీ ఒకప్పుడు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాజకీయ ప్రభావానికి కేంద్రంగా ఉండేది. అయితే 2023లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరపున సుమారు 54 శాతం ఓట్లతో విజయం సాధించి రాజకీయ గాలిని తనవైపు తిప్పుకున్నారు. ప్రస్తుతం నిర్మల్ పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక పాలనపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్‌కు చెందిన దాదాపు 30 శాతం ఓటు బ్యాంకు ఇప్పుడు ఏ వైపు మొగ్గుతుందన్నదే కీలక అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ప్రచారంతో నిర్మల్‌ను తనవైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ఉంది. బీజేపీ తన పట్టును నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం సామాజిక సమీకరణాలతో కమలం కోటలో చీలిక తెచ్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇక్కడ పోరు ఇప్పుడు నేరుగా హస్తం కమలం మధ్యనే సాగనుంది.

**పతంగి దారం కట్ భైంసా రాజకీయాలు:** భైంసా మునిసిపాలిటీలో గతంలో ఎంఐఎం ఏకపక్షంగా గెలుస్తూ వచ్చినప్పటికీ, మధ్యకాలంలో బీజేపీ పాలన కొనసాగడం ఇక్కడి రాజకీయ వైవిధ్యానికి నిదర్శనంగా నిలిచింది. 2020 ఎన్నికల్లో ఎంఐఎం సుమారు 42 శాతం ఓట్లు సాధించగా, బీజేపీ 38 శాతం ఓట్లతో మునిసిపల్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ప్రస్తుతం మైనారిటీ ఓటర్లలో అభివృద్ధి కేంద్రంగా ఉన్న రాజకీయ ఆలోచన బలపడుతున్నట్లు కనిపిస్తోంది. భావోద్వేగ రాజకీయాలకు పరిమితమైన పార్టీలు ప్రభావం కోల్పోతున్నాయన్న అభిప్రాయం క్షేత్రస్థాయిలో వినిపిస్తోంది. భైంసాలో



మతపరమైన ధ్రువీకరణను అడ్డుకుంటూ, సెక్యులర్ ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్ళుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. దీనివల్ల ఎంఐఎం ప్రభావం తగ్గడమే కాకుండా, బీజేపీకి లభించే ఏకపక్ష ఓట్లలోనూ చీలిక వస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మారుతున్న ఓట్ల సమీకరణాలు:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకప్పుడు సుమారు 44 శాతం ఆధిపత్యం చలాయించిన బీఆర్ఎస్ గ్రాఫ్ ఇప్పుడు 20 శాతం లోపుకు తగ్గినట్లు రాజకీయ అంచనాలు సూచిస్తున్నాయి. ఈ ఓట్ల బదలాయింపే రాబోయే మునిసిపల్ ఫలితాలను నిర్ణయించే కీలక అంశంగా మారుతోంది. బీజేపీ పట్టణ ప్రాంతాల్లో తన ఓటు బ్యాంకును 35 శాతం స్థాయిలో నిలబెట్టుకున్నప్పటికీ, కాంగ్రెస్ మాత్రం అనూహ్యంగా 15 శాతం నుంచి 40 శాతం వరకు ఎదుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్‌లో నరేష్ జాదవ్ ప్రభావం, నిర్మల్ మరియు భైంసాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతోంది. మైనారిటీ ఓట్లు ఎంఐఎం నుంచి చీలి కాంగ్రెస్ వైపు రావడం, బీసీ, ఎస్సీ వర్గాల మద్దతు పెరగడం మునిసిపల్ రాజకీయాలను పూర్తిగా తారుమారు చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా.

# పుర పీఠం.. సర్వేల వ్యూహం!

(వెంక గారి భూమయ్య 9848559863)

రాష్ట్ర రాజకీయ యవనికపై మరో కీలక ఘట్టానికి తెర లేచింది. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ ఎన్నికల కోలాహలం ముగిసిందో లేదో, అప్పుడే పట్టణ ప్రాంతాల్లో పుర పోరుకు నగారా మోగింది. ఫిబ్రవరి మొదటి వారంలో మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. తాజాగా 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇది కేవలం స్థానిక సంస్థల ఎన్నిక మాత్రమే కాదు; అధికార కాంగ్రెస్‌కు ఇదొక ప్రజాభిప్రాయ సేకరణ అయితే, ప్రతిపక్ష బీఆర్ఎస్ మరియు బీజేపీలకు ఇది తమ ఉనికిని చాటుకునే పోరాటం. గత కొంతకాలంగా రాష్ట్రంలోని మెజారిటీ మున్సిపాలిటీలు ప్రజా ప్రతినిధులు లేక, ప్రత్యేక అధికారుల పాలనలో మగ్గిపోతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో నియమించిన పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం పట్టణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో, రేవంత్ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి, కేంద్రం నుంచి అందాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాబట్టి పట్టణాలను అభివృద్ధి పథంలో నడిపించాలని భావిస్తోంది. ఇప్పటికే 52.42 లక్షల మంది ఓటర్లతో కూడిన తుది జాబితా సిద్ధమైంది. గ్రీన్ సిగ్నల్ రాగానే ప్రక్రియ వేగవంతం కానుంది.

**రిజర్వేషన్ల లెక్కలు – సామాజిక సమీకరణాలు**ప్రభుత్వం ప్రకటించిన తాజా రిజర్వేషన్ల ప్రకారం, పట్టణ స్థానిక సంస్థల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు. 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 38 స్థానాలు (31.4%), ఎస్సీలకు 17, ఎస్టీలకు 5 స్థానాలు కేటాయించారు. మిగిలిన 61 స్థానాల్లో 31 మహిళలకు (జనరల్), 30 జనరల్ విభాగాలకు కేటాయించారు. అలాగే 10 ప్రధాన కార్పొరేషన్లలో మేయర్ పదవుల విషయంలో.. ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కటి, బీసీలకు 3 స్థానాలు దక్కాయి. విశేషమేమిటంటే, రిజర్వేషన్లలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ 4 మేయర్ స్థానాలను వారికి కేటాయించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడం ఈ ఎన్నికల ప్రత్యేకత. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావహుల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. తమకు అనుకూలమైన వార్డులు రిజర్వ్ అవ్వని నేతలు ఇప్పుడు తమ కుటుంబ సభ్యులను లేదా అనుచరులను రంగంలోకి దించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**వైజ్ఞానిక సర్వేలు – గెలుపు గుర్రాల వేట :** మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడూ ఆర్థికంగా, సామాజికంగా భారీ ఎత్తుగడలతో కూడుకున్నవి. అందుకే ఈసారి పార్టీలు కేవలం గత విధేయతకే పరిమితం కాకుండా, అభ్యర్థి యొక్క విన్–బిలిటీ (గెలిచే అవకాశం)ను ప్రధానంగా చూస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ప్రైవేట్ ఏజెన్సీలతో క్షేత్రస్థాయి సర్వేలు చేయిస్తోంది. ఏ వార్డులో ఏ సామాజిక వర్గం బలంగా ఉంది, ఏ నాయకుడికి ప్రజల్లో ఆదరణ ఉందో తెలుసుకోవడమే ఈ సర్వేల ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో బీఆర్ఎస్ కూడా ప్రతి వార్డులోనూ తనకున్న పాత క్యాడర్ ని బలోపేతం చేసుకుంటూ, కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజల్లో ఉన్న అసహనాన్ని అధిగమించాలని చూస్తోంది. అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక బలం, సామాజిక సమీకరణాలు ప్రధాన భూమిక పోషించనున్నాయి. ముఖ్యమంత్రి మంత్రులకు, ఎమ్మెల్యేలకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు.

**రెబల్స్ బెడద – పార్టీలకు శిరోవేదన :** రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ల కోసం ఆశావహుల సందడి మొదలైంది. అయితే గెలిచే వారికే టికెట్లు అని ప్రభుత్వం కరాఖండిగా చెబుతుండటంతో, చాలా మంది సీనియర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో సొంత పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన రెబల్స్ వల్ల నష్టం వాటిల్లిన ఉదాహరణలు ఉన్నాయి. ఈసారి అటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లా ఇన్–చార్జ్ మంత్రులకు ముఖ్యమంత్రి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. అసమ్మతి నాయకులను బుజ్జగించడం, ఒకవేళ వారు తిరుగుబాటు చేస్తే వారిపై తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే పార్టీలు ఒక అవగాహనకు వచ్చాయి. అయినప్పటికీ, తమకు అన్యాయం జరిగిందని భావించే నేతలు స్వతంత్రులుగా బరిలోకి దిగితే ఓట్ల చీలిక ఎవరికి లాభం చేకూరుస్తుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చ.

**పట్టణ ఓటరు – అభివృద్ధి వర్సెస్ సంక్షేమం:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, పట్టణ ప్రాంతాల్లో అమలు తీరు ఈ ఎన్నికల్లో చర్చనీయాంశం కానున్నాయి. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా, కొత్తగా ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులు ఓటర్ల తీర్పును ప్రభావితం చేస్తాయి. ఇటు బీఆర్ఎస్ కూడా గత తొమ్మిదిన్నరేళ్లలో తాము చేసిన పట్టణ అభివృద్ధిని, ఫ్లై ఓవర్లు, ఐటీ కారిడార్ల విస్తరణను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. పట్టణ ఓటరు నాడి ఎప్పుడూ విభిన్నంగా ఉంటుంది. మహిళా ఓటర్లు పురుషుల కంటే అధికంగా ఉండటంతో (మహిళలు: 26.80 లక్షలు, పురుషులు: 25.62 లక్షలు), పథకాల లబ్ధి పొందిన మహిళా ఓటర్లే గెలుపోటములను శాసించే అవకాశం ఉంది.

**రాజకీయ ప్రకంపనలు ఖాయం! :** చివరగా, రాబోయే మున్సిపల్ ఎన్నికలు ఎటు తిరిగి ఎటు వెళ్తాయో అర్థం కాని ఒక అనిశ్చిత పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంది. పార్టీల సర్వేలు ఒక నాయకుడికి అనుకూలంగా ఫలితాలు చూపిస్తుంటే, క్షేత్రస్థాయిలో ప్రజలు మాత్రం మా సమస్యలు ఎవరు తీరిస్తే వారికే ఓటు అని స్పష్టం చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్న అధిష్ఠానాలకు, టికెట్ ఆశిస్తున్న రెబల్స్ భయం నిద్ర లేకుండా చేస్తోంది. మంత్రులు తమ అనుచరులను గెలిపించుకోవాలని పావులు కదుపుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం సర్వేల ఆధారంగానే బి–ఫారమ్ లు ఇస్తానని సంకేతాలిస్తున్నారు.

# బిజినెస్

## బ్లాక్‌బస్టర్ సేల్‌ను ప్రారంభించిన క్రోమా




దేశంలో ఎక్కువమంది అభిమానించే ఓమ్ని-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన క్రోమా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ రిపబ్లిక్ డే సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్‌లు, పెద్ద గృహోపకరణాలు మరియు ఆడియో ఉత్పత్తులతో సహా ప్రముఖ బ్రాండ్‌లపై విస్తృత శ్రేణిలో బ్లాక్‌బస్టర్డీల్స్‌ను అందిస్తోంది. ఈ సేల్ ఇప్పుడు అన్ని క్రోమా స్టోర్‌లలో ప్రారంభమైంది. జనవరి 26వ తేదీ వరకు ఇది కొనసాగుతుంది.క్రోమా స్టోర్‌లలో షాపింగ్ చేసే కస్టమర్‌లు బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, విద్యార్థుల కోసం ప్రత్యేక ధరలు మరియు సులభమైన ఈఎంఐ అవకాశాలను పొందవచ్చు, ఇది ఈ సంవత్సరం అత్యంత విలువైన ఎలక్ట్రానిక్స్ సేల్స్‌లో ఒకటిగా నిలుస్తుంది.

ప్రకటించిన అన్ని ధరలు మరియు ఆఫర్‌లు బ్రాండ్, మోడల్, స్టోర్, రోజు, నగరం మరియు లభ్యతను బట్టి మారుతూ ఉంటాయి మరియు వర్తించే బ్యాంక్ లేదా ఫైనాన్స్ భాగస్వామి నిబంధనలకు లోబడి ఉంటాయి. అదనంగా, హెచ్‌డిఎఫ్‌సి టాటా న్యూ కార్డ్ ఉన్న కస్టమర్‌లు ఎంపిక చేసిన యాపిల్ ఉత్పత్తులపై 10% వరకు ఆదా చేసుకోవచ్చు, స్మార్ట్‌ఫోన్ శ్రేణిలో భాగంగా, ఈ సీజన్‌లో యాపిల్ పరికరాలపై కొన్ని ఆకర్షణీయమైన ధరల ప్రయోజనాలు లభిస్తున్నాయి.

## మొబిలిటీ రంగానికి ఎన్‌బీబీఎల్ తోడ్పాటు

Bharat Connect
NBBL
NPCI Bharat BillPay Ltd.

ముంబై: భారత్ కనెక్ట్‌లో 'ఈవీ రీచార్జ్' కేటగిరీ ద్వారా, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనుబంధ సంస్థ ఎన్‌పిసిఐ భారత్ బిల్‌పే లిమిటెడ్ , వేగంగా వృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహన వ్యవస్థ కోసం ఉద్దేశించిన డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్‌ను మరింత పటిష్టం చేసింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 సందర్భంగా ఆవిష్కరించిన ఈ కొత్త కేటగిరీ అనేది ఎలక్ట్రిక్ వాహనదారులు భారత్ కనెక్ట్-ఆధారిత టచ్‌పాయింట్ల ద్వారా తమ ఈవీ వాలెట్లను టాప్ అప్ చేసుకునేందుకు తోడ్పడుతుంది.

విద్యుత్ శాఖ 2025 ఆగస్టు నాటికి దేశవ్యాప్తంగా 29,277 పబ్లిక్ ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. "ఎలక్ట్రిక్ మొబిలిటీ అనేది భారతదేశపు రవాణా విభాగానికి కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈవీ వాలెట్ రీచార్జిల కోసం విశ్వసనీయమైన సొల్యూషన్ అవసరం ఎంతగానో ఉంది. దీన్ని పరిష్కరించేందుకే మేము భారత్ కనెక్ట్ యొక్క పటిష్టమైన, విస్తృతమైన బిల్లర్ నెట్‌వర్క్‌లో ఈ సర్వీసును సమగ్రపర్చాం. దేశవ్యాప్తంగా ఈవీ యూజర్లకు ఏకీకృతమైన, మెరుగైన అనుభూతిని అందించేందుకు ఇది తోడ్పడుతుంది. 'ఈవీ రీచార్జ్' కేటగిరీ అనేది విస్తరించతగిన విధంగా, సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దబడింది. భారత్‌లో పెరుగుతున్న ఈవీల వినియోగానికి తగ్గట్లుగా మరింతగా విస్తరిస్తుంది"అని ఎన్‌బీబీఎల్ ఎండీ ఊసీఈవోవీం.నూపుర్ చతుర్వేది తెలిపారు.

## పెరుగుతున్న ఆరోగ్య బీమా పథకాలు




దేశంలో ఆర్థిక భద్రతకు ఆరోగ్య బీమా ఒక ముఖ్యమైన స్తంభంగా మారింది, ఇది వ్యక్తులు మరియు కుటుంబాలు దీర్ఘకాలిక పొదుపులను కాపాడుకుంటూ పెరుగుతున్న వైద్య ఖర్చులను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఆరోగ్య సంరక్షణ ప్రణాళిక మరియు ఆర్థిక రక్షణ గురించి అవగాహన పెరుగుతున్న కొద్దీ, భీమాను విచక్షణా వ్యయంగా కాకుండా ఊహించని వైద్య అత్యవసర పరిస్థితులకు వ్యతిరేకంగా అవసరమైన రక్షణగా చూస్తున్నారు.

అదే సమయంలో, ఆరోగ్య బీమా ప్రకృతి దృశ్యం అభివృద్ధి చెందుతోంది. ఈ పరిణామం పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం, ఎక్కువ ఆయుర్దాయం, జీవనశైలి సంబంధిత పరిస్థితుల సంభవం మరియు నివారణ ఆరోగ్య సంరక్షణపై పెరిగిన దృష్టి వంటి అనేక అంశాల ద్వారా నడపబడుతోంది. భీమా వ్యాప్తిని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ కార్యక్రమాలు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలో భాగంగా తగినంత మరియు సంబంధిత ఆరోగ్య కవర్ యొక్క ప్రాముఖ్యతను మరింత బలోపేతం చేశాయి.

ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌లో, కస్టమర్‌లకు ఎక్కువ ఎంపిక ఇవ్వడం మరియు ఆరోగ్య బీమా స్థిరమైన, వన్-టైమ్ కొనుగోలుగా మిగిలిపోకుండా, వివిధ జీవిత దశలలో వారి అవసరాలతో అభివృద్ధి చెందుతుందని నిర్ధారించడంపై ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. భారతదేశం తన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూనే, అనుకూలీకరించదగిన ఆరోగ్య బీమా సహజ పురోగతిగా ఉద్భవించింది, ఇది దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత మరియు ఆర్థిక స్థితిస్థాపకతకు మద్దతు ఇస్తూనే కవరేజ్ నిర్ణయాలలో వినియోగదారులను కేంద్రంగా ఉంచుతుంది.

## ఏంజెల్ వన్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు

AngelOne®

ముంబై: ఏంజెల్ వన్ లిమిటెడ్ సంస్థ 2025 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి అన్-ఆడిటెడ్ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వ్యాపార పనితీరు రెండో త్రైమాసికం 26లో రూ. 12,042 మిలియన్లతో పోలిస్తే'26 మూడో త్రైమాసికం లో రూ. 13,377 మిలియన్లు,ఇశీు ప్రాతిపదికన 11.1% వృద్ధి చెందింది. "టెక్నాలజీని పటిష్టపర్చుకుని, ప్రతిభావంతులను పెంచుకుని, కొత్త వ్యాపార విభాగాలను విస్తరించి, అందరికన్నా ముందుగా పెట్టుబడి అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా సుస్థిరమైన విలువను సాధించవచ్చని ఏంజెల్ వన్ విశ్వసిస్తుంది.

వెల్త్, అసెట్ మేనేజ్‌మెంట్ మరియు క్రెడిట్‌వ్యాప్తంగా మా పెట్టుబడులు ఇప్పుడు మా పనితీరులో ప్రతిఫలిస్తున్నాయి. ఆయా కార్యకలాపాలను మేము మరింతగా విస్తరిస్తున్నాం. టెక్నాలజీ, ఏఐ అనేవి వృద్ధి మరియు సమర్థతకు కీలక చోదకాలుగా కొనసాగుతున్నాయి. ఈ క్వార్టర్‌లో మేము మా అంతర్గత డేటా అనలిస్ట్ ఏజెంటు బీటా వెర్షన్‌ని ఆవిష్కరించాం.

నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి పట్టే సమయాన్ని తగ్గించేలా, ఉత్పాదకతను పెంచేలా, అందరికన్నా ముందుండేలా తోడ్పడేందుకు మా డెవలప్‌మెంట్ లైఫ్‌సైకిల్ వ్యాప్తంగా ఏజెంటిక్ ఏఐని వినియోగించడం మొదలుపెట్టాం. పటిష్టమైన మూలాలు, దీర్ఘకాలికంగా విలువను సృష్టించేలా స్పష్టమైన బాట దన్నుతో ఏఐ నేటివ్, ఫుల్ స్టాక్ ఫైనాన్షియల్ సేవల ప్లాట్‌ఫాంను రూపొందించడంపై మేము ప్రధానంగా దృష్టి పెడుతున్నాం" అని గ్రూప్ సీఈవోఅంబరీష్ కెంఘె తెలిపారు.

## మూడు రోజుల నష్టాలకు బ్రేక్.. రాణించిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ఈయూపై విధించిన టారిఫ్‌లపై ట్రంప్ వెనక్కి తగ్గడం, భారత్‌తో త్వరలో అద్భుతమైన ట్రేడ్ డీల్ ఉండబోతోందంటూ దావోస్ వేదికగా ఆయన చేసిన ప్రకటన మార్కెట్‌లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు లాభాలతో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 82,459.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,909.63) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,783.18 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 397.74 పాయింట్ల లాభంతో 82,307.37 వద్ద ముగిసింది. నిఫ్టీ 132.40 పాయింట్ల లాభంతో 25,289.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠాల నుంచి కాస్త కోలుకుని 91.62గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నెల్, టైటాన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.55 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4824 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

దేశీయ మార్కెట్లకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన పాజిటివ్ సంకేతాలు బలాన్నిచ్చాయి. అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియడం, ఆసియా మార్కెట్లలో కూడా కొనుగోళ్ల మూడ్ కనిపించడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది. ముఖ్యంగా గ్లోబల్ ట్రేడ్‌పై ఉన్న అనిశ్చితి కొంత మేర తగ్గడంతో రిస్క్ తీసుకునే ధోరణి పెరిగిందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బ్యాంకింగ్, మెటల్, డిఫెన్స్ రంగాలకు చెందిన షేర్లలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ప్రభుత్వ వ్యయాలు పెరిగే అవకాశాలపై అంచనాలు బీఈఎల్, అదానీ పోర్ట్స్ వంటి స్టాక్స్‌కు మద్దతుగా నిలిచాయి. మరోవైపు ఐటీ రంగంలో మాత్రం మిశ్రమ స్పందన కనిపించింది. విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ప్రవాహంపై ఇంకా స్పష్టత లేకపోవడంతో కొన్ని బ్లూచిప్ షేర్లపై ఒత్తిడి కొనసాగింది.

ముందుకెళ్లే రోజుల్లో ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లపై సంకేతాలు మార్కెట్ దిశను నిర్ణయించనున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. అలాగే రూపాయి కదలికలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో మార్పులు కూడా సూచీలపై ప్రభావం చూపే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్టాక్ స్పెసిఫిక్ దృష్టితో ఇన్వెస్ట్మెంట్లు చేయడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

## హైదరాబాద్ జల భద్రతకు సమగ్ర వర్షపు నీటి వ్యూహం




హైదరాబాద్ నగరంలో జల భద్రతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారత హరిత భవన మండలి మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కలిసి ఒక కీలక భాగస్వామ్య సమావేశాన్ని నిర్వహించాయి. నగరీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వాతావరణ మార్పులు మరియు తీవ్రమైన వర్షపాతం కారణంగా ఏర్పడుతున్న సవాళ్లను ఎదుర్కొనే దిశగా ఈ చర్చలు సాగాయి. ముఖ్యంగా వర్షపు నీటి నిర్వహణ, మురుగు నీటి విడుదల వ్యవస్థలు సమగ్రంగా ఎలా పనిచేయాలన్నదానిపై దృష్టి సారించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు, పట్టణ మౌలిక సదుపాయ నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, నిర్మాణ రంగ భాగస్వాములు పాల్గొని అనుభవాలు పంచుకున్నారు. నగరంలోకి నీరు ఎలా ప్రవేశిస్తోంది, ఎలా ప్రవహిస్తోంది, ఎలా బయటకు వెళ్తోంది అనే అంశాలను సమగ్రంగా విశ్లేషించి, వరదల నివారణకు సమన్వయ చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. కేంద్రీకృత వ్యవస్థలతో పాటు వికేంద్రీకృత నీటి నిర్వహణ విధానాలు కీలకమని చర్చల్లో వెల్లడైంది.

చర్చల సందర్భంగా నదుల పునరుజ్జీవనం, వర్షపు నీటి సంగ్రహణ, భూగర్భ జలాల సంరక్షణ, మురుగు నీటి శుద్ధి కేంద్రాల వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు వచ్చాయి. నివాస సంఘాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలతో ప్రభుత్వ భాగస్వామ్యం పెరగాల్సిన అవసరాన్ని పలువురు వక్తలు ప్రస్తావించారు. మూలస్థాయిలో కాలుష్య నియంత్రణ, నీటి పునర్వినియోగం నగర భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు.

ఈ భాగస్వామ్య సమావేశం ద్వారా వచ్చిన సూచనలు భవిష్యత్తు విధానాల రూపకల్పనకు మార్గనిర్దేశం చేయనున్నాయి. వాతావరణానికి అనుగుణంగా స్పందించే పట్టణ ప్రణాళిక, ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా హైదరాబాద్‌ను జల భద్రత కలిగిన, వరదలకు తట్టుకునే నగరంగా తీర్చిదిద్దడమే ఈ ప్రయత్నాల లక్ష్యంగా ఉంది.

## టాటా ప్లే బింజ్‌లో సూక్ష్మ నాటకాల కొత్త ప్రపంచం




టాటా ప్లే బింజ్ మొబైల్ వినియోగదారుల వినోద అవసరాలను దృష్టిలో ఉంచుకొని సూక్ష్మ నాటకాల కోసం ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. ఈ విభాగం చిన్న సమయాల్లో ఆసక్తికరమైన కథలను ఆస్వాదించేలా రూపొందించబడింది. అదనపు చందా లేకుండా ప్రస్తుత సభ్యులందరికీ ఇది అందుబాటులో ఉండటం విశేషం. వివిధ సృష్టికర్తల కథలను ఒకే వేదికపై అందించడం దీని ముఖ్య లక్ష్యం.

ఈ సూక్ష్మ నాటకాలు నిలువు రూపంలో మొబైల్‌కు అనుకూలంగా రూపొందించబడ్డాయి. ప్రయాణాలు, ఎదురుచూపులు, చిన్న విరామాల సమయంలో వీటిని సులభంగా వీక్షించవచ్చు. ప్రారంభ దశలోనే విభిన్న కథా ప్రక్రియలకు చెందిన అనేక నాటకాలు అందుబాటులోకి వచ్చాయి. కాలక్రమంలో మరిన్ని భాగస్వాములు చేరనుండటంతో కథల వైవిధ్యం మరింత పెరగనుంది.

సులభంగా స్క్రోల్ చేసుకునే విధానం, ఆటోమేటిక్‌గా తదుపరి కథకు వెళ్లే సౌకర్యం వీక్షణ అనుభూతిని మరింత సౌకర్యవంతంగా మారుస్తుంది. ఒకే అనువర్తనంలోనే ఈ విభాగం ప్రత్యేకంగా కనిపించేలా అమర్చారు. అనేక భాషలలో కథలు అందుబాటులో ఉండటం వల్ల విభిన్న ప్రాంతాల ప్రేక్షకులను ఇది ఆకర్షిస్తోంది.

ఈ కొత్త విభాగం ద్వారా టాటా ప్లే బింజ్ భారతదేశంలో ప్రముఖ వినోద సమాహార వేదికగా తన స్థానాన్ని మరింత బలపరుచుకుంది. దీర్ఘ కథలతో పాటు చిన్న కథల వినోదాన్ని కూడా ఒకే చోట అందించడం ద్వారా రోజువారీ వీక్షణ ఆసక్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మారుతున్న ప్రేక్షకుల అలవాట్లకు అనుగుణంగా రూపొందిన ఈ ప్రయత్నం భవిష్యత్తు వినోదానికి దిశానిర్దేశం చేస్తోంది.

## హౌసింగ్ డాట్ కామ్ రెండో స్థాయి నగర విస్తరణ



భారతదేశంలోని నివాస ఆస్తి మార్కెట్‌లో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ హౌసింగ్ డాట్ కామ్ దేశవ్యాప్తంగా రెండో స్థాయి నగరాల్లో కార్యకలాపాలను విస్తరించింది. ఈ క్రమంలో విజయవాడతో పాటు పదిహేను వేగంగా ఎదుగుతున్న నగరాల్లో సేవలు ప్రారంభించింది. మహానగరాల వెలుపల ఉన్న గృహ కొనుగోలుదారులకు డిజిటల్ ఆధారిత, క్రమబద్ధమైన ఆస్తి అన్వేషణను అందించడమే ఈ విస్తరణ ప్రధాన ఉద్దేశ్యం.

కొత్తగా చేరిన నగరాల్లో స్థానిక అవసరాలకు అనుగుణమైన ఆస్తి శోధన, ధృవీకరించిన జాబితాలు, సమాచార ఆధారిత సూచనలు అందుబాటులోకి రానున్నాయి.

తక్కువ ధరలు, మౌలిక వసతుల అభివృద్ధి, రవాణా అనుసంధానం మెరుగుపడటం వంటి కారణాలతో ఈ నగరాలు నివాస అవసరాలకు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. అదే సమయంలో, చిన్న నగరాల ప్రజలు కూడా ఆన్‌లైన్ వేదికల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

ఈ విస్తరణ ద్వారా ఇల్లు కొనుగోలు, అమ్మకం, అద్దె ప్రక్రియలను సులభతరం చేయాలనే సంస్థ లక్ష్యం స్పష్టమవుతోంది. స్థానిక నిర్మాణదారులు, మధ్యవర్తులు, గృహ యజమానులతో కలిసి పారదర్శకమైన డిజిటల్ మార్కెట్‌ను నిర్మించనున్నారు. స్థానిక మార్కెట్ వాస్తవాలను ప్రతిబింబిస్తూనే, నాణ్యతా ప్రమాణాలను పాటించే విధానాన్ని అమలు చేయనున్నారు.

రాబోయే దశలో గృహ రంగ వృద్ధి మహానగరాలకు మాత్రమే పరిమితం కాదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. రెండో స్థాయి నగరాల గృహ కొనుగోలుదారులకు నమ్మకం, సౌలభ్యం, విస్తృత ఎంపికలు అందించడం ద్వారా సమగ్ర డిజిటల్ ఆస్తి వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపారు. సాంకేతికత, సమాచార వేదికలు, మార్కెట్ విస్తరణపై నిరంతర పెట్టుబడులతో ఈ దిశగా సంస్థ ముందుకుసాగుతోంది.

## పిఆర్‌సిఎఐ ఎఐపిఆర్ 2026 యువ ప్రతిభలకు గుర్తింపు

AIPR

భారత ప్రచార పరిశ్రమలో ఉన్న ప్రతిభవంతులైన యువ మరియు మధ్యస్థ వృత్తిపరులకు తమ ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్‌ను మళ్లీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం సృజనాత్మకత, వ్యూహాత్మకత మరియు నైతిక విలువలను పరీక్షిస్తూ, అగ్రగామి ప్రతిభను గుర్తించి పరిశ్రమలో ప్రామాణికతను ఏర్పరుస్తుంది. 2026 స్ప్రింగ్ బ్యాచ్ కోసం దరఖాస్తులు ప్రారంభమయ్యాయి.

ఈ సర్టిఫికేషన్ వృత్తి నైపుణ్యాలను, సమస్య పరిష్కారం, మీడియా అవగాహన, డిజిటల్ పరిజ్ఞానం మరియు కార్పొరేట్ కమ్యూనికేషన్ సామర్థ్యాలను పరీక్షిస్తుంది. పరీక్షలలో రెండు స్థాయిలు ఉన్నాయి.

1-5 సంవత్సరాల అనుభవం ఉన్నవారు మరియు 5-10 సంవత్సరాల అనుభవం ఉన్నవారు. అర్హత సాధించిన అభ్యర్థులు ఆన్‌లైన్ అప్టిట్యూడ్ పరీక్షలో పాల్గొని, తర్వాత ఫైనల్ జ్యూరీ రౌండ్లలో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. ఈ ఏడాది కొత్తగా మణిపాల్ గ్రూప్ యొక్క మెరిట్‌ట్రాక్ తో భాగస్వామ్యం ఏర్పడింది.

దీని ద్వారా అంచనా విధానం మరింత పారదర్శకంగా, ఆబ్జెక్టివ్‌గా, కఠినంగా ఉండేలా మారింది. ఇది వాస్తవ ప్రపంచ పరిస్థితులలో సిద్ధతను అంచనా వేయడానికి సహాయపడుతుంది.

ఎఐపిఆర్ 2026 ద్వారా ప్రొఫెషనల్స్ తమ నైపుణ్యాలను పెంచుకుని పరిశ్రమలో మరింత గుర్తింపు పొందగలుగుతారు.

గత ఆరు సంవత్సరాలలో 68 మంది ప్రతిభావంతులను ఎఐపిఆర్ ద్వారా అంగీకరించడం జరిగింది, ఇది పరిశ్రమలో ఉన్న అత్యుత్తమ ప్రతిభను గుర్తించే నమ్మకమైన ప్రమాణంగా మారింది.

ఈ సర్టిఫికేషన్ ద్వారా యువ మరియు మధ్యస్థ వృత్తిపరులు భవిష్యత్తులో అధిక బాధ్యతలను నిర్వర్తించడానికి సిద్ధంగా ఉంటారు, మరియు పిఆర్ పరిశ్రమలో నాణ్యతను మెరుగుపరుస్తుంది.

## భారత ఇంధన వారోత్సవం 2026 గోవాలో జరగనుంది

IEW
INDIA ENERGY WEEK 2026

భారత ఇంధన వారోత్సవం 2026 జనవరి 27 నుంచి 30 వరకు గోవాలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమం ద్వారా వివిధ దేశాల మంత్రులు, సీఈఓలు, విధాన రూపకర్తలు, ఆర్థిక సంస్థలు మరియు సాంకేతిక నిపుణులు ఒకే వేదికపై కలసి ఇంధన భద్రత, పెట్టుబడులు, కర్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి అంశాలను చర్చించనున్నారు. ఇది 2026లో జరిగే భారతదేశంలోని మొదటి ప్రధాన అంతర్జాతీయ ఇంధన సమావేశం.

కార్యక్రమంలో సుమారు 120 దేశాల నుంచి ప్రతినిధులు, అంతర్జాతీయ వక్తలు, పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు పాల్గొని నాలుగు రోజులపాటు రౌండ్ టేబుల్ సమావేశాలు, సాంకేతిక ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, సామాజిక కార్యక్రమాలు మరియు మీడియా సమావేశాల్లో పాల్గొననున్నారు. గత ఏడాదిలో 68,000 మందికి పైగా సందర్శకులు మరియు 5,400 మంది కాన్ఫరెన్స్ ప్రతినిధులు ఈ వేదికను ఉపయోగించారు.

భారత ఇంధన రంగంలో తీసుకొన్న సంస్కరణలు, చమురు, సహజ వాయు నియంత్రణలు, లీజు విధానాలు, పెట్టుబడిదారుల రక్షణా చర్యలు, క్లీన్ ఎనర్జీ ప్రోత్సాహక కార్యక్రమాలు (ఇథనాల్, హరిత హైడ్రోజన్) ఈ సమావేశంలో ప్రధాన చర్చాంశాలు కావనుండగా, దేశీయ ఇంధన భద్రత, ధరల స్థిరత్వం, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలు కూడా ప్రాధాన్యత పొందాయి.

ప్రభుత్వం, పరిశ్రమ, ఆవిష్కర్తలు మరియు అంతర్జాతీయ భాగస్వాములు ఒకేసారి కలసి వనరుల సమర్థ వినియోగం, గ్రీన్ ఫైనాన్స్, డిజిటల్ మార్పు, శ్రామిక శక్తి అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. మరిన్ని వివరాలకు www.indiaenergyweek.com ను సందర్శించవచ్చు.

ఈ ఏడాది భారత ఇంధన వారోత్సవం 2026లో, క్లీన్ ఎనర్జీ, హరిత హైడ్రోజన్, బయో ఇంధనాలు మరియు తక్కువ కార్బన్ ఆధారిత సాంకేతికతలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

ప్రతిస్పందించే విధానాలు, ఆవిష్కరణలు మరియు పారిశ్రామిక పరిష్కారాలను ప్రదర్శించడం ద్వారా భవిష్యత్తులో ఇంధన రంగంలో స్వచ్ఛ, స్థిరమైన మార్గదర్శకతను అందించడం లక్ష్యంగా ఉంది. ఈ వేదిక పరిశ్రమ, ప్రభుత్వం మరియు విద్యా-సాంకేతిక నిపుణుల మధ్య అనుసంధానాన్ని పెంపొందించడానికి, సమగ్ర, స్థిరమైన ఇంధన విధానాల రూపకల్పనకు దారితీస్తుంది.2050 వరకు ప్రపంచంలో పెరుగుతున్న ఇంధన డిమాండ్‌లో 23 శాతానికి పైగా వాటా భారత్‌కే ఉండనుంది అనే అంచనాలను పరిగణనలోకి తీసుకొని, ఈ వేదిక విధాన నిర్ణేతలను, పారిశ్రామిక నాయకులను, పెట్టుబడిదారులను మరియు సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకు రాబడుతుంది.

## జెనిత్ బ్లాక్ విడుదల చేసిన బ్లెండర్స్ ప్రైడ్




భారతదేశపు ప్రీమియం విస్కీ విభాగంలో బ్లెండర్స్ ప్రైడ్, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదల చేసింది. జెనిత్ బ్లాక్ ఎడిషన్ అర్హత కలిగిన విస్కీ విజ్ఞుల కోసం సూక్ష్మంగా రూపొందించబడింది- బ్లెండర్స్ ప్రైడ్ తో దీర్ఘకాలిక సంబంధంతో, బ్లాక్ ఇప్పుడు ప్రీమియం విస్కీ యొక్క కోడ్స్ ను పునర్నిర్వచించే ఒక కొత్త ప్యాకేజింగ్ డిజైన్ రూపొందించడంలో ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించింది. పెర్నాడ్ రికార్డ్ ఇండియా సిఎంఓ,దేబాశ్రీ దాస్ గుప్తా, , "బ్లెండర్స్ ప్రైడ్దేశంలో ప్రీమియం విస్కీ జెనిత్ బ్లాక్ ఎడిషన్ యొక్క విడుదల బ్రాండ్ అత్యంత ఉత్తమమైన వ్యక్తీకరణను సూచిస్తుంది- ఆకర్షణీయమైన కొత్త డిజైన్ భాషలోకి అనువదించే పరిణామం. ఒక మిలియన్ బాటిల్స్ కి పరిమితమైన జెనిత్ బ్లాక్ ఎడిషన్ అనేది కేవలం శ్రేష్టతను ఆరాధించటమే కాకుండా దానిని ప్రతిబింబించే వ్యక్తుల కోసం కూడా రూపొందించబడిందన్నారు.

## పౌల్ట్రీ ఫార్మింగ్‌లో లైవ్‌స్టాక్‌పై ఏఐతో విప్లవాత్మక మార్పులు



భారతీయ అగ్రిటెక్ స్టార్టప్ లైవ్‌స్టాక్‌పై పౌల్ట్రీ హెల్త్ మానిటరింగ్‌ను విప్లవాత్మకంగా మారుస్తోంది. రియల్-టైమ్ ఎల్ ఓటి మరియు ఏఐ-ఎనేబుల్డ్ పర్యవేక్షణ పరిష్కారాలతో, వ్యాధులను ముందుగానే గుర్తించగల సామర్థ్యాన్ని అందిస్తూ, కోళ్ల సంక్షేమాన్ని గణనీయంగా మెరుగుపరుస్తోంది. ఈ స్మార్ట్ హార్డ్‌వేర్ మరియు అధునాతన విశ్లేషణలు పౌల్ట్రీ పరిశ్రమలో ముఖ్యమైన సవాళ్లను ఎదుర్కోవడంలో, కోళ్లల్లో వ్యాధులను ఆలస్యంగా గుర్తించడం మరియు పర్యవేక్షణ లోపాల కారణంగా ఉన్న అధిక మరణాల రేట్లను తగ్గించడంలో ప్రభావవంతంగా సహాయపడుతున్నాయి. ప్రస్తుతానికి, లైవ్‌స్టాక్ పై భారతదేశం అంతటా 120కి పైగా పొలాలకు సేవలు అందిస్తోంది, ఇది వ్యాధి సంబంధిత నష్టాలను గణనీయంగా తగ్గిస్తూ మెరుగైన ఫీడ్ సామర్థ్యాన్ని చూపిస్తుంది.లైవ్‌స్టాక్‌పై కోటక్ బిజ్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం ద్వారా తమ వ్యాపార నమూనాను బలోపేతం చేసుకుని, స్కేలింగ్ వ్యూహాన్ని వేగవంతం చేసింది. ప్రోగ్రామ్‌లో అందిన మార్గదర్శకత్వం, ఎక్స్పోజర్ మరియు శిక్షణ సెషన్లు బృందానికి స్థిరమైన కార్యకలాపాలను నిర్మించడంలో, వ్యూహాత్మక నిర్ణయాలను చేపట్టడంలో మరియు పైలట్ దశ నుండి వాణిజ్య విస్తరణ దాకా ప్రయాణాన్ని సులభతరం చేశాయి. ఇన్నోవేషన్ మరియు ప్రభావం లైవ్‌స్టాక్‌పై యొక్క కేంద్రంలో, పౌల్ట్రీ ఫార్మింగ్‌లో డిజిటల్ రివల్యూషన్ యొక్క తదుపరి తరంగాన్ని నడిపిస్తోంది. స్వదేశీ అగ్రిటెక్ పరిష్కారాలు, భారతీయ రైతులకు గ్లోబల్-గ్రేడ్ ఖచ్చితత్వం, అధిక సామర్థ్యం మరియు స్థిరత్వాన్ని అందించగలవని లైవ్‌స్టాక్‌పై నిరూపిస్తోంది.

## సంకర నేత్ర ఆసుపత్రిలో దృష్టి పునరుద్ధరణ విజయం




హైదరాబాద్‌లోని సంకర నేత్ర ఆసుపత్రి ఒక క్లిష్టమైన నేత్రపటల వేరుపాటు కేసులో సమయానుకూల శస్త్రచికిత్స ద్వారా రోగికి చూపును తిరిగి అందించింది. ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా ఒక కంటిలో చూపు కోల్పోయిన రోగి ఆలస్యంగా చికిత్సకు రావడంతో ప్రమాదం పెరిగింది. ఆసుపత్రిలో సమగ్ర పరీక్షల అనంతరం తక్షణ శస్త్రచికిత్స నిర్వహించి నేత్రపటలాన్ని మళ్లీ స్థిరపరిచారు. నిపుణులైన వైద్య బృందం సరైన మార్గదర్శకత్వం, భరోసా ఇవ్వడంతో చికిత్స విజయవంతమైంది. శస్త్రచికిత్స అనంతరం రోగి చూపులో క్రమంగా మెరుగుదల కనిపిస్తూ నిరంతర పర్యవేక్షణలో ఉన్నాడు. ముందస్తు లక్షణాలను గుర్తించి వెంటనే చికిత్స పొందితే ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనూ మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఈ ఘటన తెలియజేస్తోంది.

## అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుల ప్రవేశాలు

Azim Premji University

బెంగళూరులోని అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు మరియు విద్యారంగ నిపుణుల కోసం ఒక సంవత్సరం కాలపరిమితి గల ఉన్నత డిప్లొమా కోర్సులకు ప్రవేశాలను ప్రారంభించింది. చిన్నపిల్లల విద్య, విద్యా మూల్యాంకనాలు, అభ్యాస లోపాలు గల పిల్లల బోధన వంటి ముఖ్య రంగాలలో ఈ కార్యక్రమాలు అందించబడుతున్నాయి. సిద్ధాంతం మరియు ప్రాయోగిక అనుభవాన్ని సమన్వయం చేస్తూ, ఆన్‌లైన్ మరియు ప్రత్యక్ష తరగతుల మిశ్రమ విధానంలో బోధన జరుగుతుంది. పని చేస్తూనే చదువుకునే విధంగా రూపొందించిన ఈ కోర్సులు కనీసం రెండేళ్ల అనుభవం గల ఉపాధ్యాయులు, ప్రత్యేక విద్యావేత్తలు, పాఠశాల నిర్వాహకులు మరియు విద్యారంగంతో సంబంధం ఉన్న వృత్తిపరులకు ఉపయోగపడతాయి. విద్యార్థుల అవసరాలను మెరుగుగా అర్థం చేసుకొని దైనందిన బోధనలో అమలు చేయగల నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం.

## లెనోవో సమగ్ర పరిష్కారాలతో కేంద్రాల విస్తరణ



భారతదేశంలోని గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు వేగంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, లెనోవో సంస్థ సమగ్ర సాంకేతిక పరిష్కారాలను ప్రకటించింది. డిజిటల్ మార్పు దశ నుంచి డిజిటల్ సమన్వయ దశకు కేంద్రాలు చేరుకుంటున్న వేళ, కృత్రిమ మేధస్సు ఆధారిత కార్యకలాపాలు, భద్రత, మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల ఉత్పాదకత వంటి అంశాలు కీలకంగా మారాయి. ఈ అవసరాలకు అనుగుణంగా లెనోవో సమగ్ర మౌలిక సదుపాయాలు, వినియోగ ఆధారిత సేవలు, సురక్షిత రూపకల్పనతో కూడిన వ్యవస్థలు, శక్తి సామర్థ్య సాంకేతికతలు అందిస్తోంది. దేశీయ అవసరాలకు సరిపోయే విధంగా డేటాను స్థానికంగా భద్రపరిచే పరిష్కారాలు, అధిక పనితీరు కలిగిన శీతలీకరణ సాంకేతికతలు, పర్యావరణ బాధ్యత సేవలు కూడా ఇందులో భాగం. ప్రపంచవ్యాప్తంగా తయారీ, పరిశోధన, సేవలలో విశాల అనుభవం కలిగిన లెనోవో, భారతదేశంలో ఉన్న పరిశోధనా కేంద్రాలు మరియు మద్దతు వ్యవస్థలతో గ్లోబల్ సామర్థ్య కేంద్రాల విస్తరణకు బలమైన ఆధారంగా నిలుస్తూ, దేశంలోని ఈ వ్యవస్థల తదుపరి అభివృద్ధి దశకు దోహదం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆంధ్ర స్టార్టప్‌లకు ఇన్నోవేషన్ భాగస్వామ్య బలం




ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆదాయం పొందుతున్న స్టార్టప్‌లను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో విస్తరించే లక్ష్యంతో, కలకత్తా నిర్వహణ సంస్థ ఇన్నోవేషన్ పార్క్ మరియు విశాఖపట్నంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న స్టార్టప్‌లకు నిర్మిత సహ-ఇన్క్యుబేషన్, స్పష్టమైన మైలురాళ్లతో అమలు సహాయం, అలాగే రెండు కోట్ల రూపాయల వరకు మూలధన ప్రాప్తి కల్పించనున్నారు. ఉత్పత్తి అభివృద్ధి, మార్కెట్ ప్రాప్తి, పరిపాలన, విస్తరణ సిద్ధత వంటి కీలక అంశాలలో ప్రాక్టికల్ మార్గదర్శకత్వం అందించడంతో పాటు, జాతీయ నెట్‌వర్క్‌లు మరియు పెట్టుబడిదారులతో స్టార్టప్‌లను అనుసంధానించనున్నారు. ప్రాంతీయ ఆవిష్కరణలను నిధులు పొందగల, విస్తరించగల సంస్థలుగా మార్చడమే ఈ సహకార ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని వ్యాపార సామర్థ్యాన్ని స్పష్టమైన ఫలితాలుగా మలచి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రభావాన్ని సృష్టించాలనే దిశగా ఈ రెండు సంస్థలు ముందడుగు వేస్తున్నాయి.

## శివ్ నాడార విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు ప్రారంభం

SHIV NADAR
UNIVERSITY
CHENNAI

చెన్నైలోని శివ్ నాడార విశ్వవిద్యాలయం 2025-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం ప్రవేశాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇంజనీరింగ్, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రాలు, శాస్త్రాలు, మానవిక శాస్త్రాలు మరియు న్యాయ విభాగాల్లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన విభిన్న కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష ద్వారా లేదా అర్హత ఆధారంగా ఎంపిక ప్రక్రియలో పాల్గొనవచ్చు. ప్రతిభ ఆధారిత ప్రవేశ విధానంతో పాటు ఆర్థికంగా అర్హులైన విద్యార్థులకు పలు రకాల విద్యా సహాయాలు కల్పించనున్నట్లు విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. అంతర్విభాగ దృష్టితో, భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేసే విద్యను అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.




# భారత్‌పై పటిష్టమైన అజెండా అమలుకు సిద్ధం

● భారత్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేసిన ఈయూ ● ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ : భారత్‌తో ఒక సమగ్ర ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉందని యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఈయూ బృందం భారత్ పర్యటన సమయంలో ఈ ఒప్పందం కుదిరే అవకాశముందని ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కల్లాస్ తెలిపారు. ఈమేరకు యూరోపియన్ పార్లమెంట్లో మాట్లాడిన ఆమె మాట్లాడారు. భారత్- ఈయూ మధ్య 16వ శిఖరాగ్ర సమావేశం దిల్లీలో జరగనుంది. రిపబ్లిక్ డేకు ప్రత్యేక ఆహ్వానితులుగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ వస్తున్నారు. ఈ పర్యటనలోనే భారత్--ఈయూ వ్యూహాత్మక అజెండాను ఆమోదించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాజా కల్లాస్ చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.'భారత్తో పటిష్టమైన నూతన వాణిజ్య అజెండాను అమలు చేయడానికి యూరప్ సిద్ధంగా ఉంది. ఈరోజు ఇండియాతో కొత్త భద్రతా రక్షణ భాగస్వామ్య ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈయూ అంగీకరించింది. ఈ ఒప్పందం ద్వారా సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, సైబర్ రక్షణ వంటి రంగాల్లో ఇరు వర్గాల సహకారం మరింత విస్తరిస్తుంది. వచ్చే వారం దిల్లీలో జరిగే ఈయూ- ఇండియా సమ్మిట్ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ఎదురు చూస్తున్నా' అని కాజా కల్లాస్ పేర్కొన్నారు.

ప్రపంచ జీడీపీలో 25శాతం: యూరోపియన్ కమిషన్ చీఫ్ భారత్తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ కూడా స్పందించారు. భారత్-ఈయూ మధ్య కుదిరే వాణిజ్య డీల్ చివరి దశలో ఉందని, దీన్ని కొందరు అన్ని ఒప్పందాలకు తల్లిగా అభివర్ణిస్తున్నారని ఇటీవల ఆమె పేర్కొన్నారు. తద్వారా ఈ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించిన వాండెర్ లియన్ గురువారం దావోస్ వేదికగా మరిన్ని కీలక కామెంట్స్ చేశారు. ఈ ఒప్పందం ద్వారా 2 బిలియన్ జనాభా గల మార్కెట్ ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు. ఈ డీల్ విలువ ప్రపంచ జీడీపీలో 25శాతం ఉంటుందని ఆమె వివరించారు. "ఒప్పందానికి సంబంధించి ఇంకా చేయాల్సిన పని మిగిలి ఉంది. మేం ఒక చారిత్రక వాణిజ్య ఒప్పందానికి అంచున ఉన్నాం. ఈ ఒప్పందం 2 బిలియన్ జనాభా కలిగిన మార్కెట్ను సృష్టిస్తుంది. ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు 25శాతానికి సమానం. ఇక వచ్చే వారంలో భారత్ పర్యటకును వెళ్తున్నా. వాణిజ్య ఒప్పందంపై చేస్తున్న ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు యూరప్-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు, సహకారం బలోపేతం చేయడమే నా పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా భాగస్వామ్య దేశాలతో వ్యాపారం చేయటడానికి ఈయూ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయి" - యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండెర్ లియన్ అన్నారు

27న తేదీన భారత్-ఈయూ సదస్సు

జనవరి 25 - 27 వరకు మూడు రోజుల భారత్ పర్యటనకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ వస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా జనవరి 27న జరిగే 16వ భారత్-ఈయూ సమ్మిట్లో పాల్గొంటారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వీరు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చలు జరపనున్నారు.

2004 నుంచి భారత్-ఈయూ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలు



కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు భారత్- ఈయూ మధ్య 15 సదస్సులు జరిగాయి. చివరి సదస్సు 2020 జులై 15న వర్చువల్గా జరిగింది. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య ఈ మెగా ఎఫ్టీఏ కుదిరితే అది ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో ఒకటిగా నిలవనుంది. దాదాపు 17 ఏళ్ల క్రితమే ఈ ఒప్పందం కోసం ఇరు పక్షాలూ చర్చలు మొదలుపెట్టాయి. ఇందులో పలు అంశాల్లో భిన్నాభిప్రాయాల కారణంగా 2013లో సంప్రదింపులు నిలిచిపోయాయి. 2022 జూన్లో వాటిని తిరిగి ప్రారంభించారు. కార్లు, వైన్, వ్యవసాయోత్పత్తులపై సుంకాలు తగ్గించాలంటూ భారత్ను ఈయూ కోరడంతో చర్చలు ముందుకు సాగలేదు. తాజాగా పర్యటనలో ఈ మెగా ఒప్పందం కుదురుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# ఎర్రకోట ఉగ్రదాడి కేసులో ఉరిశిక్ష

● ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ● ఉరిశిక్షను పునఃపరిశీలించాలని కోరుతూ లష్కర్-ఈ-తోయిబా ఉగ్రవాది పిటిషన్ ● విచారణకు అంగీకరించిన అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎర్రకోట ఉగ్రదాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ కేసులో ముగ్గురు ఆర్మీ జవాన్ల హత్యకు పాల్పడ్డ లష్కర్-ఈ-తోయిబా ఉగ్రవాది మొహమ్మద్ ఆరిఫ్కు విధించిన ఉరిశిక్షపై సుప్రీంకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. తనకు విధించిన శిక్షను పునఃపరిశీలించాలని కోరుతూ ఆరిఫ్ దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్ను విచారించేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది.

దిల్లీ ప్రభుత్వం స్పందించాలంటూ ఆదేశాలు : సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ఆ పిటిషన్ను విచారించింది. ఆ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ జేకే మహేశ్వరి కూడా సభ్యులుగా ఉన్నారు. ఆరిఫ్ తరపు న్యాయవాది చేసిన వాదనలు, గత తీర్పుల నేపథ్యంలో కేసును మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని కోర్టు భావించింది. దీంతో పిటిషన్పై దిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ స్పందించాలని ఆదేశించింది.

**అసలు ఏం జరిగిందంటే?**

రెడ్ ఫోర్ట్ దాడి కేసు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2000 డిసెంబర్ 22 రాత్రి ఢిల్లీలోని చారిత్రక రెడ్ ఫోర్ట్ ప్రాంగణంలో భారత సైన్యానికి చెందిన 7 రాజపుతానా రైఫిల్స్ యూనిట్ స్థావరంపై ఉగ్రవాదులు దాడి చేశారు. చీకటి వేళ లోపలికి చొరబడి కాల్పులు జరిపారు. ఈ దాడిలో ముగ్గురు ఆర్మీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశ భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన మొహమ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సుదీర్ఘ విచారణ అనంతరం 2005 అక్టోబర్లో ట్రయల్ కోర్టు ఆరిఫ్కు ఉరిశిక్ష విధించింది. ఈ తీర్పును ఢిల్లీ హైకోర్టు 2007 సెప్టెంబర్లో సమర్థించింది. అనంతరం ఆరిఫ్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, 2011 ఆగస్టులో అత్యున్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది.

చివరి మార్గంగా క్యూరేటివ్ పిటిషన్

ఆరిఫ్కు న్యాయపరంగా ఉన్న సాధారణ మార్గాలు ముగిశాయి. తరువాత ఆయన సమీక్ష పిటిషన్ దాఖలు చేయగా, దాన్ని కూడా సుప్రీంకోర్టు 2022 నవంబర్ 3న తిరస్కరించింది. ఈ నేపథ్యంలో చివరి మార్గంగా ఆయన 'క్యూరేటివ్ పిటిషన్'ను దాఖలు చేశారు. క్యూరేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టు తీర్పుపై చివరి దశలో వేసే పిటిషన్. అప్పీల్, రివ్యూ రెండూ తిరస్కరణకు గురైన తర్వాత మాత్రమే ఈ మార్గం అందుబాటులో ఉంటుంది.గురువారం (జనవరి 22, 2026) ఈ పిటిషన్ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, దీనిపై స్పందన తెలియజేయాలని దిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ విచారణలో ఆరిఫ్ తరఫు న్యాయవాది, ఉరిశిక్షకు సంబంధించి ఇటీవల వచ్చిన కొన్ని కీలక తీర్పులను ప్రస్తావించారు. ఈ తీర్పుల నేపథ్యంలో తన క్లయింట్కు న్యాయం జరగలేదని, శిక్షను పునఃపరిశీలించాలని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని అంది. ఈ పిటిషన్పై పూర్తి స్థాయి విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది.అంతకుముందు, మహ్మద్ ఆరిఫ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 2024,మే 09న తిరస్కరించారు. సుప్రీంకోర్టు అతనికి విధించిన మరణశిక్షను ధ్రువీకరించిన తరువాత, అతను దాఖలు చేసిన ఈ పిటిషన్ను రాష్ట్రపతి తిరస్కరించడం ద్వారా అతని పిటిషన్లపై అంతిమ నిర్ణయం తీసుకున్నారు.

# వెనక్కి తగ్గిన ట్రంప్

● ఐరోపా దేశాలపై సుంకాలు ఉండవని ప్రకటన ● గ్రీన్ లాండ్‌కు మద్దతిచ్చే ఈయూ దేశాలపై సుంకాల విషయంలో వెనక్కి తగ్గిన ట్రంప్ ● ఫిబ్రవరి 1 నుంచి టారిఫ్‌లు అమలుచేస్తామన్న హెచ్చరికను ఉపసంహరించుకున్న ట్రంప్



వాషింగ్టన్ : గ్రీన్లాండ్ను అమెరికాకు అప్పగించే విషయంలో యూరోపియన్ దేశాలతో కొద్ది రోజులుగా సాగుతున్న తీవ్ర ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిపిన చర్చలు సఫలం కావడంతో, యూరోపియన్ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి విధించాలనుకున్న సుంకాల విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తన ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. స్విట్జర్లాండ్లోని దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా ట్రంప్, నాటో చీఫ్ మార్క్ రుట్టే మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరింది. ఈ సమావేశం తర్వాత ట్రంప్ ఈ మేరకు వెల్లడించారు.గ్రీన్లాండ్, మొత్తం ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి ఒక ఫ్రేమ్వర్క్పై నాటోతో ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే కాకుండా, అన్ని నాటో సభ్య దేశాలకు మేలు జరుగుతుందని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పేర్కొన్నారు. యూరప్ దేశాలపై ఆర్థిక ఒత్తిడి తీసుకురావడం కంటే, నాటో ద్వారా ఒక మధ్యేమార్గ పరిష్కారం వైపు అడుగులు వేయడానికి ట్రంప్ సుముఖత వ్యక్తం చేశారు."నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశం ఫలప్రదంగా జరిగింది. మేము గ్రీన్లాండ్తో పాటు మొత్తం ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి ఒక భవిష్యత్తు ఒప్పంద ప్రణాళికను రూపొందించాం. ఈ మేరకు ఇద్దరి మధ్య అవగాహన కుదిరింది. ఈ ఒప్పందం పూర్తయితే అమెరికా, నాటో సభ్య దేశాలకు మంచి జరుగుతుంది. ఈ ఒప్పందం కుదరడం వల్ల ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన సుంకాలను నేను విధించడం లేదు. గ్రీన్లాండ్కు సంబంధించిన 'గోల్డెన్ డోమ్' గురించి మరిన్ని చర్చలు జరుగుతున్నాయి. చర్చలు పురోగమించే కొద్దీ మరిన్ని వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఇతర ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొంటారు. వారు నేరుగా నాకు నివేదిస్తారు"

డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు : డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్లాండ్ ద్వీపాన్ని అమెరికాకు విక్రయించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దీనిని డెన్మార్క్ సహా ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ వంటి ఎనిమిది దేశాలు వ్యతిరేకించాయి. దీంతో కోపోద్రిక్తుడైన ట్రంప్ ఆయా దేశాల ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి 10శాతం సుంకాలు విధిస్తానని బెదిరించారు. జూన్ నాటికి ఈ సుంకాలను 25% పెంచుతానని హెచ్చరించారు. తాజాగా కుదిరిన ఫ్రేమ్ వర్క్తో ఈ సుంకాల విధింపు ఇక ఉండబోదు.

అమెరికా ఆర్థికంగా బలపడితే, ప్రపంచం ఎదుగుతుంది: ట్రంప్ స్విట్జర్లాండ్లోని దావోస్ వేదికపై ట్రంప్ చేసిన ప్రసంగంలో గ్రీన్లాండ్పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా జాతీయ భద్రతకు అలాగే, అంతర్జాతీయ భద్రతకు గ్రీన్లాండ్ అత్యంత కీలకమన్నారు. నాటో సభ్యదేశాలు అమెరికా నియంత్రణకు అంగీకరిస్తే మేం చాలా కృతజ్ఞులం అవుతామన్నారు. దావోస్లో సుమారు 70 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో ట్రంప్ యూరోపియన్ దేశాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అమెరికా ఆర్థికంగా వేగంగా ముందుకు వెళ్తుంటే, యూరోప్ సరైన దిశలో వెళ్లడం లేదన్నారు. టారిఫ్లు, పర్యావరణ విధానాలు, వలస విధానాలు వంటి అంశాలపై నాటో మిత్రదేశాలను తీవ్రంగా తప్పుబట్టారు. గ్రీన్లాండ్, డెన్మార్క్ ప్రజలపై తనకు గౌరవం ఉందని చెబుతూనే, ఈ భూభాగాన్ని రక్షించగల శక్తి అమెరికాకే ఉంది అని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా ఆర్థికంగా బలపడితే, ప్రపంచం మొత్తం ఆర్థికంగా ఎదుగుతుందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.మొత్తంగా, గ్రీన్లాండ్ అంశం ప్రస్తుతం అమెరికా--యూరోప్ మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కేంద్రబిందువుగా మారింది.

అయితే టారిఫ్ బెదిరింపులను ఉపసంహరించుకోవడం ద్వారా ట్రంప్ తాత్కాలికంగా ఉద్రిక్తతలను తగ్గించినప్పటికీ, గ్రీన్లాండ్పై అమెరికా ఆశలు మాత్రం ఆయన వదులుకోలదేని స్పష్టమవుతోంది.

## గాజా శాంతి మండలి ఆరంభం

ప్రారంభించిన ట్రంప్.. సభ్యదేశంగా పాక్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి మండలిని ప్రారంభించారు దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో దీనిని అధికారికంగా ప్రకటించారు. "ప్రతిఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని కోరుతున్నాను. ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తాను" అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. మండలి సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం కొన్నిరోజుల క్రితం అధ్యక్షుడు దీని ఏర్పాటు గురించి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్. ఆ హోదాలో ఆయన కొంత మంది సభ్యులను మాత్రమే నియమిస్తారని తొలుత అంతా భావించారు. కానీ ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ సహా పలు దేశాల అధినేతలు ఉన్నారు. ఐరాస స్థానంలో ట్రంప్ ఈ గాజా శాంతి మండలిని తీసుకువస్తున్నారనే చర్చ నడుస్తోంది. ""ఐరాస ఎంతో చేయాల్సి ఉందన్నది నా భావన. అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదు" అని ఆయన చేసిన వ్యాఖ్యలతో ఇది గాజాకు పరిమితమైన మండలి కాదన్న విషయం స్పష్టమవుతోంది. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ.9వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది.

**హమాస్కు వార్నింగ్..**

గాజా శాంతి మండలికి సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు నేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు.. మిలిటెంట్ గ్రూప్ హమాస్కు వార్నింగ్ ఇచ్చారు. "వారు ఆయుధాలు విడనాడేందుకు అంగీకరించకపోతే.. వారి అస్తిత్వానికే నష్టం" అని హెచ్చరించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగానే దీనిని ఏర్పాటు చేశారు.

## హిమాలయాల్లో కనిపించని మంచు



● జనవరిలోనే ఇలాంటి పరిస్థితి వాతావరణ మార్పుల ఎఫెక్టేనా?
● జనవరి మూడో వారంలోనే మంచు లేకుండా కనిపిస్తున్న హిమాలయ శిఖరాలు
● మందాకిని సహా అనేక నదుల జన్మస్థానంలో నీటి కొరత సంకేతాలు
● రైతులకు నష్టం, ఆపిల్ దిగుబడులు తగ్గింపు, మేత మైదానాలు ఎండిపోవడం

న్యూఢిల్లీ : సాధారణంగా జనవరి నెల అంటే హిమాలయ ప్రాంతాలు తెల్లటి మంచుతో కనిపిస్తాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. జనవరి మూడో వారంలోనే చాలా ప్రాంతాల్లో మంచు జాడే కనిపించడం లేదు. ఎత్తైన కొండలు కూడా బోసిపోయినట్లుగా దర్శనమిస్తున్నాయి. ఇది సాధారణ వాతావరణ మార్పు కాదు. వాతావరణ మార్పుల ప్రభావానికి ఇది స్పష్టమైన ఉదాహరణగా నిపుణులు చెబుతున్నారు.కేదార్ లోయలో ప్రవహించే మందాకిని నది సహా అనేక నదులకు జన్మస్థానమైన ఈ పర్వత ప్రాంతం జీవ వైవిధ్యానికి, కోట్లాది మందికి జీవనాధారంగా ఉంది. ఇక్కడ పడే మంచే వేసవిలో కరిగి నదులకు నీటిని అందిస్తుంది. కానీ ఈ ఏడాది పశ్చిమ హిమాలయాల నుంచి మధ్య హిమాలయాల వరకూ మంచు కురిసిన పరిమాణం చాలా తక్కువగా నమోదైంది. సాధారణంగా మంచుతో కప్పబడే ప్రాంతాలు ఇప్పుడు ఎండిపోయి కనిపిస్తున్నాయి.

ప్రధాన కారణమేమిటంటే?

శాస్త్రవేత్తల మాటల్లో చెప్పాలంటే, గ్లోబల్ వార్మింగ్ ప్రభావం ఈ పరిస్థితికి ప్రధాన కారణం. గత కొన్ని దశాబ్దాలుగా హిమాలయ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇక్కడ ఉష్ణోగ్రత పెరుగుదల ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రత కొద్దిగా పెరిగినా మంచు పడే ప్రాంతాల్లో ఇప్పుడు వర్షం పడుతోంది. దీని ప్రభావం నేరుగా గ్లేషియర్లు, హిమనదులపై పడుతోంది.చాలా చిన్న గ్లేషియర్లు ఇప్పటికే కుదించుకుపోయాయి. కొన్ని పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్నాయి. దీనివల్ల మందాకిని వంటి నదుల్లో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. భవిష్యత్తులో వేసవిలో నీటి కొరత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం పర్వత ప్రాంతాల సమస్య మాత్రమే కాదు. హిమాలయాల నుంచి వచ్చే నదులపై ఆధారపడే ఉత్తర భారతంలోని కోట్లాది మందికి ఇది పెద్ద ముప్పుగా మారనుంది.

**స్థానికులపై ప్రభావం** : ఈ మార్పుల ప్రభావం ఇప్పటికే స్థానికులపై పడుతోంది. ఆపిల్, ఆలూ వంటి పంటల దిగుబడి తగ్గుతోంది. పశువులకు మేత దొరికే మైదానాలు ఎండిపోతున్నాయి. శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయ జీవన విధానాలు క్రమంగా కూలిపోతున్నాయి. కేదార్ లోయ దిగువ ప్రాంతాల్లో సరైన వర్షాలు లేక రైతుల పంటలు పూర్తిగా నష్టపోతున్నాయి. పర్యాటక రంగం కూడా తీవ్రంగా దెబ్బతింటోంది. ఒకప్పుడు మంచు చూడటానికి జనవరిలోనే వేలాది మంది వచ్చే దేవరియాతాల్, తుంగనాథ్ లోయ, కార్తిక స్వామి వంటి ప్రాంతాలు ఈసారి ఖాళీగా కనిపిస్తున్నాయి. మంచు లేకపోవడంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీంతో హోటళ్లు, గైడ్లు, వాహనదారులు, చిన్న వ్యాపారులు ఆదాయాన్ని కోల్పోతున్నారు.అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే? ఈ మార్పులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటి పరిస్థితి కొనసాగితే రాబోయే కొన్ని దశాబ్దాల్లో హిమాలయాల చాలా ప్రాంతాలు శాశ్వతంగా మంచు లేని ప్రాంతాలుగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనికి సహజ కారణాలకన్నా మనుషుల చర్యలే ఎక్కువ కారణమని వారు స్పష్టం చేస్తున్నారు. పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు, అడవుల విచ్చలవిడి నరుకుడు, కొండల్లో అవివేకమైన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, సొరంగాల తవ్వకాలు ప్రకృతి సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి వనరుల అతి వినియోగం వల్లే ఇదే విషయంపై ప్రొఫెసర్ కవితా భట్ట శైలపుత్రి మాట్లాడుతూ, మనిషి ప్రకృతిలో భాగమే అయినప్పటికీ తనను ప్రకృతికి యజమానిగా భావించడం ప్రమాదకరమని అన్నారు.ఒకప్పుడు మంచు చూడటానికి జనవరిలోనే వేలాది మంది వచ్చే దేవరియాతాల్, తుంగనాథ్ లోయ, కార్తిక స్వామి వంటి ప్రాంతాలు ఈసారి ఖాళీగా కనిపిస్తున్నాయి. మంచు లేకపోవడంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీంతో హోటళ్లు, గైడ్లు, వాహనదారులు, చిన్న వ్యాపారులు ఆదాయాన్ని కోల్పోతున్నారు. ప్రకృతి వనరుల అతి వినియోగం, కాలుష్యం, పర్వత ప్రాంతాల్లో పాలిథిన్ వినియోగం, ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల్లో వినియోగించే పేలుడు పదార్థాలు కూడా వాతావరణ మార్పుకు కారణమవుతున్నాయని తెలిపారు. జనవరిలోనే మంచు లేని హిమాలయాలు సాధారణ వార్త కాదు. ఇది రాబోయే భవిష్యత్తుకు గట్టి హెచ్చరిక. ఇప్పుడైనా ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తం కాకపోతే రాబోయే తరాలు హిమాలయాలను ప్రత్యక్షంగా చూడలేని పరిస్థితి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బడ్జెట్ 2026 కౌంట్‌డౌన్

● ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ బడ్జెట్
● 8వ పే కమిషన్ అమలు కోసం నిధుల సర్దుబాటు
● రక్షణ రంగానికి 20 శాతం అదనపు కేటాయింపులు
● ఆదాయపు పన్ను స్లాబుల్లో మార్పులపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ




న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థ గమనాన్ని నిర్దేశించే కేంద్ర బడ్జెట్ 2026-27 సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమె రికార్డు సృష్టించబోతున్నారు. ఈసారి బడ్జెట్లో ముఖ్యంగా రక్షణ రంగం, ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, పన్ను చెల్లింపుదారుల అంచనాలపై ప్రధానంగా చర్చ జరుగుతోంది.

రక్షణ రంగానికి పెద్దపీట : రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ బడ్జెట్లో కేటాయింపులు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుద్ధ యంత్రాలు, నౌకాదళ ఆధునీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుంది.

8వ పే కమిషన్: నిధుల సర్దుబాటు ఎలా?

కోట్లాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఆశగా ఎదురుచూస్తున్న 8వ పే కమిషన్ అంశం ఈ బడ్జెట్లో కీలకం కానుంది. 7వ పే కమిషన్ గడువు ముగియనుండటంతో, కొత్త కమిషన్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడం ఆర్థిక మంత్రికి సవాలుగా మారింది. వ్యయ నియంత్రణ ద్వారా ఈ నిధులను సర్దుబాటు చేసే అవకాశం ఉంది.

మధ్యతరగతి పన్ను ఊరట లభించేనా?

గత బడ్జెట్లో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు ఇవ్వడం ద్వారా మధ్యతరగతికి ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. ఈ ఏడాది కూడా స్టాండర్డ్ డిడక్షన్ను ప్రస్తుతం ఉన్న రూ.75,000 నుండి రూ.1 లక్షకు పెంచవచ్చని అంచనా. అలాగే, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని ఇన్వెస్టర్లు కోరుతున్నారు. ఆదాయపు పన్ను స్లాబులను మరింత తగ్గించి, ప్రజల చేతిలో ఖర్చు చేయడానికి ఎక్కువ నగదు ఉండేలా చూడాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

మౌలిక సదుపాయాలు : ప్రాంతీయ అనుసంధాన పథకం కింద మరిన్ని కొత్త విమానాశ్రయాల ఏర్పాటు. ఎరువుల సబ్సిడీ, గ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం ప్రత్యేక ప్యాకేజీలు. ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రోత్సహించేలా పీఎల? (గా×) పథకాల విస్తరణ లాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ఈ బడ్జెట్లో కీలక కేటాయింపులు ఉండే అవకాశం ఉంది.

7.4 శాతం వృద్ధి రేటు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, టారిఫ్ యుద్ధాల మధ్య భారత్ 7.4 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుంది. అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ నిర్మలమ్మ ఎలాంటి వరాలు కురిపిస్తారో చూడాలి.

## కర్ణాటకలోనూ 'గవర్నర్' సీన్ రిపీట్

● ప్రసంగంలో రెండు లైన్లు చదివి గహ్లోత్ వాకౌట్
● కర్ణాటకలో బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం
● వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై గవర్నర్ అభ్యంతరం



బెంగళూరు : తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలో కూడా సీన్ రిపీట్ అయింది. ఆ రాష్ట్ర అసెంబ్లీలో గురువారం హైడ్రామా నెలకొంది. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా శాసనసభకు వచ్చిన కర్ణాటక గవర్నర్ థావర్చంద్ గెహ్లోత్ ప్రారంభ ప్రసంగంలోని కొన్ని భాగాలను చదివేందుకు నిరాకరించారు. కర్ణాటక ప్రభుత్వం రూపొందించిన ప్రసంగంలో ప్రతిపాదిత వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ప్రసంగం ప్రభుత్వ ప్రచారంతో సమానమని వాదించారు. ఆ తర్వాత శాసనసభ నుంచి గవర్నర్ థావర్చంద్ గెహ్లాట్ వెళ్లిపోయారు. గవర్నర్ లేచి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్తుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ ఆయనను చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. సభలో గందరగోళం, నిరసనల మధ్య మార్షల్స్ జోక్యం చేసుకుని గెహ్లోత్ను బయటకు తీసుకెళ్లారు.

## ఝార్ఖండ్‌లో భారీ ఎన్కౌంటర్

● 10 మంది మావోయిస్టులు మృతి ● భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు

ఝార్ఖండ్ : ఝార్ఖండ్లో సారండా అడవుల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోలు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఎన్కౌంటర్లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు సమాచారం. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.చైబాసాలోని కిరీబురు పోలీస్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్కౌంటర్ జరిగింది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్పీఎఫ్, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఆపరేషన్లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోలపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఘటనల్లో నక్సలైట్లకు భారీగానే నష్టం కలిగిందని పోలీసులు తెలిపారు. ఎన్కౌంటర్లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు తెలిసింది. అతనిపై రూ.50 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం.గురువారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోల మధ్య కాల్పులు జరిగినట్లు కొల్హాన్ డీఐజీ అనురంజన్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని మరిన్ని వివరాలను ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. దట్టమైన అడవుల్లో నక్సైట్లు దాక్కుని ఉన్నారని తెలిపారు. వారిని మోహరించినట్లు చెప్పారు.




# పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

● విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ● విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం

● టిజిఎంఆర్ ఈఐఎస్ అడ్మిషన్ల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి పొన్నం




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం విడుదల చేసిన పోస్టర్?ను హైదరాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్?లో జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి తో కలసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు మైనారిటీ విద్యార్థుల కోసం ప్రవేశాలు ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు సాధిస్తున్న విద్యా విజయాలు సంస్థ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. సాధించిన ముఖ్యమైన ఫలితాలుగా, ఎస్సెస్సీ పరీక్షల్లో 97 శాతం, ఇంటర్మీడియట్?లో 88 శాతం ఫలితాలు సాధించడంతో పాటు, 38 మంది విద్యార్థులు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్/బీడీఎస్ సీట్లు, 11 మంది సీఏ/సీఎంఏ సీట్లు, 14 మంది లాసెట్/క్లాట్ సీట్లు మరియు 1417 మంది ఈఏఎంసెట్ సీట్లు సాధించినట్లు వెల్లడించారు. పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించడం వల్ల ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు. విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య, పుస్తకాలు, వసతి, భోజనం మరియు ఆరోగ్య సౌకర్యాలు అందించబడుతున్నాయని, ఇంగ్లీష్ మరియు ఉర్దూ మాధ్యమాలలో విలువాధారిత విద్యను బాలురు--బాలికలకు వేర్వేరు క్యాంపస్?లలో అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 205 పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల ద్వారా విద్యా సేవలు అందుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు అధికారిక వెబ్?సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జితేందర్ రెడ్డి, డిఆర ఈ వెంకటాచారి, జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, ఆర్ సి ఓ శ్రీ జవ్వాద్, తాజుద్దీన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ యువత మేల్కొనాలి

● పట్టణ స్థానిక సంస్థల్లో పోటీ చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ పిలుపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీసీ సమాజానికి జరుగుతున్న నిరంతర అన్యాయాలపై ఇక మౌనం వీడాల్సిన సమయం వచ్చిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ స్పష్టం చేశారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను బీసీ యువత ఒక చారిత్రాత్మక అవకాశంగా మలుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గవ్వల భరత్ మాట్లాడుతూ, "బీసీలు జనాభాలో అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అధికారంలో మాత్రం తగిన ప్రాతినిధ్యం లేకుండా పోతున్నారు. ఇది యాదృచ్ఛికం కాదు -- రాజకీయ పార్టీల నిర్లక్ష్య ఫలితం. ఇకపై బీసీ వ్యతిరేక పార్టీలకు బీసీ యువత గుణపాఠం చెప్పాలి" అని పిలుపునిచ్చారు. పట్టణ స్థానిక సంస్థలైన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, డివిజన్?లు, వార్డులలో బీసీ యువత నేరుగా పోటీ చేయాలని, రాజకీయంగా ఎదగాలని ఆయన సూచించారు. "ఓటు బ్యాంక్?గా మాత్రమే బీసీలను చూసే పార్టీలను గుర్తించి, వారి భరతం పట్టే రోజు దగ్గరలోనే ఉంది" అని గవ్వల భరత్ హెచ్చరించారు.

రాజ్యాధికారం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని, అందుకే బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా పోరాటం సాగాలని తెలిపారు. ఈ పోరాటానికి జాతీయ బీసీ ఉద్యమ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణన్న నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ యువత ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. "బీసీల హక్కుల కోసం రాజీ లేదు. రిజర్వేషన్లు, అధికారంలో వాటా, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం -- ఇవన్నీ సాధించే వరకు మా ఉద్యమం ఆగదు" అని గవ్వల భరత్ స్పష్టం చేశారు. బీసీ యువత రాజకీయంగా మేల్కొని, సంఘటితంగా ముందుకు సాగితేనే భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పిలుపుతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# బీసీల రిజర్వేషన్స్ సంగతేంటి?



● కోర్టు కేసు తేలకుండా మున్సిపల్ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలా? ● 42శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు జరుపడం బీసీలను దగా చేయడం మోసం చేయడమే ● సమస్య పరిష్కరించకుండా సీఎం దావోస్ పర్యటనా?

● చట్ట బద్ధంగా బీసీలకు రిజర్వేషన్స్ అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీల రిజర్వేషన్స్ తేలకుండా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య అగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచిన కేసు హైకోర్టును నడుస్తుంది. గత నవంబర్ లో హైకోర్టులో ఫుల్ బెంచ్ మీదకు రావలసిన కేసు ఇంతవరకు కోర్టు బెంచ్ కూడా రాకుండా వాదించకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. బీసీ బంద్ తర్వాత రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలని బీసీలకు అన్యాయం చేయడానికి సాహసం చేయడం లేదు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేసు హైకోర్టులో నడుస్తుంది. దీనిపై "స్టే" ఉంది. పంచాయతీ ఎన్నికలు జరిపి సమయంలో ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి వచ్చే 3000 కోట్లు గ్రాంట్ రాదని అందుకు ఎన్నికలు జరపాలని జరిపారు.కోర్టులో కేసు నడుస్తుంది. ఎందుకు మున్సిపల్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు తొందర. కోర్టు కేసు న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా బలంగా ఉంది. ఎన్ని కోణాల్లో చూసిన కేసు గెలుస్తుంది. గెలిపించడానికి సర్వశక్తులు ఒడిపోరాడుతున్నాం. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం కేసు గెలిపించడానికి గట్టిగా ప్రయత్నం చేయకుండా ఎన్నికలకు తొందరపడడం దేనికి? కోర్టులో బీసీల కేసు అంటే ఓడిపోతుంది. కొట్టివేస్తారు. అనేది ఒక ఫ్యాషన్ గా తయారయింది. ఇప్పుడు ఈసారి ఈ కేసు ఎలా ఓడుతుందో చూస్తాం ఎందుకంటే బి.సి ఉద్యమం బలంగా యుంది. బి.సి బంద్ చారిత్రాత్మకంగా జరిగింది. కేసు ఆధారాలు బలంగా యున్నవి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డి 6 టీసీ ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. దీనికి రాజ్యాంగ బద్ధత యుంది. అలాగే చట్టబద్ధత కల్పించారు. కావున అసెంబ్లీ చట్టం చేశారు. 50 శాతం సీలింగ్ ను న్యాయపరమైన వాటిని అదిగామిందాం. బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. రాష్ట్ర ప్రభుత్వం కులాల వారి లెక్కలు తీశారు. కులాల వారి లెక్కలు యుంటే జనాభా ప్రకారం పెంచ వచ్చుననే సుప్రీంకోర్టు తీర్పు యుంది. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సిలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు కావున జనాభా లెక్కలు యున్న కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కేసు గెలువాలి. న్యాయం ముందు ఎలా గెలవదో చూస్తాం. కేసు బలంగా ఉంది. ఎట్టి పరిస్థితులలో కేసు గెలుస్తుంది. ఇంకొక వైపు ప్రజా బీసీ ఉద్యమం బలంగా ఉంది. రిజర్వేషన్ల కేసు సందర్భంగా బీసీ బంద్ జరిపినప్పుడు దాని తీవ్రత చూశారు, కేసు బెంచ్ మీదకు రాకుండా వాదించకుండా ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుంది. బీసీల జీవితాలతో బీసీ ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతుంది. ప్రభుత్వం ఈ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు జరుగుతాయని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# మాది ప్రజా ప్రభుత్వం

● అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలే సమాధానం చెబుతారు

● కేటీఆర్ వ్యాఖ్యలపై మెట్టు సాయి కుమార్ ఫైర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లే ధైర్యం లేని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్?ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా బీఆర్?ఎస్ నాయకులు మారారని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి వ్యవస్థను పూర్తిగా కూల్చివేశారని పేర్కొన్నారు. అయినా కూడా బీఆర్?ఎస్ నేతల బుద్ధి మారలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సరైన రాజకీయ వ్యూహంతో ముందుకు వెళ్తే బీఆర్?ఎస్ పార్టీకి తెలంగాణలో నామరూపాలు లేకుండా పోతాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గురించి అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం ఇస్తారని అన్నారు. దావోస్ పర్యటన ద్వారా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువస్తుంటే, అది కొందరికి జీర్ణించుకోలేకపోతున్నదని ఎద్దేవా చేశారు. బీఆర్?ఎస్ నాయకులు అబద్ధాలు చెప్పడంలో పట్టా పొందారని మెట్టు సాయి కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

● ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపు ● అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నం

● కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పు ● 22 భాషల భారీ బ్యానర్‌తో వినూత్న అవగాహన ర్యాలీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్?తో నిర్వహించిన వినూత్న అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర తదితరులు పాల్గొన్నారు. మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్?ను రూపొందించాం. ఇది చరిత్రలో




నిలిచిపోతుంది" అని అన్నారు.

ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్?ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్, జాతీయ యువజన కార్యదర్శి సుమేర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయాప్రసాద్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను సస్పెండ్ చేసి ప్రభుత్వం అవమానిస్తుంది

● ఓయు ప్రొఫెసర్ మనోహర్‌ను సస్పెండ్ చేయడం అన్యాయం

● యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ పదవులు ఇవ్వకపోగా, ఉన్న ప్రొఫెసర్ ఉద్యోగాలు ఊడ గొడుతుంది ● బీసీలపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రొఫెసర్ మనోహర్‌ను విధుల్లోకి తీసుకోవాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా పని చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ మనోహర్ ను అకారణంగా యూనివర్సిటీ యజమాన్యం సస్పెండ్ చేయడం చాల అన్యాయమని అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ ( క్యాష్) అమలులో ప్రమోషన్ పొందని యూనివర్సిటీ అధ్యాపకుల తరపున ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) గత యాభై రోజులుగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న వారికి నాయకత్వం వహిస్తున్న ఆచార్య మనోహర్ రావు ను సస్పెన్షన్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉపాధ్యాయుల సమస్యలను వైస్ చాన్సలర్,రిజిస్ట్రార్ ల దృష్టికి తీసుకుపోయే బాధ్యత ఔట కు ఉందని, ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా, సమస్యలను పరిష్కరించకుండా సస్పెండ్ చేయడమే పరిష్కారం అనుకోవడం యజమాన్యానికి తగదు అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యతను దెబ్బతీయడానికి యూనివర్సిటీలో కొంతమంది, కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నారని, దీనికి ఆజ్యం పోసే విధంగా యూనివర్సిటీ రిజిస్టర్ నరేష్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, దీనిని ఉపాధ్యాయ సమాజం గమనించి బిసి ఎస్సి ఎస్టి ఐక్యత దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా ఐక్యమ త్యంతో ఉండాలని జజూల సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని ప్రొఫెసర్ మనోహర్ ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# బీజేపీ శ్రేణులకు దిశా నిర్దేశం

పదాధికారుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ శ్రేణులకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు దిశా నిర్దేశం చేశారు. గురువారం జరిగిన బిజెపి పతాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్ర కమిటీల పనితీరుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించి నాలుగు నెలల ఫలితాలను సమీక్షించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించాలని రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా అనుబంధ విభాగాల పనితీరుపై కూడా రాంచందర్ రావు గారు సమీక్ష చేశారు. బిజెపి అగ్రనేతలతో రెండు ఉమ్మడి జిల్లాలకు ఒకటి చొప్పున ఐదు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సింగరేణి, నైనీ కోల్ టెండర్ల విషయంలో రాష్ట్రం కోరితే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. సీబీఐ ద్వారా గత బీఆర?స్ ప్రభుత్వ కాలం నుండి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరగాలని బీజేపీ డిమాండ్ అని చెప్పారు. గతంలో దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పెట్టుబడులు ఎక్కడ పెట్టారో, ఎంతమందికి ఉద్యోగాలు లభించాయో, అనే విషయాలు ప్రజలకు చూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటికి రెండుసార్లు దావోస్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడులపై వైట్ పేపర్ (శ్వేతపత్రం) విడుదల చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సింగరేణిపై కేంద్రం ఏనాడూ అజమాయిషీ చేయలేదు




● 8 జిల్లాలకు విస్తరించిన సింగరేణికి 136 సంవత్సరాల చరిత్ర ఉంది ● రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉంది

● సింగరేణి నష్టాల బారిన పడింది

● రాజకీయ జోక్యంతో సింగరేణిపై దుష్ప్రచారం చేస్తున్నారు

● పూర్తిగా కేంద్రానికి అప్పజెప్పితే పారదర్శకంగా పనిచేస్తాం

● కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సింగరేణిపై ఏ రోజు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష ఆజమాయిషీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా, ఎన్డీయే ప్రభుత్వంలో అయినా, ఎప్పుడూ కేంద్రం జోక్యం లేదు. అయినప్పటికీ సింగరేణి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడారు. సింగరేణి సుమారు 8 జిల్లాల్లో విస్తరించి ఉండగా, దీనికి 136 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. గతంలో బొగ్గు ఉత్పత్తిలో అనేక రికార్డులు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం సింగరేణి కార్మికులు వీరోచిత పోరాటం చేశారు. ఆ సమయంలో నేను కూడా తెలంగాణ పోరుయాత్రలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో పర్యటించానన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రమంగా సమస్యల్లో చిక్కుకుంది. ఈ సంస్థలో తెలంగాణ రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ, అనేక సంవత్సరాలుగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రత్యక్ష జోక్యం లేదా అధికారాలు లేవన్నారు. సింగరేణి బోర్డులో కేంద్రం తరపున ముగ్గురు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏడుగురు డైరెక్టర్లు ఉంటారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏర్పడిన వర్కింగ్ సిస్టమ్ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏడుగురు, కేంద్రం నుంచి ఇద్దరు, వెస్టన్ కోల్ ఫీల్డ్ నుంచి ఒకరు కలిపి మొత్తం 10 మంది డైరెక్టర్లతో బోర్డు పనిచేస్తోంది. అన్ని నిర్ణయాలు బోర్డు పరిధిలోనే తీసుకుంటారన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖకు కోల్ కంపెనీలకు సంబంధించిన ప్రతి వివరమూ అందదు. రోజూ అనేక టెండర్లు వస్తుంటాయి. టెండర్లలో ఏ నియమాలు పెట్టారన్నది కూడా కేంద్రానికి తెలియజేయరు. ఇవన్నీ పూర్తిగా బోర్డు పరిధిలోనే జరుగుతాయన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత దురదృష్టవశాత్తు సింగరేణి నష్టాల బాట పట్టింది. ఖర్చులు పెరిగాయి, ఆదాయం తగ్గింది. గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలోనే కాకుండా, గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా సింగరేణిపై ఆర్థిక విధ్వంసం కొనసాగుతోందన్నారు. తాను కోల్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాదిన్నర అవుతోంది. సింగరేణిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున ఒక కమిటీ ఏర్పాటు చేసి, ఖర్చు తగ్గింపుపై నివేదిక సిద్ధం చేయించాం. ఆ నివేదికపై సింగరేణి అధికారులతో చర్చించాం, సంస్థ ఆర్థిక పరిస్థితిని సమీక్షించాం. ఈ అంశాలన్నింటినీ బోర్డు సమావేశాల్లో డైరెక్టర్లకు వివరించాం. అప్పట్లో నైని కోల్ బ్లాక్ అంశంపై ఎలాంటి చర్చ కూడా జరగలేదన్నారు. బీఆర?స్ పార్టీ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం పూర్తిగా సింగరేణిపై అజమాయిషీ చేసింది. బోర్డు కేవలం నామమాత్రంగా మారింది. టెండర్ల నుంచి చిన్న కాంట్రాక్టుల వరకు ప్రతిచోటా కేసీఆర్ కుటుంబ ఆదేశాలే అమలయ్యాయి. రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టారు. ఇది తెలంగాణ సమాజానికీ, సింగరేణి కార్మికులకూ బాగా తెలుసు అని అన్నారు. బీఆర?స్ ఎమ్మెల్యేల కార్యాలయాల్లో సీఎస?ర్ నిధులను సోఫాలు, స్విమ్మింగ్ పూల్స్ వంటి వాటికి విచ్చలవిడిగా ఖర్చు చేశారు. వారి నియోజకవర్గాలకే నిధులు మళ్లించారు. బీఆర?స్ ప్రభుత్వ కాలంలో సింగరేణి అప్పులు విపరీతంగా పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.32 వేల కోట్ల బకాయిలు పెట్టిందన్నారు. ఇవన్నీ సింగరేణి కార్మికుల సొత్తు. భూగర్భంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే కార్మికుల రక్తం, చెమటల ఫలితం. అయితే గత 12 సంవత్సరాల్లో సుమారు రూ.47 వేల కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు బకాయిగా ఉంచిందన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతాల్లో పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఉంటుంది. రోడ్లు, వైద్య శిబిరాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కానీ సుమారు రూ.1500 కోట్ల నిధులు ఇప్పటికీ సంబంధిత జిల్లాలకు ఇవ్వలేదన్నారు. నిధుల కొరత కారణంగా సింగరేణిలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టలేకపోతున్నారు. పాత యంత్రాలతో పనిచేయడం వల్ల కార్మికులపై అదనపు భారం పడుతోంది. ఈ పరిస్థితికి బాధ్యులు ఎవరు? ప్రస్తుతం సింగరేణిలో సుమారు 12 ప్రైవేట్ కంపెనీలు పనిచేస్తున్నాయి. గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలో కూడా అనేక ప్రైవేట్ సంస్థలకు పనులు అప్పగించారు. కానీ ఎవరెక్కడ పనిచేస్తున్నారో కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడూ తెలియజేయలేదన్నారు.

బోర్డు సమావేశాల్లో మేము డిస్సెంట్ నోటీసులు ఇచ్చినా, మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వానిదే కావడంతో నిర్ణయాలు మాకు తెలియజేయలేదు. సీఎండీ పదవికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ, నాలుగేళ్ల పరిమితి ఉన్నవారిని ఐదేళ్ల వరకు కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇన్?చార్జ్ సీఎండీలతోనే కాలం గడుపుతూ, ఫుల్ టైం సీఎండీలను నియమించడం లేదన్నారు. నైని కోల్ బ్లాక్ విషయంలో 17 కంపెనీలు సైట్ విజిట్ చేశాయి. జనవరి 29 వరకు టెండర్ ప్రక్రియకు గడువు ఉంది. గతంలో బీఆర?స్ హయాంలో కూడా టెండర్లు పిలిచి, ఆఫర్లు వచ్చిన తర్వాత మధ్యలోనే రద్దు చేశారన్నారు. 2015లో కేంద్ర ప్రభుత్వం నైని కోల్ బ్లాక్?ను క్యాప్టివ్ మైన్?గా రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించింది. సహజంగా ఆ మైనింగ్ పనులు సింగరేణితోనే చేయించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా "మేము చేయలేము" అని సింగరేణితో లేఖ రాయించి, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేసిందన్నారు. టెండర్లలో సాధారణంగా 'సైట్ విజిట్ సర్టిఫికేట్' సెల్ఫ్ డిక్లరేషన్ రూపంలో ఉంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ అథారిటీ సర్టిఫికేట్ తప్పనిసరి చేసింది.

## వికలాంగుల సభ్యత్వానికి డిజిటల్ ముందడుగు

కాంగ్రెస్ వికలాంగుల విభాగం సభ్యత్వ నమోదు యాప్ ప్రారంభం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు రూపొందించిన ప్రత్యేక సభ్యత్వ నమోదు యాప్‌ను టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గాంధీ భవన్‌లో గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వికలాంగుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. వికలాంగుల రాజకీయ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఈ యాప్?ను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. వికలాంగుల విభాగాన్ని సంస్థాగతంగా మరింత బలపరిచే దిశగా ఇది కీలక ముందడుగు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ సులభతరం కావడంతో పాటు, వికలాంగుల సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కార మార్గాలు రూపొందించేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే పథకం

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

● ఈ పథకం అమలుకు కట్టుబడి ఉంటాం

● తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పేదల ఆకలి తీర్చే పథకం "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని" అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని, తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం నాడు గాంధీభవన్ లో జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలమైన తాము పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పేదల ఆకలి తీర్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. వెనకబడిన తరగతుల( బీసీల) బిడ్డల భవితవ్యానికి అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఆరాధ్య దైవం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ ఆశయాలు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ లక్ష్యాల మేరకు ఆ లక్ష్యాలను చేరుకునే వరకు, తమ పోరాటం కొనసాగిస్తామని ఇందుకు పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలు సహకరించి రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వరకు నడిపించాలని ఆకాంక్షించారు.

# బైపాస్ రోడ్ విస్తరణ పనుల్లో జాప్యం

● హెచ్ఎండిఏ అధికారులపై జగ్గారెడ్డి, నిర్మల ఆగ్రహం

● వేగవంతం చేయాలని ఆదేశాలు - ఆగమేఘాలపై కదిలిన యంత్రాంగం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ విస్తరణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై హెచ్?ఎండిఏ అధికారులపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే నిర్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం ఉదయం నుంచే అధికారులు ఆగమేఘాలపై స్పందించి రోడ్ విస్తరణ పనులను ప్రారంభించారు. ఐబీ గెస్ట్ హౌస్‌కు చెందిన ప్రహారీ గోడను జేసీబీల సహాయంతో కూల్చివేసి, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను నరికి వేస్తూ రోడ్ వెడల్పు పనులు చేపట్టారు. విస్తరణ పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ఐబీ గెస్ట్ హౌస్ నుంచి సంగారెడ్డి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ కేడ్లను ఏర్పాటు చేసి వాహన రాకపోకలను నియంత్రించారు. బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం కావడంపై పట్టణ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పనులు పూర్తయితే ఐబీ గెస్ట్ హౌస్ నుంచి ప్రారంభమై బస్వేశ్వర విగ్రహం వరకు ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జ్, నాయకులు షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్ తదితరులు ఐబీ వద్ద జరుగుతున్న విస్తరణ పనులను పర్యవేక్షించారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం ఆర్మూర్, జిల్లా: నిజామాబాద్
టెండరు ప్రకటన
E1/19/MCA/2025-26, తేది: 22-01-2026
పట్టణములో పారిశుద్ధ్యనిర్వహణ మరియు ఇతర పనులకు గాను ఒక్క నెల ప్రైవేట్ జె.సి.బి.ని ఎంగేజ్ చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. మిగతా వివరముల కొరకు తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం https://tender.telangana.gov.in లో లేదా పురపాలక సంఘ కార్యాలయము నందు పనివేళలలో మున్సిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించగలరు.
సం/- కమీషనర్, పురపాలక సంఘం, ఆర్మూర్
DIPR.RO.No.14197-PP/CL/Advt/1/2025-26 , Dt: 22-01-2026



# కలర్స్

LIFE IS A RAINBOW



# వన్ చైల్డ్ నుంచి నో చైల్డ్ వైపు

**చైనా యువత వెనకడుగే జనాభా తరుగుదలకు కారణం**

**ఎన్ని ప్రోత్సాహకాలు ప్రకటించినా.. పరిస్థితులు కానరాని మార్పు**

**అధికారులు ఎంత ప్రయత్నించినా చైనా జనన రేటు వరుసగా నాలుగో సంవత్సరం తగ్గుదల నమోదు చేసుకుంది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారతదేశం తర్వాత ప్రస్తుతం రెండవ స్థానంలో ఉన్న చైనా, తగ్గుతున్న జనన రేటు పెంచుకోవడానికి కార్యక్రమాలు చేపట్టింది. సోమవారం (జనవరి 19, 2026) విడుదల చేసిన అధికారిక రికార్డుల ప్రకారం గత సంవత్సరం నమోదైన జనన రేటు 7.92 మిలియన్లు. 2023 వరకు, దేశంలో అత్యధిక జనాభా నమోదైంది. తాజా డేటా వెయ్యి మందికి 5.63 జననాలు మాత్రమే ఉన్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ సేకరించిన రికార్డుల ప్రకారం, ఇది 1949 తర్వాత అత్యల్ప జనన రేటు. వివాహం -- సంతానోత్పత్తి రేటును పెంచే ప్రయత్నాలలో బీజింగ్ ఏ అవకాశాన్ని వదిలిపెట్టడంలేదు. పిల్లల సంరక్షణ సబ్సిడీలను అందిస్తోంది. ఎంతేకాకుండా వేగంగా వృద్ధాప్య జనాభాతో పోరాడుతున్న దేశం కండోమ్‌లపై కూడా పన్ను విధించింది. అయినా ఏమీ మారలేదు. దశాబ్ద కాలంగా స్థిరమైన క్షీణత కొనసాగుతోంది. నిర్బంధ "ఒకే బిడ్డ విధానం" ఉపసంహరించుకుంది. అయినా కూడా చైనా ప్రజల్లో తగ్గుతున్న ధోరణిని మార్చలేదు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

పుట్టేవాళ్లు తక్కువైపోయారు.. చనిపోయేవాళ్లు ఎక్కువైపోయారు. ఫలితంగా.. చైనాలో కొన్నేళ్లుగా జనాభా క్షీణిస్తూ వస్తోంది. అక్కడ జననాల రేటు రికార్డు స్థాయిలో పడిపోయింది. గ్రాండ్ ఓల్డ్ చైనా.. ఇప్పుడు ఓల్డ్ పీపుల్‌కి గ్రౌండ్‌గా మారుతోందా? జిన్ పింగ్ ప్రభుత్వం ఎన్ని ప్రోత్సాహకాలు ప్రకటించినా.. పరిస్థితులు మార్పు ఎందుకు రావట్లేదు?

### జననాలు తగ్గి, మరణాలు పెరిగి చైనాలో జనాభా అలారం

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం ఏదీ అంటే.. ఒకప్పుడు అంతా ఠక్కున చెప్పే ఆన్సర్.. చైనా. కానీ.. ఇప్పుడది మారింది. జనాభా విషయంలో చైనాని.. భారత్ రీప్లేస్ చేసేసింది. జనాభా తగ్గడం దాకా ఓకే. కానీ.. తగ్గుతూ పోతూ ఉంటే? ఇదే.. ఇప్పుడు చైనాని తెగ టెన్షన్ పెట్టేస్తోంది. ఆ దేశంలో జనాభా తగ్గుదల క్రమంగా క్రైసిస్‌గా మారుతోంది. వరుసగా నాలుగో సంవత్సరం కూడా చైనాలో జనాభా తగ్గింది. పదేళ్ల కిందటి పరిస్థితులతో పోలిస్తే.. 2025లో దాదాపు కోటి మేర జనాభా తగ్గుదల నమోదైంది. చైనా ప్రభుత్వ డేటా ప్రకారం.. ఆ దేశ జననాల రేటు కూడా వెయ్యి మందికి 5.63కి పడిపోయింది. ఇది.. 1949లో కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రికార్డు స్థాయిలో కనిష్ఠం. ఇదే సమయంలో.. చైనాలో మరణాల రేటు వెయ్యికి 8 మందికి పెరిగింది. 1968 తర్వాత ఇదే అత్యధికం. 2025 చివరి నాటికి చైనా జనాభా దాదాపు 34 లక్షలు తగ్గి.. 140.4 కోట్లకు చేరుకుంది. చైనాలో గతేడాది 79 లక్షల 20 వేల మంది శిశువులు జన్మించారు. 2024తో పోలిస్తే.. 16 లక్షల మేర తగ్గింది. గతేడాది.. చైనాలో కోటీ 13 లక్షల మంది చనిపోయారు. గడిచిన ఐదు దశాబ్దాల్లో ఇదే అత్యధికం.

### రికార్డు స్థాయిలో పడిపోయిన చైనా బర్త్ రేటు..

చైనాలో ఇప్పుడు జననాల కంటే మరణాలే ఎక్కువ నమోదవుతున్నాయ్. 2025లో ఆ దేశంలో బర్త్ రేటు ఏకంగా 17 శాతం పడిపోయింది. ఇది ప్రతికూల అంశమని.. అక్కడి ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఆసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే.. చైనాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గుతోంది. దశాబ్దాల పాటు వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేయడం వల్లే.. ఈ పరిస్థితి తలెత్తిందని చెబుతున్నారు. క్రమంగా వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం, ఆర్థిక వృద్ధి మందగించడం వల్ల చైనా ప్రభుత్వం.. యువత పెళ్లి చేసుకొని, పిల్లల్ని కనాలని ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకోసం.. వన్ చైల్డ్ పాలసీని సైతం రద్దు చేసింది. దాని స్థానంలో ఇద్దరు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది. అయినా.. జననాల రేటు పెరగకపోవడంతో 2021లో ఒక జంట ముగ్గురు పిల్లల్ని కనేందుకు అనుమతిస్తామని ప్రకటించారు.

### యువత పెళ్లిళ్లకు దూరం.. చైనా జనాభా సమీకరణాలు మారుతున్నాయా?

కొన్నేళ్లుగా చైనాలో పెళ్లిళ్ల సంఖ్యలోనూ భారీగా తగ్గుదల నమోదవుతోంది. 2024లో దేశవ్యాప్తంగా జరిగిన పెళ్లిళ్లు 61 లక్షలు మాత్రమే! 2023తో పోలిస్తే 20 శాతం తగ్గాయ్. గత 45 ఏళ్లలో ఇదే అత్యల్పం కూడా! చైనా వ్యాప్తంగా.. పదేళ్లుగా పెళ్లిళ్ల సంఖ్య తగ్గుతూనే వస్తోంది. 2025లో మాత్రం చైనాలో పెళ్లిళ్ల సంఖ్యలో 8 శాతం పెరుగుదల నమోదైంది. చైనాలో జననాలు భారీగా తగ్గడానికి మరో వింత రీజన్ తెరమీదికొచ్చింది. అదే.. స్నేక్ ఇయర్! చైనా క్యాలెండర్ ప్రకారం.. 2025 వుడ్ స్నేక్ నామ సంవత్సరం. ఇలా సంవత్సరాలకు జంతువుల పేర్లు పెట్టడం వేళ ఏళ్ల నాటి సంప్రదాయం. 12 ఏళ్లకు 12 జంతువుల పేర్లు ఉంటాయి. అలా.. పాము పేరిట వచ్చే ఏడాదిలో.. పిల్లల్ని కనేందుకు అనువైనది కాదనేది చైనీయుల నమ్మకం. ఈ కారణంగా.. 2025లో జననాల రేటు బాగా తగ్గిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరీ ముఖ్యంగా.. వృద్ధుల సంఖ్య పెరిగిపోతుండటం చైనా నాయకత్వాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. అక్కడ వృద్ధుల సంఖ్య 32 కోట్లు దాటేసి చాలా కాలమైంది. మొత్తం జనాభాలో ఇది 23 శాతం!



### ప్రపంచ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు జనాభా సవాల్

ఏళ్లు గడుస్తున్నకొద్దీ.. వృద్ధుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే వస్తోంది. ఇదే సమయంలో.. పనిచేసే వయసు వారి సంఖ్యలోనూ తగ్గుదల నమోదవుతోంది. 2035 నాటికి చైనాలో వృద్ధుల సంఖ్య 40 కోట్లు దాటుతుందనే అంచనాలున్నాయ్. కార్మికుల లభ్యత భారీగా తగ్గుతుండటంతో.. రిటైర్మెంట్ వయసుని పురుషులకు 63 ఏళ్లకు, మహిళలకు 58 ఏళ్లకు పెంచేసింది చైనా ప్రభుత్వం. ఏదేమైనా.. చైనా జనాభా తగ్గుముఖం పడుతూనే ఉంటుందని ఐక్యరాజ్యసమితి నిపుణులు అంచనా వేస్తున్నారు. 2100 సంవత్సరం నాటికి ఆ దేశం ప్రస్తుత జనాభాలో సగానికి పైగా కోల్పోతుందని అంచనా వేస్తున్నారు. ఆ లెక్కన.. 2011 నాటికి చైనా జనాభా 63 కోట్లకు పడిపోతుంది. దశాబ్దాల పాటు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న చైనా.. ఇప్పుడిలా పాపులేషన్ క్రైసిస్‌లో ఇరుక్కోవడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. తగ్గుతున్న జనాభా ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థపై.. ఆర్థిక, సామాజిక ప్రభావం చూపుతుంది. ఇప్పటికే శ్రామిక శక్తి తగ్గిపోయింది. దాంతో డబ్బు ఖర్చు పెట్టడం కూడా తగ్గిపోతుంది. చాలా మంది యువకులు తమ తల్లిదండ్రుల నుంచి దూరంగా ఉంటున్నారు. తమను తాము చూసుకోవాల్సిన వారు, ప్రభుత్వ చెల్లింపులపై ఆధారపడాల్సిన వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. మరోవైపు.. పెన్షన్ ఫండ్ సైతం క్షీణిస్తోంది. పెరుగుతున్న వృద్ధుల జనాభా సంక్షేమానికి తగినంత నిధులను సృష్టించడానికి చైనా దగ్గర తగిన సమయం కూడా లేదని చెబుతున్నారు.

### వన్ చైల్డ్ నుంచి నో చైల్డ్ దాకా

జనాభా నియంత్రణ కోసం.. దశాబ్దాల పాటు చైనా అనుసరించిన రూల్స్, వన్ చైల్డ్ పాలసీనే.. ఈ పరిస్థితి కారణమనే వాదన బలంగా వినిపిస్తోంది. ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనేందుకు వీల్లేదనే నిబంధనని.. 1980 నుంచి డ్రాగన్ ప్రభుత్వం అత్యంత కఠినంగా అమలు చేసింది. జనాభా తగ్గిపోతుండటంతో.. పదేళ్ల క్రితమే ఈ నిబంధనని ఎత్తేసింది. అయినా లాభం లేదు. చైనా పబ్లిక్ ఎక్కువ మంది పిల్లల్ని కనట్లేదు. అసలు.. అక్కడి యువత.. పిల్లల్ని కనడంపై ఎందుకు ఆసక్తి చూపట్లేదు?

### జనాభాని పెంచేందుకు చైన ప్రభుత్వం చేపట్టిన చర్యలు

జనాభాని పెంచేందుకు చైనా ప్రభుత్వం అనేక చర్యల్ని చేపట్టింది. ఒక్కో కాన్పుకు 3600 యువాన్లు ఇస్తామని ప్రకటించింది. ప్రతి పిల్లాడి పెంపకం కోసం ఏటా కొంత నగదు ఇస్తామంటోంది. కొన్ని ప్రావిన్సులు అదనపు నగదు ప్రోత్సాహకాలు, ఎక్కువ ప్రసూతి సెలవులు కూడా ఇస్తున్నాయి. అయినా సరే.. పిల్లల్ని కనేందుకు జనం ఆసక్తి చూపట్లేదు. ఇలా కాదని.. కండోమ్‌ల వాడకాన్ని తగ్గించే చర్యలకు దిగింది చైనా. అంతేకాదు.. కండోమ్‌లతో పాటు గర్భ నిరోధక మాత్రలపైనా ఎడాపెడా పన్నులు వేసింది. ఇదే నెలలో మరో 13 శాతం పన్నుల్ని పెంచింది. డే కేర్ సెంటర్లు, కేజీ స్కూళ్లకు కూడా పన్ను మినహాయింపుల లాంటి చర్యలకు దిగింది. అయినప్పటికీ.. జనాభా పెరుగుదలలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. పైగా.. ఈ విధానాలు వివాదాలకు దారితీస్తున్నాయ్. కండోమ్స్, గర్భనిరోధక మాత్రలు, ఇతర పరికరాలపై అధిక పన్నులతో.. అనుకోని గర్భధారణలు, హెచ్ఐవీ కేసులు పెరుగుతాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### చైనాలో జనాభా తగ్గుదల సమస్యకు ప్రధాన కారణం

ఏ దేశంలోనైనా జనాభా పెరగాలంటే మహిళల సగటు సంతాన సాఫల్య రేటు 2.1 కంటే మించి ఉండాలి. కానీ.. చైనాలో 2020 నాటికే 1.3కి తగ్గిపోయింది. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటును కలిగి ఉన్న దేశాలలో చైనా ఒకటి. దీంతో పాటు తైవాన్, సింగపూర్, సౌత్ కొరియా లాంటి తూర్పు ఆసియా దేశాల్లోనూ ఇదే ధోరణి కనిపిస్తోంది. చైనాలో జనాభా తగ్గుదల సమస్యకు ప్రధాన కారణం.. పిల్లల్ని కనే విషయంలో ఆసక్తి లేకపోవడమే! ఇందుకు.. పిల్లల పెంపకం వ్యవహారం ఖరీదుగా మారడమే కారణం. 18 ఏళ్ల దాకా చదువు, ఇతర సౌకర్యాలు కల్పనకు.. సరాసరి 76 వేల డాలర్లు ఖర్చు అవుతున్నట్లు అంచనాలున్నాయ్. దీనికితోడు జీవన వ్యయం పెరగడం, భరించలేని ఒత్తిళ్ల మధ్య జనం అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితుల్లో పిల్లల్ని కని పెంచడం తమ వల్ల కాదని.. చైనీయులు చేతులెత్తేస్తున్నారు. చాలా మంది యూత్ అసలు పెళ్లి మాటే ఎత్తడం లేదు. వీలైనంత కాలం.. సింగిల్‌గానే మిగిలిపోతామంటున్నారు.

### చైనాలో జనన రేటు తగ్గుదల.. ఆర్థిక భారమా, స్వేచ్ఛా కోరికా?

చైనాలో పిల్లల్ని పెంచడమనేది ఓ భారీ ఆర్థిక భారంగా మారింది. పిల్లల్ని పెంచడం అత్యంత ఖరీదైన దేశాల్లో.. చైనా కూడా ఒకటని రిపోర్టులు చెబుతున్నాయ్. పిల్లల గురించి నిత్యం ఆందోళన చెందకుండా, స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని గడపాలనే కోరికతో పాటు అనేక అంశాలు జననాల రేటు తగ్గడానికి కారణంగా కనిపిస్తున్నాయ్. ముఖ్యంగా పని చేసే యువశక్తి తగ్గిపోవడం చైనా ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారింది. 2035 నాటికి చైనాలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 40 కోట్లకు చేరుతుందని అంచనాలున్నాయ్. ఈ భారాన్ని తగ్గించుకోవడానికి.. చైనా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పిల్లల్ని కనేవారికి నగదు బహుమతులు, సెలవులు ప్రకటిస్తున్నప్పటికీ.. పెరిగిన ఖర్చులతో పోలిస్తే అవి చాలా తక్కువనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. దశాబ్దాల పాటు పిల్లల్ని ఎక్కువగా కనొద్దని కఠినంగా చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు ముగ్గురు పిల్లల్ని కనమని చెబుతోంది. కానీ.. సమాజంలో వచ్చిన మార్పులు, ఆర్థిక భారాలతో.. చైనా యువత పిల్లలు లేని జీవితమే సుఖమనే నిర్ణయానికి వచ్చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చైనాలో పని చేసే చేతులు తగ్గి, వృద్ధుల సంఖ్య పెరిగి.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది.

**బి.వి.రమణ – 94407 40015**






## చైనా జనాభా సంక్షోభం.. డ్రాగన్ దేశం వణికుతోంది..

ప్రపంచాన్ని శాసించాలనుకుంటున్న చైనాకు.. సొంత జనాభానే కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఏర్పడినప్పటి నుంచి ఎన్నడూ లేనంతగా జననాల రేటు పడిపోయింది. నాలుగేళ్లుగా జననాల కంటే మరణాల సంఖ్య కోట్లలో ఉంటుండటం.. బీజింగ్‌ని వణికిస్తోంది. పిల్లల్ని కనడం దేశభక్తి అని జిన్‌పింగ్ పిలుపునిచ్చినా.. కండోమ్‌లపై ఏకంగా 13 శాతం పన్ను వేసి పడగొట్టినా.. చైనా యువత మాత్రం పెళ్లిళ్లు చేసుకొని, పిల్లల్ని కని, వారిని పెంచడం.. తమ వల్ల కాదని, ఆర్థికంగా బలంగా లేమని తేల్చి చెప్పేస్తున్నారు. ఫలితంగా.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దశాబ్దాల పాటు వెలుగొందిన డ్రాగన్ కంట్రీ.. ఇప్పుడు తన ఉనికిని కాపాడుకునేందుకు తీవ్రంగా పోరాడుతోంది. 1949 తర్వాత ఎన్నడూ లేనంతగా జననాల రేటు పడిపోవడంతో.. జనాభా సంక్షోభం ముదురుతోంది.

# చరిత్ర సృష్టించిన పీవీ సింధు

**కెరీర్లో అరుదైన మైలురాయిని అందుకున్న తీరు**

**ఆరో వుమెన్స్ సింగిల్స్ షట్లర్గా, తొలి భారతీయురాలిగా రికార్డ్**

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తన కెరీర్లో 500 మ్యాచ్ విజయాలు సొంతం చేసుకుంది. ఈ ఘనత సాధించిన ఆరో వుమెన్స్ సింగిల్స్ షట్లర్గా, తొలి భారతీయురాలిగా రికార్డ్ సృష్టించింది. దీనికి ఇండోనేసియా సూపర్ 500 టోర్నమెంట్ ప్రీక్వార్టర్ ఫైనల్స్ వేదికైంది. గురువారం ఈ పోరులో ఆమె డెన్మార్క్కు చెందిన లైన్ హోజ్మార్క్ జాయర్ఫెల్ట్ను ఓడించింది.ప్రారంభ రౌండ్లో జపాన్కు చెందిన అన్సీడెడ్ మనామీ సుయిజు చేతిలో ఓడిపోయిన సింధు, లైన్ హోజ్మార్క్పై మాత్రం పూర్తి ఆధిపత్యం చెలాయించింది. 43 నిమిషాల్లో 21-19, 21-18 తేడాతో డానిష్ షట్లర్ను వరుసగా ఓడించింది. ఇప్పటివరకు జరిగిన ఆరు మ్యాచుల్లో సింధుకు లైన్పై ఇది అయిదో గెలుపు. ఈ ప్రదర్శనతోనే సింధు 500 విజయాల మార్కు అందుకుంది.

ఇటీవల మలేసియా ఓపెన్ సూపర్ 1000లో సింధు సెమీఫైనల్లో నిష్క్రమించిన విషయం తెలిసిందే. అలాగే గత వారం ఇండియా ఓపెన్లో మొదటి రౌండ్లోనే వెనుదిరిగి నిరాశ పరిచింది.

ప్రపంచ 13వ ర్యాంకులో ఉన్న సింధు ప్రస్తుత టోర్నీలో.. టాప్ సీడ్, ప్రపంచ నం.4వ స్థానంలో ఉన్న చైనా క్రీడాకారిణి చెన్ యు ఫీతో తలపడనుంది. సింధు, ఫీ ఇప్పటివరకు 13 సార్లు ఒకరినొకరు ఎదుర్కొన్నారు. 7 మ్యాచుల్లో సింధు విజయం సాధిస్తే, 6 మ్యాచుల్లో ఫీ గెలుపొందింది. సింధు.. ఫీ పై చివరిసారిగా 2019లో విజయం సాధించింది. తన తదుపరి పోరులో ఆమెపై గెలిచి.. తన రికార్డు మెరుగుపరుచుకోవాలని సింధు ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



# గెలిచినా.. తప్పని కలవరం!

**న్యూజిలాండ్పై మొదటి టీ20లో గెలిచాం.. కానీ!**




న్యూజిలాండ్తో మూడు వన్డేల సిరీస్ను 2-1 తేడాతో ఓడిన భారత్కు మొదటి టీ20 విజయం ఊరటనిచ్చింది. కొంతకాలంగా తాను ఆధిపత్యం చూపిస్తున్న ఫార్మాట్లో నూతన సంవత్సరాన్ని గెలుపుతో ప్రారంభించింది! తొలుత బ్యాటింగ్ చేసిన టీమ?ండియా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 7 వికెట్లు నష్టపోయి 190 రన్స్ సాధించింది. దీంతో టీమ?ండియా 48 పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే. కివీస్పై తొలి టీ20లో టీమ?ండియా విజయమైతే సాధించింది. అయితే.. మన ఫీల్డింగ్ వైఫల్యాలు కలవరపాటుకు గురిచేశాయి. స్కోర్ బోర్డు మీద భారీ స్కోర్ ఉంది కాబట్టి.. పెద్దగా ఇబ్బంది పడలేదు కానీ.. మనం కూడా ఓ 20, 30 పరుగులు తక్కువ చేసి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేది. ఫీల్డర్లు అందివచ్చిన అవకాశాలను జారవిడవడమే దీనికి కారణం.

**ఒక రనౌట్.. రెండు క్యాచ్లు..**

ఈ మ్యాచ్లో భారత్.. బ్యాటింగ్, బౌలింగ్లో ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ.. ఫీల్డింగ్లో మాత్రం కొన్ని పొరపాట్లు చేసింది. మొత్తం ఒక రనౌట్.. రెండు క్యాచ్లను మన క్రికెటర్లు జారవిడిచారు. పొట్టి ఫార్మాట్లో లీడింగ్లో ఉన్న ఓ జట్టుకు ఇలాంటి ఫీల్డింగ్ అసలేమాత్రం ఆమోదయోగ్యం కాదు. సోషల్ మీడియాలోనూ పలువురు టీమ?ండియా అభిమానులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**నష్టం జరగలేదు కానీ!**

మ్యాచులు గెలవాలంటే క్యాచ్లు పట్టాల్సిందే. బౌలింగ్, బ్యాటింగ్తోపాటు ఫీల్డింగ్లోనూ మెరుపులు రావాల్సిందే. కానీ.. మొదటి టీ20లో కివీస్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 11వ ఓవర్లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్లో మార్క్ చాప్మన్ ఇచ్చిన తేలికైన క్యాచ్ను రింకు సింగ్ వదిలేశాడు. అలాగే 19వ ఓవర్లో అర్షదీప్ సింగ్ బౌలింగ్లో మిచెల్ శాంట్నర్ ఇచ్చిన లడ్డూలాంటి క్యాచ్ను ఇషాన్ కిషన్ నేలపాలు చేశాడు.

**భయపెట్టిన గ్లెన్ ఫిలిప్స్**

మొదటి ఓవర్లో అర్షదీప్ సింగ్ బౌలింగ్లో.. కివీస్ ఓపెనర్ డెవన్ కాన్వే (0) ఇచ్చిన క్యాచ్ను వికెట్ కీపర్ సంజు శాంసన్ ఒడిసి పట్టాడు. కానీ.. శివమ్ దూబె బౌలింగ్లో (9.1) గ్లెన్ పిలిప్స్ను రనౌట్ చేసే అవకాశాన్ని సంజు మిస్ చేశాడు. రింకు సింగ్ వేసిన త్రోను సంజు శాంసన్ సరిగా పట్టుకోలేకపోయాడు. 40 పరుగుల వద్ద లైఫ్ పొందిన గ్లెన్ ఫిలిప్స్ (78) కివీస్ ఇన్నింగ్స్లో టాప్ స్కోరర్గా నిలిచాడు. భారీ సిక్స్లతో కాసేపు భయపెట్టాడు! కానీ చివరికి అక్షర్ పటేల్ బౌలింగ్లో శివమ్ దూబెకు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మరి కొన్ని రోజుల్లోనే టీ20 వరల్డ్ కప్ ( ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ?ండియా తన ఫీల్డింగ్ మీద తగినంత దృష్టి నిలపాల్సిన అవసరాన్ని ఈ ఫీల్డింగ్ వైఫల్యాలు ఎత్తిచూపుతున్నాయి. అలాగే మెగా టోర్నీకి ముందు ఈ టీ20 సిరీస్లో ప్రతికూల ఫలితాలొస్తే.. టీమ?ండియా ఆటగాళ్ల ఆత్మస్థైర్యం దెబ్బతినే అవకాశమూ ఉంది. అందుకే అప్రమత్తంగా ఉండాలని పలువురు క్రికెట్ విశ్లేషకులు భారత జట్టుకు సూచిస్తున్నారు.

## బంగ్లా విజ్ఞప్తిని
# పట్టించుకోని ఐసీసీ

భారత్లో జరగనున్న 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లు ఆడకూడదని బంగ్లాదేశ్ నిర్ణయం తీసుకుంది. తమ మ్యాచ్లను శ్రీలంకకు మార్చాలన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అభ్యర్థనను బుధవారం ఐసీసీ తిరస్కరించింది. ఈ నేపథ్యంలో ఇవాళ (గురువారం) సమావేశమైన బీసీబీ ప్రస్తుత పరిస్థితుల్లో తమ జట్టు భారత్కు వెళ్లబోదని మరోసారి స్పష్టం చేసింది. టోర్నీ ఆడటానికి తమకు ఆసక్తి ఉందని, కానీ తమ మ్యాచ్లు భారత్లో నిర్వహించొద్దని పేర్కొంది. వేదికల తరలింపు అంశంపై ప్రతిష్ఠంభన తొలగించడానికి ఐసీసీతో సంప్రదింపులు జరుపుతామని బీసీబీ తెలిపింది. 'ఐసీసీ మాకు న్యాయం చేయలేదు. ఇది క్రికెట్కు సంబంధించిన అంశం మాత్రమే కాదు. మా ఆటగాళ్ల భద్రత విషయంలో వెనకడుగు వేయం' అని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అన్నారు.వచ్చే నెల 7న ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. 20 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీ కోసం బంగ్లాదేశ్.. భారత్కు రాని పక్షంలో ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ను ఆడించాలని ఐసీసీ భావిస్తోంది. అంతే కాక బంగ్లాపై ఐసీసీ చర్యలు కూడా చేపట్టే అవకాశముంది. ఈ టోర్నీ ఆదాయంలో తమ వాటాను కోల్పోవడంతో పాటు జరిమానాను కూడా బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) ఎదుర్కోవాల్సి రావచ్చు. బంగ్లాదేశ్లో హిందువులపై దాడుల నేపథ్యంలో భారత అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత రాగా, బీసీసీఐ ఆ దేశ ఫాస్ట్బౌలర్ ముస్తాఫిజుర్ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో వివాదం రాజుకుంది. ప్రతిగా భారత్లో తమ భద్రతకు ముప్పు ఉందనే సాకుతో తమ మ్యాచ్లను శ్రీలంకకు తరలించాలని బీసీబీ.. ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. ఆ వినతిని తిరస్కరించిన ఐసీసీ భారత్కు వచ్చి మ్యాచ్లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే బంగ్లాదేశ్

## బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ కు ఛాన్స్




బంగ్లాదేశ్ రాబోయే టీ20 ప్రపంచకప్ టోర్నమెంట్లో తమ దేశపు జట్టు పాల్గొనడం లేదని ప్రకటించడంతో బంగ్లాదేశ్ స్థానంలో టీ20 ప్రపంచకప్లోకి స్కాట్లాండ్ జట్టు ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఐసీసీ సైతం ఇప్పటికే స్కాట్లాండ్ జట్టుకు సిగ్నల్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే.. షెడ్యూల్తో పాటు వేదికను మార్చాలని బంగ్లాదేశ్ ఐసీసీని రిక్వెస్ట్ చేసింది. షెడ్యూల్ మార్పు అనేది ఇతర జట్లపైనే కాదని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అలాగే తగిన కారణం లేకుండా షెడ్యూల్ మార్చడం భవిష్యత్తులో తప్పుడు సంప్రదాయాలకు దారితీస్తుందని ఐసీసీ తన ప్రకటనలో పేర్కొంది. దీంతో టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకుంటున్నట్లు బంగ్లాదేశ్ అధికారికంగా ప్రకటన చేసింది. దీంతో ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న మెగా టోర్నీలో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ మైదానంలోకి దిగనుంది. ఈ పరిణామం బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో ఒక కీలక మలుపుగా మారనుంది.

## క్రికెట్ హిస్టరీలోనే
# అన్-బ్రేకబుల్ రికార్డ్స్..

**ఏకంగా 199 సెంచరీలు!**

క్రికెట్ హిస్టరీలోనే అన్-బ్రేకబుల్ రికార్డ్స్ ఇప్పటికి కొన్ని అలాగే ఉన్నాయి. నిజానికి ప్రతిరోజూ ఒక కొత్త రికార్డు నమోదు అవుతుండగా, నేటికి కొన్ని అన్ బ్రేకబుల్ రికార్డులు అలాగే ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు.. ఆ రికార్డ్స్ ఏ రేంజ్లో ఉండి ఉంటాయో అనేది. అవే ఏ ఆటగాడు ఎప్పటికీ బద్దలు కొట్టలేని నాలుగు గొప్ప రికార్డులు. ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాట్స్మన్ జాక్ హాబ్స్ ఫస్ట్-క్లాస్ క్రికెట్లో నమోదు చేసిన రికార్డు, క్రికెట్ దేవుడుగా అభిమానులు ముద్దుగా పిలుచుకునే మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కూడా బ్రేక్ చేయలేకపోయాడు. ఇంతకీ ఆ నాలుగు రికార్డులు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

**జాక్ హాబ్స్ కెరీర్..**

22 గజాల పిచ్పై హాబ్స్ బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడల్లా, బౌలర్లు మామూలు ఇబ్బంది పడేవారు కాదు. జాక్ హాబ్స్ క్రికెట్ కెరీర్ 29 సంవత్సరాలు కొనసాగింది. అతను 834 ఫస్ట్-క్లాస్ మ్యాచ్లు ఆడి, 199 సెంచరీలు, 273 హాఫ్ సెంచరీలు చేశాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్లో ఏ బ్యాట్స్మన్కు సాధ్యం కాని విధంగా హాబ్స్ చరిత్ర సృష్టించాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్లో మొత్తంగా హాబ్స్ 61,760 పరుగులు చేశాడు. అతను 1905 నుంచి 1934 వరకు క్రికెట్ ఆడాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్లో హాబ్స్ అత్యుత్తమ స్కోరు 316 నాటౌట్. 1908లో టెస్ట్ అరంగేట్రం చేసిన హాబ్స్, 61 మ్యాచ్లో 56 సగటుతో 5,410 పరుగులు చేశాడు. ఇందులో 15 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. నిజానికి హాబ్స్ రికార్డును బద్దలు కొట్టడం నేడు ప్రపంచంలోని ఏ బ్యాట్స్మన్కైనా అంత తేలికైన పని కాదు.

**డాన్ బ్రాడ్మాన్..**

ఆస్ట్రేలియన్ లెజెండ్ సర్ డాన్ బ్రాడ్మాన్ టెస్ట్ క్రికెట్లో 99.94 సగటును కలిగి ఉన్నాడు. నిజానికి బ్రాడ్మాన్ తన చివరి ఇన్నింగ్స్లో ఇంకా 4 పరుగులు చేసి ఉంటే, అతని టెస్ట్ బ్యాటింగ్ సగటు 100 అయ్యేది. కానీ ఈ గొప్ప క్రికెటర్ తన చివరి టెస్ట్ ఇన్నింగ్స్లో డకౌట్ అయ్యాడు. 52 టెస్ట్ మ్యాచ్లలో బ్రాడ్మాన్ 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. ప్రస్తుత ప్రపంచంలో ఏ క్రికెటర్ కూడా ఈ సగటును సొంతం చేసుకోలేపోయాడు.

**హిట్ మ్యాన్ 3 డబుల్ సెంచరీలు..**

వన్డేల్లో రోహిత్ శర్మ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు. హిట్మ్యాన్ వన్డేల్లో 264 పరుగుల రికార్డు



ఇన్నింగ్స్ ఆడాడు. 2014లో శ్రీలంకపై ఈ మారథాన్ ఇన్నింగ్స్తో చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలు చేసిన ప్రపంచ రికార్డు రోహిత్ శర్మ సొంతం. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్మన్ హిట్ మ్యాన్ ఒక్కడే.

**ఒకే టెస్ట్లో 19 వికెట్లు..**

ఇంగ్లాండ్ మాజీ బౌలర్ జిమ్ లేకర్ ఒకే టెస్ట్ మ్యాచ్లో 19 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. ప్రపంచంలో ఒకే టెస్ట్ మ్యాచ్లో ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్ జిమ్ లేకర్. 1956లో ఆస్ట్రేలియాతో జరిగిన మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్లో లేకర్ మొదటి ఇన్నింగ్స్ లో 9 వికెట్లు, రెండవ ఇన్నింగ్స్ లో 10 వికెట్లు పడగొట్టాడు. జిమ్ లేకర్ రికార్డును బద్దలు కొట్టాలంటే, ఒక బౌలర్ రెండు ఇన్నింగ్స్ లలో 10 వికెట్లు తీయాలి. నిజానికి ఈ రికార్డు బ్రేక్ చేసే వ్యక్తి సమీప భవిష్యత్తులో ఎవరూ కనిపించడం లేదు.




# బంగ్లాదేశ్ బాటలో పాకిస్థాన్?

**టీ20 వరల్డ్ కప్ బహిష్కరణపై క్లారిటీ ఇచ్చిన పీసీబీ.**

బంగ్లాదేశ్ తరహాలో పాకిస్థాన్ కూడా 2026 టీ20 ప్రపంచకప్ను బహిష్కరించాలా? అనే అంశంపై ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టతనిచ్చింది.

టోర్నమెంట్ నుంచి వైదొలగే ఆలోచన తమకు లేదని పీసీబీ ఖరాఖండిగా ప్రకటించింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానున్న 2026 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్లో బంగ్లాదేశ్ పాల్గొనడంపై అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్కు మద్దతుగా పాకిస్థాన్ కూడా టోర్నమెంట్ను బహిష్కరిస్తుందనే ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను పీసీబీ వర్గాలు తోసిపుచ్చాయి.

**మీడియా కథనాల ప్రకారం,**

బంగ్లాదేశ్ దౌత్యపరమైన మరియు క్రికెట్ పరమైన మద్దతు కోసం పాకిస్థాన్ను ఆశ్రయించినట్లు సమాచారం. అయినప్పటికీ, పాకిస్థాన్ మ్యాచ్లు పూర్తిగా శ్రీలంకలోనే షెడ్యూల్ కావడంతో, టోర్నమెంట్ నుంచి తప్పుకోవాల్సిన అవసరం లేదని పీసీబీ స్పష్టం చేసింది.

**అసలు వివాదానికి కారణం ఇదే..!**

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తన గ్రూప్ దశ మ్యాచ్లను భారతదేశంలో ఆడటానికి నిరాకరించడం ఈ వివాదానికి దారితీసింది. భద్రతా కారణాలు, ఆటగాళ్ల సురక్షితంపై ఆందోళనలతో భారత్కు జట్టును పంపలేమని బీసీబీ అభిప్రాయపడింది. మరోవైపు, ముస్తాఫిజుర్ రెహమాన్ ఐపీఎల్ కాంట్రాక్ట్ రద్దు తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఆ వెంటనే బంగ్లాదేశ్ మ్యాచ్లను భారతదేశం నుంచి వేరే వేదికలకు మార్చాలని బీసీబీ అధికారికంగా ఐసీసీని కోరింది. అయితే, ఐసీసీ భద్రతా సమీక్షలో భారత వేదికల వద్ద ముప్పు చాలా తక్కువగా ఉందని తేలడంతో బంగ్లాదేశ్ వాదన బలహీనపడింది.

**గ్రూప్ మార్పుపై బంగ్లాదేశ్ ఆలోచన..!**

బంగ్లాదేశ్ ప్రస్తుతం గ్రూప్ జలో ఉంది. ఇందులో కోల్కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. భారత్లో ఆడకూడదనే ఉద్దేశంతో, ఐర్లాండ్తో గ్రూప్ల మార్పు ప్రతిపాదనను బీసీబీ పరిశీలిస్తోంది. అలా జరిగితే, శ్రీలంకలో మ్యాచ్లు జరిగే గ్రూప్ దీకి బంగ్లాదేశ్ మారే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా, శ్రీలంకలో వేదికలు అందుబాటులో లేకపోతే బంగ్లాదేశ్ మ్యాచ్లను నిర్వహించేందుకు సిద్ధమని పాకిస్థాన్ ఐసీసీకి ప్రతిపాదించినట్లు పీసీబీ వర్గాలు వెల్లడించాయి.

**ఐసీసీ నిర్ణయం కీలకం**

అయితే, ఈ దశలో టోర్నమెంట్ షెడ్యూల్లో మార్పులు చేయాలనే ఆలోచన ఐసీసీకి లేదని తెలుస్తోంది. గ్రూప్ మార్పు జరిగితే ఐర్లాండ్కు ఎలాంటి లాజిస్టిక్ సమస్యలు ఉండవని కూడా ఐసీసీ స్పష్టం చేసింది.

. ఇప్పుడు తుది నిర్ణయం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేతుల్లోనే ఉంది. జనవరి 21 సాయంత్రం 6.30 గంటలలోపు తమ నిర్ణయాన్ని ఐసీసీకి తెలియజేయాల్సి ఉంది. టోర్నమెంట్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే, పాయింట్ల నష్టం, భారీ ఆర్థిక జరిమానా, ఐసీసీ ఆదాయ వాటాలో కోత వంటి పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంది.



## ఐపీఎల్-2026 కోసం
# మరో కొత్త కోచ్ను తీసుకున్న కేకేఆర్

కోల్కతా నైట్ రైడర్స్ తమ కొత్త ఫీల్డింగ్ కోచ్?గా మాజీ క్రికెటర్ దిశాంత్ యాగ్నిక్?ను బుధవారం నియమించింది. రాజస్థాన్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడిన దిశాంత్ ఐపీఎల్?లో రాజస్థాన్ రాయల్స్? కూడా ప్రాతినిధ్యం వహించాడు. అంతేకాకుండా ఆ ఫ్రాంచైజీతో కోచ్?గా సుదీర్ఘ అనుబంధం కూడా ఉంది. గతేడాది వరకు ఆర్?ఆర్?కు ఫీల్డింగ్ కోచ్గా వ్యవహరించాడు. వచ్చే సీజన్?లో కేకేఆర్?కు సేవలందించనున్నాడు. ఐపీఎల్-2026 కోసం కోల్?కతా నైట్ రైడర్స్ తమ కోచింగ్ స్టాఫ్?ను పూర్తిగా మార్చేసింది. భారత మాజీ క్రికెటర్ అభిషేక్ నాయ?ర్?ను హెడ్ కోచ్?గా నియమించింది. అంతేకాకుండా, ఆస్ట్రేలియాకు చెందిన షేన్ వాట్సన్?ను అసిస్టెంట్ కోచ్?గా, న్యూజిలాండ్ దిగ్గజ బౌలర్ టిమ్ సౌథీని బౌలింగ్ కోచ్?గా తీసుకున్న విషయం తెలిసిందే.

సూర్య www.suryaa.com సినిమా



# మన శంకర వరప్రసాద్ గారు
# చిత్ర బృందానికి పవర్‌స్టార్ శుభాకాంక్షలు

మన శంకర వరప్రసాద్ గారుతో మరోసారి సరి కొత్త రికార్డులు నెలకొల్పారు మెగాస్టార్ చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం, సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర పోషించడం విశేషం. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి. మెగా బ్లాక్‌బస్టర్ విజ యాన్ని సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరం జీవికి, అలాగే మన శంకర వరప్రసాద్ గారు చిత్ర యూనిట్ మొత్తానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. సంక్రాంతికి మరో ఘన విజయాన్ని అందించిన ఆయన ప్రతిభ ప్రశంసనీ యమైనది. అలాగే మెగా స్టార్ చిరంజీవి గారు, విక్టరీ వెంకటేష్ గారు ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. ఈ చిత్రం సాధిం చిన అద్భుత విజయం పట్ల సినీ పరిశ్రమ నుంచి అభినం దనలు వెల్లవెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## తెలుగువారి గుండెల్లో
# చిరస్థాయిగా గొల్ల రామవ్వ



తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్ర పోషించిన గొల్ల రామవ్వ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని... ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో పాల్గొన్న ముఖ్య అతిధులు పేర్కొన్నారు. స్వర్గీయ భారత ప్రధాని పి.వి.నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాటగాథకు దృశ్య రూపంగా ముళ్లపూడి వరా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోమాంఛిత వీర గాథను... సుచేత డ్రీమ్ వర్క్స్ ప్రొడక్షన్ - వర్మ డ్రీమ్ క్రియేషన్స్ పతాకాలపై... రామ్ విశ్వాస్ హనూర్కర్ - రాఘవేంద్రవర్మ (బుజ్జి) సంయుక్తంగా నిర్మించారు. యువ ప్రతిభాశాలి అజహర్ షేక్ ఈ చిత్రానికి కార్యనిర్వాహక నిర్మాతగా కీలక బాధ్యతలు నిర్వహించడంతోపాటు... సాహిత్యం సమకూర్చడం విశేషం. ఇంతకుముందు ఈటీవీ విన్ కోసం మౌనమే నీ భాష చిత్రాన్ని నిర్మించి, వీక్షకుల నుంచి విశేష ఆదరణ పొందిన టీమ్ నుంచి వస్తున్న గొల్ల రామవ్వ ఈనెల 25 (జనవరి 25) నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు సీతామాలక్ష్మి తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ వేడుకలో పి.వి.నరసింహారావు తనయులు పి.వి.ప్రభాకరరావు, తనయ - బారాస ఎమ్.ఎల్.సి. శ్రీమతి సురభి వాణీదేవి, ప్రముఖ గీత రచయితలు కాసర్ల శ్యామ్, మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, రజాకార్ దర్శకులు యాటా సత్యనారాయణ, సీనియర్ దర్శకులు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

## చిరంజీవి గారితో వర్క్ చేయడం
# మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్
డైరెక్టర్ అనిల్ రావిపూడి




**పవన్ కళ్యాణ్ గారు చిత్రాన్ని అభినందించారు.. ఎలా అనిపించింది?**
కళ్యాణ్ గారు అభినందించడం చాలా ఆనందాన్నిచ్చింది. అలాగే ఇండస్ట్రీలో డైరెక్టర్స్, హీరోస్ చాలామంది పర్సనల్ గా ఫోన్ చేశారు, మెసేజ్లు పెట్టారు. ఈ సక్సెస్ ని మాతో పాటు ఇండస్ట్రీ సెలబ్రేట్ చేసుకోవడం చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**ఈ సినిమాలో చిరంజీవి గారు యంగ్ స్లీక్ లుక్ లో కనిపించారు కదా.. మీరు క్యారెక్టర్ చెప్పినప్పుడే ఇలా అనుకున్నారా?**
ఈ సినిమా కోసం ఆయనకి ఫస్ట్ ఫోటో షూట్ చేయగానే లుక్ చూసి స్టన్నింగ్ గా అనిపించింది. ఈ లుక్కు చాలా వావ్ ఫ్యాక్టర్ల ఉండబోతుందనిపించింది. ఈ లుక్కు సినిమా అంతా ఉంటే ఆడియన్స్ ఈ లుక్ కి ఫిదా అయిపోతారు అనిపించింది. ఆయన లుక్కు, స్క్రిప్ట్, టైమింగ్, బాడీ లాంగ్వేజు అన్నీ కుదిరాయి, వింటేజ్ చిరంజీవి గారిని చూసి అందరూ మెస్మరైజ్ అయ్యారు. వింటేజ్ మెగాస్టార్ ని చూపించే అవకాశం నాకు ఇచ్చినందుకు చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చిరంజీవి గారికి నేచురల్ గా ఒక టైమింగ్ ఉంటుంది. అలాంటి కథతో ఆయన ప్రజెంట్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అనిపించింది.

**చిరంజీవి గారిని వెంకటేష్ గారిని ఒకే సినిమాతో తీసుకొచ్చారు కదా.. ఆ ఒత్తిడి మీద ఉండేదా?**
చిరంజీవి గారు వెంకటేష్ గారు కలిసి కనిపించబోతున్నారంటే కచ్చితంగా చాలా అంచనాలు ఉంటాయి. అందరికీ నచ్చేలా ప్రజెంట్ చేయడం కూడా పెద్ద టాస్క్. అయితే చిరంజీవి గారు వెంకటేష్ గారి మధ్య ఉన్న నేచురల్ ఫ్రెండ్షిప్ వల్ల నా వర్క్ ఈజీ అయింది. థియేటర్స్ లో చిరంజీవి గారు వెంకటేష్ గారి సీన్స్ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. చిరంజీవి గారితో పనిచేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్పీరియన్స్. నేను ఆ ఇద్దరు స్టార్స్ ని చూస్తూ పెరిగాను. వాళ్ళని డైరెక్ట్ చేయడం ఒక డ్రీమ్. వాళ్లని ఇమిటేట్ చేస్తూ డాన్స్ చేయడం అనేది మెమరబుల్ ఎక్స్పీరియన్స్. ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు ఆ ఇద్దరితో కలిసి డాన్స్ చేయాలని ఫిక్స్ అయిపోయాను. చిరంజీవి గారు నన్ను ఎంతో ప్రోత్సహించారు. బెల్ట్ స్టెప్ ని పర్ఫెక్ట్ గా చేయమని ఎంకరేజ్ చేశారు. ఆ సీక్వెన్స్ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**ఇందులో ప్రతి సీక్వెన్స్ అద్భుతంగా వర్కౌట్ అయింది కదా.. రైటింగ్ రైటింగ్ ప్రాసెస్ ఎలా సాగింది?**
శంకర్ వరప్రసాద్ క్యారెక్టర్ జర్నీ చూపిద్దాం అనుకున్నాను. సినిమా వన్ మ్యాన్ షోలా అనిపిస్తుంది. ప్రతి సీను ఆయన చుట్టూ చుట్టూతనే వెళ్ళాం. నేను ఏ స్క్రీన్ ప్లే అయితే రాసుకున్నాను దాని ప్రకారం చేయడం జరిగింది. అయితే శశిరేఖ లవ్ ట్రాక్ మాత్రం ముందు స్క్రిప్ట్ లో మధ్యలో వస్తే బాగుంటుంది అనుకున్నాను. కానీ స్క్రీన్ ప్లే ప్రకారం అది బిగినింగ్ వస్తేనే ఇంకా కనెక్టింగ్ గా ఉంటుందని దాన్ని ముందుకు తీసుకురావడం జరిగింది.

**మందు కొట్టే సీన్ చాలా వైరల్ అయింది కదా.. దాని గురించి చెప్పండి?**
చిరంజీవి గారి ప్రతి సినిమాలో అలాంటి ఒక పెక్యులర్ సీక్వెన్స్ ఉంటుంది. మందు సీన్స్ లో ఆయన చేసే మ్యానరిజమ్స్ చాలా డిఫరెంట్ గా ఉంటాయి. ఆ సీక్వెన్స్ వెంకటేష్ గారికి ఆయనకి మధ్య ఉండే కనెక్షన్ ని కూడా రివిల్ చేస్తుంది. అది థియేటర్లో అద్భుతంగా పేలింది. ఇప్పుడు అందరు సరదాగా రీల్స్ చేస్తున్నారు. అయితే సినిమాలో ఏదో సరదాకి చేస్తాం. పిల్లలు మాత్రం ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుతున్నాను.

**చిరంజీవి గారికి కథ చేయడంలో చాలా కష్టం ఉంటుంది కదా.. ఆయనకి ఈ కథ చేసినప్పుడు మీ ప్రిపరేషన్ ఏమిటి?**
చిరంజీవి గారితో కచ్చితంగా సినిమా చేయాలనే కాన్ఫిడెన్స్ తో ఎక్స్ట్రా ఎఫర్ట్ పెట్టి ఈ కథని సిద్ధం చేశాను. చిరంజీవి గారిని నాకు నచ్చినట్టు చూపించాలనే తపన ఏమో కానీ రైటింగ్ అంతా చాలా స్మూత్ గా వెళ్ళింది. మేము అనుకున్నవన్నీ చక్కగా కుదిరాయి. ఈ కాన్ఫిడెన్స్ ఇచ్చింది కూడా చిరంజీవి గారే. నా కెరీర్ లో చాలా ఫాస్ట్ గా రాసిన స్క్రిప్ట్ ఇది. ఇలాంటి పాత్రలు ఆయనకి కొట్టినపిండి. ఆయన టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి కామెడీ సీన్స్ చేస్తున్నప్పుడు ఇంకా అద్భుతంగా ఉంటుంది.

**నయనతార గారు స్పెషల్ గా మీ సినిమా కోసం ప్రమోషన్ చేశారు.. అది ఎలా కుదిరింది?**
ఈ సినిమా కథ తనకు చాలా నచ్చింది. అలాగే నా వర్కింగ్ స్టైల్ కూడా నచ్చింది .బహుశా నేను ఇలాగే చేస్తానేమో అని చాలా పాజిటివ్ గా తీసుకుని ప్రమోషన్స్ లో కూడా భాగమవడం జరిగింది. రిలీజ్ నయనతార గారితో మాట్లాడాను. ఇంత పెద్ద సక్సెస్ అయినందుకు తను చాలా ఆనందంగా ఉన్నారు.

## ప్రేమ కథతో ఎంట్రీ ఇస్తున్న
# యామిని ఈఆర్



ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ యామినీ ఈఆర్ ను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి. ఆయన గతంలో రూపొందించిన ఉత్తర, ఆర్టిస్ట్ మూవీస్ మంచి ఫిలింమేకర్ గా పేరు తీసుకొచ్చాయి. ప్రస్తుతం తన మూడో చిత్రంగా హీరోయిన్ సెంట్రిక్ మూవీ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీలో ఎంతో స్పెషల్ గా, ఇంట్రెస్టింగ్ గా ఉండే హీరోయిన్ తండ్రి పాత్ర కోసం 90 హీరోల్లో ఒకరిని సంప్రదిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఈ సిస్టమ్, సొసైటీలో జరిగే ప్రేమ కథతో మూవీ రూపొందుతున్నట్లు పోస్టర్ ద్వారా వెల్లడైంది. పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. టెక్నికల్ టీమ్ ను త్వరలోప్రకటించనున్నారు.

## వాస్తవ సంఘటనల ఆధారంగా
# పేట రౌడీ



హీరో చంటి చిత్రం పేట రౌడీగా తెరకెక్కుతుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. వీకే క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్2గా మాక్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని కళ్యాణి కర్తనాధ నిర్మిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మాస్ లవ్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. హీరో చంటి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన స్పెషల్ బర్త్‌డే పోస్టర్‌ను ఆనంద్ గ్రూప్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎల్. ఆనంద్ కుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫైట్ సీక్వెన్స్ షూటింగ్ పూర్తయ్యిందని, త్వరలోనే మూవీ గ్లింప్స్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి అదనపు స్క్రీన్‌ప్లే కేవీర్ అందించగా, మాటలుపాటలు భాష్యశ్రీ రాశారు.

## వరుణ్ సందేశ్
# హలో ఇట్స్ మీ




ప్రభుత్వ జూనియర్ కళాశాల చిత్రంతో హీరోయిన్ గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న షగ్నశ్రీ వేణున్ దర్శకురాలిగా మారి రూపొందిస్తున్న సినిమా హలో ఇట్స్ మీ. ఈ సినిమాలో వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్నారు. షగ్నశ్రీ హీరోయిన్ గా నటిస్తోంది. దర్శన్ మదమంచి మరో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్ 2 ఎస్ సినిమాస్, శ్వాస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై వీఎస్ కే సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ను లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ - నా రీసెంట్ ప్రాజెక్ట్ నయనం అందరి ఆదరణ పొందుతోంది. ఇటీవల వరుసగా థ్రిల్లర్స్ చేస్తూ వస్తున్నాను. అలాంటి టైమ్ లో హాలో ఇట్స్ మీతో ఒక మంచి ఫ్యామిలీ, లవ్ మూవీ చేస్తున్నాను. ఇది క్లీన్ ఫ్యామిలీ మూవీ. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనేది షగ్న బ్యూటిఫుల్ గా ఈమూవీలో చూపించింది. ఆమె స్టోరీ నెక్స్ట్ లెవెల్ లో చెప్పింది. అప్పుడే డైరెక్టర్ గా ఆమెను నమ్మాను. షగ్న తప్పకుండా మంచి సినిమా చేస్తుందని బిలీవ్ చేశాను. నా రీసెంట్ ప్రాజెక్ట్ నయనం కూడా లేడీ డైరెక్టర్ స్వాతి చేశారు. నాకు హిట్ ఇచ్చారు.

## విజయ్ దేవరకొండ చేతుల మీదుగా
# హ్యాపీ రాజ్



ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించి సినీ వర్గాల్లో చర్చల్లో నిలుస్తున్న చిత్రం 'హ్యాపీ రాజ్'. తాజాగా ఈ చిత్ర యూనిట్ అధికారిక ప్రోమో విడుదల చేసింది. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ చేతుల మీదుగా విడుదలైన తెలుగు ప్రోమో.. సినిమా స్టోరీ ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పేసింది. డిఫరెంట్ స్టైల్ మేకింగ్ తో విడుదలైన కొద్ది సమయంలోనే సోషల్ మీడియా వేదికలో ఈ వీడియో వైరల్ అయింది. జయవర్ధన్ నిర్మిస్తున్న ఈ చిత్రం, బియాండ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతోంది. ఈ చిత్రానికి మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రోమోలో కనిపించే ప్రతి ఫ్రేమ్ కూడా వైవిధ్యంతో కూడి ఉండి ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో జీవీ ప్రకాశ్ కుమార్ టైటిల్ పాత్రలో నటిస్తున్నారు.

# బరాబర్ ప్రేమిస్తాతో విక్టరీ కొట్టబోతున్నాం



యాటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా వస్తున్న కొత్త చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. సంపత్ రుద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘన ముఖర్జీ హీరోయిన్‌గా నటించారు. అర్జున్ మహీ (ఇష్టంగా ఫేమ్) ప్రతినాయకుడిగా నటించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్ హైదరాబాద్‌లోని బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్‌లో నిర్వహించారు.

స్టూడెంట్‌తో డాన్సులు చేసిన హీరో హీరోయిన్.. ఆపై ఫిబ్రవరి 6న సినిమా రిలీజ్ డేట్ అని ప్రక టించి అందరిలో జోష్ నింపారు.

హీరో చంద్రహాస్ మాట్లాడుతూ .. మా సినిమా ప్రమోషన్స్ ఈ కాలేజీ నుంచే స్టార్ట్ చేస్తు న్నాం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఎనర్జీ వచ్చేస్తోంది. ఫిబ్రవరి 6న బారాబర్ ప్రేమి స్తా సినిమాతో విక్టరీ కొట్టబోతున్నాం అని నమ్మకంగా చెబుతున్నా. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి అని తెలిపారు.

# శ్రీ చిదంబరంలోని వెళ్లేదారిలో పాట



శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణ రెడ్డి నిర్మాతలుగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన 'శ్రీ చిదంబరం' చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి గారు ఆలపించిన వెళ్లేదారిలో అనే ఓ బ్యూటిఫుల్ పాటను విడుదల చేశారు. సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్.కీరవాణి అభినందనలతో.. ఆయన సినిమాకు బెస్ట్ విషెస్ చెబుతూ పాటను విడుదల చేశారు. చందు రవి సంగీతం అందించిన ఈ పాటకు చంద్రశేఖర్ సాహిత్యాన్ని సమకూర్చారు. ఈ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అందరి హృదయాలను హత్తుకుంటున్నాయి. ముఖ్యంగా కీరవాణి గారి గాత్రం ఈ పాటకు ప్రాణం పోసింది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ కీరవాణి గారు ఈ పాటలను ఆలపించడం ఎంతో సంతోషంగా ఉంది. ఆయన గాత్రంతో ఆ పాట ఎంతో గొప్పగా మారింది. సినిమా విషయానికొస్తే... ఇదొక అందమైన ప్రేమ కథా, వింటేజ్ విలేజ్ డ్రామాలో పూర్తి కొత్తదనం నిండి ఉంటుంది. ప్రతి పాత్ర, ప్రతి విజువల్ ఎంతో సహజంగా ఉంటుంది.ఇక ఇందులో హీరోకి ఉన్న అసలు పేరు కాకుండా.. ఊరంతా కూడా చిదంబరం అని ఎందుకు పిలుస్తుంటారు.. మరి అలా ఎందుకు పిలుస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044